ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
శనివారం 06.01.2024 | సంపుటి : 10 సంచిక : 177 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

# రాష్ట్రబకాయిలు చెల్లించండి



## ఆర్థికంగా చితికిపోయాం..ఆదుకోండి

- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ వినతి
- రాజ్‌నాథ్‌తోనూ ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ భేటీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్ సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు సమావేశం కొనసాగింది. కేంద్ర నుంచి



కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మిగతా 2లో..



## నేడు లక్ష్యానికి ఆదిత్య

### తుది ఘట్టానికి చేరుకున్న ప్రయాణం

**బెంగళూరు(జనంసాక్షి):** సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిన 'ఆదిత్య ఎల్1 తన ప్రయాణంలో తుది ఘట్టానికి చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని లగ్రాంజ్ పాయింట్1 కక్ష్యలోకి ప్రవేశపెట్టే కీలక విన్యాసాన్ని శనివారం నిర్వహించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సన్నద్ధమవుతున్నారు. భూమి నుంచి సూర్యుడి దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఈ పాయింట్ ఉంది."ఆదిత్య ఎల్1 ను లగ్రాంజ్ పాయింట్1 చుట్టూ ఉన్న కక్ష్యలోకి ప్రవేశపెట్టే విన్యాసాన్ని శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో నిర్వహించే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ చేపట్టని పక్షంలో.. ఆ ఉపగ్రహం సూర్యుడి దిశగా వెళ్లిపోయే ప్రమాదం

మిగతా 2లో..

## ఇస్రో ఫ్యుయల్ సెల్ పరీక్ష విజయవంతం

### అంతరిక్ష ప్రయోగాల్లో మరో ముందడుగు

**నెల్లూరు(జనంసాక్షి):** భారత అంతరిక్ష ఇస్రో) మరో ముందడుగు వేసింది. జనవరి 1వ తేదీన పీఎస్ఎల్వీ- సీ58తోపాటు గగనతలంలోకి పంపిన ఫ్యు యల్ సెల్‌ను విజయవంతంగా పరీక్షించింది. అంతరిక్షంలో దాని

మిగతా 2లో..



## టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనకు నడుంబిగించిన సర్కారు

### యూపిపిఎస్సీ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీగా పర్యటన కొనసాగుతోంది. యూపీఎస్ సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ అయ్యారు. రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి , మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఉన్నారు. యూపిపిఎస్సీ పనితీరు పరిశీలన, పరీక్షల నిర్వహణతో పాటు ఇతర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేస్తామన్న రేవంత్..ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే

మిగతా 2లో..

## 'హిట్ అండ్ రన్' నివారణకు రవాణాశాఖ కీలక సూచన!

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** హిట్ అండ్ రన్ కేసుల్లో కఠిన శిక్షలను నిరసిస్తూ ట్రక్కు డ్రైవర్లు ఇటీవల దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరిగిన వెంటనే ఆ విషయాన్ని అధికారులకు తెలియజేసే సాంకేతిక వ్యవస్థను ట్రక్కు డ్రైవర్లు వినియోగించేందుకు అనుమతించాలని సూచించినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తద్వారా అటువంటి



మిగతా 2లో..

## రెండు ఎమ్మెల్సీలూ కాంగ్రెస్ ఖాతాలోకే

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యలే లెక్క ప్రకారం కాంగ్రెస్, బిఆర్ఎస్ చెరొకటి గెల్చుకునే అవకాశం ఉంది. దీంతో ఇరు పార్టీల్లో ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సభ్యుల సంఖ్య రీత్యా కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఒక్కో స్థానం దక్కుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు పన్నెండు మంది లైన్లో ఉన్నారు. సీనియర్ల కోటాలో కొందరు, బీసీ కోటాలో ఇంకొందరు, మైనార్టీ కోటాలో మరి కొందరు తమ వంతు ప్రయత్నాలు చేసుకుం టున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారు కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ముషీరాబాద్, నిజామాబాద్ అర్బన్, అంబర్ పేట,నాంపల్లి సెగ్మెంట్ల నుంచి ఓడిపోయిన అంజన్ కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, రోహిన్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్ తమ వంతు ప్రయత్నాలను ప్రారంభించారు. అయితే బీసీ కోటాలో

మిగతా 10లో..




## ఖతర్‌లో భారత మాజీ నేవీ ఉద్యోగులకు మరింత ఊరట

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఖతర్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టైన 8 మంది భారత నేవీ మాజీ ఉద్యోగులకు మరింత ఊరట లభించింది. వీరికి విధించిన మరణశిక్షను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చింది. తాజాగా దీనిపై కూడా అప్పీలు చేసుకోవడానికి 60 రోజుల వ్యవధిని ఇచ్చినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. "ఎనిమిది మంది భారతీయుల పిటిషన్‌పై డిసెంబర్ 28న అక్కడి కోర్ట్ ఆఫ్ అప్పీల్ తీర్పునిచ్చింది. వారి మరణశిక్ష రద్దు చేసి జైలు శిక్షగా మార్చింది.

మిగతా 2లో..



## రైతుబంధుపై క్లారిటీ ఇవ్వండి

### మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో రైతులు హతాశులవుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌తోనే ఉన్నారని అన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెబితే నమ్మి మోసపోయామని బాధపడుతున్నారని అన్నారు. 1.50 లక్షల ఎకరాల భూమికి రైతుబంధు రావాల్సి ఉందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల ముగింపు సందర్భంగా నిరంజన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రైతుబంధుపై రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తాము సకాలంలో రైతుబంధు అందించామని గుర్తు చేశారు. తాము 72,015 కోట్ల రైతుబంధు సాయం అందించినట్లు తెలిపారు. కానీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు రైతుబంధును అడ్డుకున్నారని అన్నారు. అప్పుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రైతుబంధు సాయం వేయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.ఎన్నికలు అయిపోగానే రూ.15 వేల పెట్టుబడి సాయం అందిసామని కాంగ్రెస్ నేతలు గుండీలు చింపుకున్నారని.. కొత్త ప్రభుత్వం ఏర్పడి 27 రోజులైనా ఎందుకు రైతుబంధు డబ్బులు వేయట్లేదని ప్రశ్నించారు. వరి పండిస్తున్న ఒక్క రైతుకైనా రూ.500 బోనస్ ఇచ్చారా అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ అని.. ఒక్కరికైనా చేశారా? అని నిలదీశారు. 70 లక్షల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. తాము

మిగతా 2లో..



## 'భవన్'లో భగ్గుమన్న విభేదాలు

### సర్దిచెప్పిన హరీశ్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానిం చారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషీ చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై

మిగతా 10లో..

## జపాన్ భూకంపంలో 242 మంది గల్లంతు!

### 92 మంది మృతి • కిషిదాకు ప్రధాని మోదీ లేఖ

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** భూకంపంలో ఆచూకీ గల్లంతైన 242 మందిని కాపాడేందుకు జపాన్ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. భూకంపం తర్వాత బాధితులను కాపాడేందుకు కీలకమైన 72 గంటల సమయం గురువారం సాయంత్రంతో ముగిసిపోయింది. ఇప్పటి వరకు మృతుల సంఖ్య 92కు చేరింది. గల్లంతైన వారిని కాపాడేందుకు సహాయక బృందాల సంఖ్యను ప్రభుత్వం రెట్టింపు చేసింది. 4,600 మంది ప్రస్తుతం గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. సుజు, వాజిమా నగరాల్లో చాలా మంది బాధితులు ఇళ్ల

మిగతా 10లో..



## 4 రోజుల్లో 400 మరణాలు

### అగ్రరాజ్యం అమెరికాలో కాల్పుల కలకలం



**వాషింగ్టన్(జనంసాక్షి):** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల కాల్పుల ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు బలిగొంటున్నారు. మరోవైపు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులే కాల్పులకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. కొత్త సంవత్సరం లోకి అడుగుపెట్టిన తొలి నాలుగు రోజుల్లోనే దేశ వ్యాప్తంగా 400 మంది తూటాలకు బలైనట్లు రికార్డులు చెబుతున్నాయి. దీనిపై అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్రంగా స్పందించారు. వాటిని ఎలా అణచివేయాలో తెలుసన్నారు. దేశ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడంతోపాటు, గతంలో అమలు చేసిన ఆయుధ నిషేధాన్ని పునరుద్ధరి స్తామని చెప్పారు. దేశ వ్యాప్తంగా దీనిని అమలు చేసేందుకు, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉండాలన్నారు.లోవా రాష్ట్రంలోని పెర్రీ హై స్కూల్‌లో గురువారం 17 ఏళ్ల విద్యార్థి తరగతి గదిలోనే కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా స్కూల్ ప్రిన్సిపల్‌తో సహా ఐదుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. అప్రమత్తమైన అక్కడి సిబ్బంది బాలుడిని అదుపులోకి తీసుకొని

మిగతా 2లో..

## భారత నేవీ సాహసం

### హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని సురక్షితంగా కాపాడిన నావికాదళం




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సోమాలియా తీరంలో హైజాక్‌కు గురైన కార్గో నౌక 'ఎంవీ లిలా నార్ఫోక్'లో 15 మంది భారతీయులతో సహా మొత్తం 21మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.వీరందరిని రక్షించినట్లు భారత నావికాదళం శుక్రవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది. నావికాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ చెన్నై, సముద్ర గస్తీ విమానం, హెలికాప్టర్లు, డ్రోన్లను మోహ రించి ఆ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. నౌకాదళానికి చెందిన ఎలైట్ మెరైన్ కమాండోలు ఓడలో శానిటైజేషన్ ఆపరేషన్లు నిర్వహించి.. హైజాకర్లు

మిగతా 10లో..

## కరోనా కలవరం

### ఒక్కరోజులోనే 12 మంది మృతి




**ఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో కరోనా మరణాలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. గడిచిన 24 గంటల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా కొత్తగా 761 కొవిడ్-19 కేసులు నమోదైనట్లు కేంద్రం పేర్కొంది. అయితే, యాక్టివ్ కేసుల సంఖ్య 4,423 నుంచి 4,334కి తగ్గినట్లు తెలిపింది. కేరళలో 1,249 క్రియాశీల కేసులు ఉండగా.. కర్ణాటకలో 1,240, మహారాష్ట్రలో 914, తమిళనాడులో 190, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో 128 చొప్పున ఉన్నాయి. తాజాగా కేరళలో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్రం వెల్లడించింది. మరోవైపు దేశవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసుల సంఖ్య కూడా పెరుగుతోంది. జనవరి 4 నాటికి 12 రాష్ట్రాల్లో 619 కేసులు నమోదైనట్లు అధికారిక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఒక్క కర్ణాటకలోనే అత్యధికంగా 119 కేసులు నమోదు కాగా.. కేరళలో 148; మహారాష్ట్రలో 110; గోవా 47;

మిగతా 2లో..

## రాజ్యసభకు ఆప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్

### మహిళా కమిషన్‌కు రాజీనామాతో ఉద్యోగుల భావోద్వేగం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎన్నికలకు నామినేట్ చేసింది. శుక్రవారం జనవరి 19న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో

మిగతా 2లో..

## తారాస్థాయికి కిమ్ కవ్వింపు చర్యలు

### దక్షిణ కొరియా ద్వీపం దిశగా ఉత్తరకొరియా సైన్యం కాల్పులు..!



**ప్యాగ్యాంగ్(జనంసాక్షి):** ఉత్తర కొరియా భారీ కవ్వింపు చర్యకు పాల్పడింది. ఈ సారి ఏకంగా దక్షిణ కొరియా ద్వీపమైన యెన్పియోంగ్‌పై వందల సంఖ్యలో శతఘ్ని గుండ్లను పేల్చింది. ఈ విషయాన్ని దక్షిణకొరియా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. ఆ ద్వీపంలోని ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేశాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఉత్తర కొరియా దాదాపు 200 శతఘ్ని గుండ్లను ఈ ద్వీపం దిశగా పేల్చింది. కాకపోతే.. అవి దక్షిణ కొరియా భూభాగానికి చేరలేదు. మధ్యలోనే సముద్రంలోని బఫర్ జోన్‌లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా జాయింట్

మిగతా 2లో..

# రాష్ట్రబకాయిలు చెల్లించండి

బీఆర్జీఎఫ్ కింద రావలసిన రూ.1800 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాలని వినతించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనకు నడుంబిగించిన సర్కారు

టీఎస్ పీఎస్ సీ బోర్డులోని చాలా మంది అధికారులు రాజీనామా చేశారు. కేరళలో ఇప్పటికే పర్యటించి...అక్కడి సర్వీస్ కమిషన్ పనితీరును పరిశీలించింది అధికారుల బృంద పరిశీలించింది. ఈ క్రమంలోనే యూపీఎస్సీ ఛైర్మన్‌తో చర్చించిట్లు సమాచారం. యూపిపిఎస్స తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేయాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. గురువారం ఏఐసీసీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ముగ్గురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయడం లక్ష్యంగా ఆయన ప్రభుత్వ చర్యలను వేగవంతం చేశారు. ఉదయం 11 గంటలకు యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మరికొందరు ఉన్నతాధికారులు కలిశారు. యూపీఎస్సీ పనితీరు పరిశీలించి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

# 'హిట్ అండ్ రన్' నివారణకు రవాణాశాఖ కీలక సూచన!

ఘటనను 'హిట్ అండ్ రన్' కింద పరిగణించకుండా ఉండవచ్చని తెలిపింది. ఈ అంశం కేంద్ర హోంశాఖ పరిధిలోకి వస్తుందని.. తుది నిర్ణయం ఆ శాఖ తీసుకుంటుందని రవాణాశాఖ పేర్కొంది. 'ప్రమాదం జరిగిన అనంతరం బాధితులకు సహాయం చేసేందుకు అక్కడే ఉంటే స్థానికులు వారిపై దాడి చేసే ప్రమాదం ఉందని ట్రక్కు డ్రైవర్లు భావిస్తున్నారు. దీనికి పరిష్కారంగా మనం సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు. ప్రమాదం జరిగిన వెంటనే ఆ విషయాన్ని అధికారులకు తెలియజేసేందుకు డ్రైవర్లు సాంకేతికత వాడుకోవచ్చు. ఆ తర్వాత ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి 25-50 కి.మీ పరిధిలో ఉన్న పోలీసులకు ఆ విషయాన్ని తెలియజేయవచ్చు. అటువంటి దాన్ని 'హిట్ అండ్ రన్' కేసుగా పరిగణనలోకి తీసుకోకుండా ఉండవచ్చు' అని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర హోంశాఖకు సూచించామన్నారు.

# రైతుబంధుపై క్లారిటీ ఇవ్వండి

ఉన్నప్పుడు రైతుబంధుపై ప్రతిరోజు మీడి యాకు అప్‌డేట్స్ ఇచ్చామని.. ఇప్పుడు వ్య వసాయ శాఖ ఎందుకు అప్‌డేట్ ఇవ్వడం లేదని నిలదీశారు. వ్యవసాయ శాఖ దగ్గర అన్ని వివరాలు ఉన్నాయని.. మరి ఎందుకు రైతుబంధు ఇస్తలేరని ప్రశ్నించారు. రైతుకు అవసరం ఉన్నప్పుడు రైతుబంధు ఇవ్వకపోతే ఏం లాభమని అన్నారు. రైతుల ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నెల రోజుల్లో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి వస్తే సన్నబియ్యం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. సన్నబియ్యం ఇవ్వకపోగా.. ఉన్న బియ్యం ధరలను పెంచేశారని మండిపడ్డారు. కిలోకు రూ.25 దాకా ఎలా పెరుగుతుందని.. బ్లాక్ మార్కెట్ చేస్తుంటే కట్టడి చేయరా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ధరల నియంత్రణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎల్లిపాయల ధర వెండితో పోటీపడుతోందని.. అల్లం రేటు రూ.220కి చేరిందని గుర్తు చేశారు. ఇలా ధరలు పెరిగితే ఏం నియంత్రిస్తున్నట్లు అని ప్రశ్నించారు. ముందు పాలన మీద దృష్టి పెట్టాలని, ప్రజలకు స్వాంతన ఇచ్చే పనులపై దృష్టిపెట్టాలని సూచించారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ మీద ఎదురుదాడి చేయడంపై కాదు.. ప్రజలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# రాజ్యసభకు ఆప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్

ఆమె తన పదవికి రాజీనామా చేసింది. ఈ క్రమంలో తన కార్యాలయం లో రాజీనామా లేఖపై సంతకం చేసి ఆమె వెళుతున్న క్రమంలో అక్కడి సిబ్బంది ఉద్వేగానికి లోనయ్యారు. ఆమెను పలువురు మహిళలు హత్తుకుని కన్నీరు పెట్టుకున్నారు. అంతేకాదు ఇంకొంత మంది స్వాతి వెళుతున్న క్రమంలో చప్పట్లు కొడుతూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా జరుగుతాయని చెప్పవచ్చు. అయితే స్వాతి మలివాల్ చిన్న వయస్సులోనే ఢిల్లీ మహిళా కమిషన్ ఛీఫ్‌గా పదవి భాధ్యతలు స్వీకరించి ఎన్నో సవాళ్లను స్వీకరించింది. దీంతోపాటు అనేక సార్లు ఆమె మహిళల హక్కులు, సామాజిక సమస్యల పట్ల చురుకుగా వ్యవహరించింది. ఇంకొన్ని సార్లు మహిళలపై హింసను ఎదుర్కోవడం సహా కఠినమైన చట్టాలు, లింగ సమానత్వం వంటి అంశాల గురించి స్వాతి ధైర్యంగా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో ఆమెకు అనేక మంది మహిళలతోపాటు యువకులు కూడా స్వాతి చేసున్న అనేక కార్యక్రమాలకు మద్దతు ఇచ్చారు. దీంతో ఆమె పెద్ద ఎత్తున అభిమానులను సంపాదించుకున్నారు. ఇలాంటి క్రమంలో స్వాతి ఇకపై పార్లమెంటులో తన గొంతును వినిపించనుంది. స్వాతి మొదటిసారి నామినేట్ అవుతుండగా.. సంజయ్ సింగ్, ఔఆ గుప్తాలను రెండోసారి రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపాయి.

# 27వ వారంలోనూ అబార్షన్‌కు అనుమతి

### ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహానంతరం వచ్చే గర్భాన్ని మహిళ 27వ వారంలోనూ అబార్షన్ చేయించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల తనకు గర్భం వద్దని కోర్టును సంప్రదించిన మహిళ వేసిన పిటిషన్ పై విచారణ చేపట్టిన ఢిల్లీ కోర్టు.. భర్త మరణించిన తర్వాత తనకు తీవ్ర మానసిక సమస్యలు మొదలయ్యాయని తెలిపింది. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న కోర్టు.. తాజాగా ఆమె 27వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతిస్తున్నట్టు జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తీర్పు వెల్లడించారు. 27వారాలు దాటినప్పటికీ ఆ మహిళకు అబార్షన్ చేయాలని కోర్టు ఎయిమ్స్ ఆస్పత్రిని కోరింది. పిటిషన్ దాఖలు చేసిన మహిళ ఒక వితంతువని ఢిల్లీ ఎయిమ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం.. భర్తను కోల్పోయిన ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడుతోంది. ఆమె మానసిక పరిస్థితి సరిగా లేనందున ఆమె గర్భంతో ఉంటే తనకు తాను హాని చేసుకునే అవకాశముందని పలు నివేదికలు సూచించినందున కోర్టు.. ఈ కీలక నిర్ణయాన్ని వెలువరించింది. ఇలాంటి ఘటనే గతంలో ముంబయిలో జరిగింది. గుండె సంబంధిత సమస్యతో బాధపడిన ఓ మహిళ 27 వారాల గర్భవిచ్ఛిత్తికి బాంబే హైకోర్టు గతంలో అనుమతించింది. కోర్టు ఆదేశాలతో ముంబయిలోని పరేల్ కేఈఎం ఆస్పత్రి వైద్యులు ఆగస్టు 8న అత్యవసర అబార్షన్ నిర్వహించగా శిశువు సజీవంగా జన్మించింది.

# ఇస్రో ఫ్యుయల్‌సెల్ పరీక్ష విజయవంతం

పని తీరును విశ్లేషించడంతోపాటు డేటాను సేకరించింది. ఈ విషయాన్ని ఇస్రో 'ఎక్స్'లో ప్రకటించింది. భారత అంతరిక్ష కార్యకలాపాల భవిష్యత్తు మిషన్ల కోసం దీనిని అభివృద్ధి చేశారు. పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెంబ్రేన్ ఫ్యుయల్ సెల్‌గా దీనిని వ్యవహరిస్తున్నారు. ఇది రసాయన చర్య జరిపి విద్యుత్తును ఉత్పత్తి చేసి.. కేవలం నీటిని మాత్రమే వదులుతుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ వాయువుల నుంచి రసాయన చర్య జరిపి 180 వాట్ల శక్తిని విడుదల చేసింది. పీఎస్ఎల్వీ-సీ58 విజయంతో ఈ సంవత్సరాన్ని ఎంఖీూ దూకుడుగా ప్రారంభించింది. ఈ వాహకనౌకతో 'ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్ర



హం' ను కూడా పంపారు. ఇదే వాహకనౌక.. చివరి దశలో మరో పది పరికరాలను అంతరిక్షానికి మోసుకెళ్లి నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. వీటిలో ఫ్యుయల్ సెల్ పవర్ సిస్టమ్ కూడా ఒకటి. ఎక్స్‌పోశాట్ భారతదేశం అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి సారించిన మునుపటి మిషన్ల మాదిరిగా కాకుండా.. ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎక్స్-రే మూలాలను అన్వేషించడం ఎక్స్‌పోశాట్ లక్ష్యమని వివరించారు. ఇలాంటి ప్రయోగం చేయడం అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తర్వాత మనమేనని వెల్లడించారు. అగ్రరాజ్యం 2021లో ఐఎక్స్‌పీఈ పేరిట ఈ తరహా ప్రయోగం నిర్వహించినట్లు తెలిపారు.

# ఖతర్‌లో భారత నేవీ మాజీ ఉద్యోగులకు మరింత ఊరట

మా న్యాయ బృందానికి తీర్పు కాపీ అందింది. మంణశిక్షను రద్దు చేసిన విషయాన్ని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను. మిగిలిన అంశాలు రహస్యం. ఈ సందర్భంగా కోర్టు భారత న్యాయ సహాయ బృందాలకు 60 రోజుల గడువు ఇచ్చింది. ఈ లోగా జైలు శిక్షపై కూడా అప్పీలు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ అప్పీలు ఖతర్ అత్యున్నత న్యాయస్థానం ఎదుట విచారణకు వస్తుంది" అని వివరించారు. ఇక మరణ శిక్ష రద్దు చేసిన నాటి నుంచి ఈ 60 రోజుల గడువు మొదలైందని పేర్కొన్నారు.8 మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతర్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. వీరిపై గూఢచర్యం ఆరోపణలున్నాయని అక్కడి పత్రికలు పేర్కొన్నాయి. దాదాపు రెండు నెలల తర్వాత అతికష్టం మీద భారత దౌత్య సిబ్బందితో కలిసే అవకాశం వీరికి కల్పించారు. 2023 మార్చి దాకా వారిపై నేరాభియోగాలనూ వెల్లడించలేదు. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపింది. వారిపై ఉన్న అభియోగాలతో ఏకీభవిస్తూ మరణ శిక్షను ఖరారు చేసింది. ఈ కేసు వివరాలపై ఇటు మన విదేశాంగ శాఖ, అటు ఖతర్ ప్రభుత్వం మౌనం వహించాయి. మరోవైపు భారత్ దౌత్య, న్యాయ మార్గాల్లో తీవ్రంగా ప్రయత్నించి కొంత సఫలీకృతమైంది.గల్ఫ్ దేశమైన ఖతర్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జీని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై.. గతంలో సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతర్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

# 4 రోజుల్లో 400 మరణాలు

పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో తరగతి గది భీతావహంగా మారింది. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి కమలా హారిస్ ఎక్స్ (ట్విటర్) వేదికగా నివాళులర్పించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్వరం స్పందించి ఘటన తీవ్రతను తగ్గించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆమె ప్రశంసించారు. గతేడాది పలు పాఠశాలలు, షాపింగ్ మాల్స్ తదితర జనసమ్మర్థ ప్రాంతాల్లో 650కిపైగా కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నట్లు కమలా హారిస్ వెల్లడించారు.

## కరోనా కలవరం..

గుజరాత్ 36; ఆంధ్రప్రదేశ్ 30; తమిళనాడు 26; ఢిల్లీ 15; రాజస్థాన్ 4; తెలంగాణ 2; ఒడిశా, హరియాణాలలో ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి.కొవిడ్ ఉపరకం జె.ఎన్.1 వెలుగు చూసిన తర్వాత డిసెంబర్ 5 నుంచి దేశవ్యాప్తంగా రెండంకెల సంఖ్యలోనే కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల కరోనా కారణంగా ఒకరిద్దరు మాత్రమే మృతి చెందగా, తాజాగా ఒక్కరోజులోనే 12 మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది.

# తారాస్థాయికి కిమ్ కవ్వింపు చర్యలు

చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు తమ దేశ పౌరులు, సైనిక సిబ్బందికి ఎటువంటి హాని జరగలేదన్నారు. ఉత్తర కొరియా చర్యలు ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకు ముప్పుగా మారాయన్నారు. 2010లో ఉత్తరకొరియా ఈ ద్వీపంపై జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. వీటిల్లో కొన్నింటి శకలాలు ద. కొరియా సముద్ర జలాల్లో పడ్డాయి.అమెరికా, దక్షిణ కొరియా దేశాలు కవ్విస్తే.. వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భం గా ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవలే సైన్యానికి పిలుపునిచ్చారు. ఇక నుంచి ద.కొరియాతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండవని తేల్చేశారు. ముఖ్యంగా అమెరికా వైపు నుంచి వచ్చే ముప్పును కాచుకొని ఉండాలని ఆయన సూచించారు. వాషింగ్టన్, సియోల్ సైనిక ఘర్షణకు ప్రయత్నిస్తే.. మా వద్ద ఉన్న అణ్వాయుధాలు కూడా వాడటానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే కిమ్ చిన్న కుమార్తె తదుపరి వారసురాలిగా నియమితులయ్యే అవకాశముందని దక్షిణ కొరియా నిఘా సంస్థ గురువారం వెల్లడించింది.



## మహబూబ్‌నగర్‌లో

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటో, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**హైదరాబాద్(జనంసాక్షి):** మహబూబ్ నగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాలానగర్ సమీపంలో ఆటో, టిప్పర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వాహనం.. మొదట ఆగి ఉన్న ఆటోను, ఆ వెంటనే ఓ బైక్ ను ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని చికిత్స అందించేందుకు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

# వీవీ ప్యాట్‌లపై అపోహలు వద్దు

### అనుమానాలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

**ఢిల్లీ(జనంసాక్షి):** వీవీప్యాట్‌లపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యక్తం చేసిన ఆందోళనను కేంద్ర ఎన్నికల సంఘం తోసిపుచ్చింది.జైరాం లేవనెత్తిన అనుమానాల్లో మరింత స్పష్టత ఇవ్వాల్సిన అంశాలేవీ లేవని పేర్కొంది. వీటికి తోడు వీవీప్యాట్ స్లిప్‌లను 2013లో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని గుర్తుచేసింది. ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్‌కు ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ శర్మ లేఖ రాశారు. ఎన్నికల నిర్వహణ నియమావళి 1961లోని 49ఏ, 49ఎం నిబంధనల కింద వీవీప్యాట్‌లు, పేపర్ స్లిప్‌లను 2013లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశ పెట్టిందని అందులో పేర్కొన్నారు.



# నేడు లక్ష్యానికి 'ఆదిత్య'..

ఉంది" అని ఓ ఇస్రో అధికారి 'పీటీఐ' వార్తా సంస్థకు తెలిపారు. జనవరి 6న దీనిని నిర్వహించే అవకాశం ఉందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సైతం గతంలో వెల్లడించారు. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం 'ఆదిత్య ఎల్1' లక్ష్యం. భారత్ తరపున సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. గతేడాది సెప్టెంబరు 2న శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందుకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నాయి.

# 7 నుంచి ఈసీ రాష్ట్రాల పర్యటన

**ఢిల్లీ(జనంసాక్షి):** మరికొద్ది నెలల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే వచ్చే వారం నుంచి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈసీ పర్యటనలు చేపట్టనుంది. తొలి విడతగా దక్షిణాది రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించనుంది.కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్‌తో కూడిన బృందం జనవరి 7 నుంచి రాష్ట్రాల్లో పర్యటించనుంది. తొలుత ఈసీ బృందం జనవరి 7 నుంచి 10వ తేదీ మధ్య.. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లనుందని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు దాదాపు అన్ని రాష్ట్రాల్లో పర్యటించి.. లోక్‌సభ ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించారు. ఈసీ బృందం రాష్ట్రాల పర్యటనకు ముందు.. వీరు ఎన్నికల సంఘానికి తమ నివేదికను ఇవ్వనున్నారు.లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ముందు ఈసీ రాష్ట్రాల్లో పర్యటించడం సాధారణంగా ప్రతిసారీ జరిగే అధికారిక ప్రక్రియనే. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, సీనియర్ పోలీసులు, పాలనా విభాగ అధికారులు, క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందితో ఈసీ సమీక్షలు నిర్వహిస్తుంది. అయితే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈసీ బృందం పర్యటించనుందా లేదా? అనే దానిపై స్పష్టత లేదు. ఇటీవలే ఎన్నికలు పూర్తయిన రాష్ట్రాల్లో పర్యటన ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఈసీ దేశవ్యాప్త పర్యటన పూర్తయిన అనంతరం.. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది.2019లో మార్చి 10వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించగా.. ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించారు. మే 23న ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కన్పిస్తున్నాయి.




# 2024లోనూ అభివృద్ధి పథంలో భారత్

### ఐరాస నివేదిక

**ఢిల్లీ(జనంసాక్షి)**ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఐరాస నివేదిక తెలిపింది. 2024లో భారత వృద్ధిరేటును 6.2 శాతంగా అంచనా వేసింది.ఈ మేరకు 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2024' పేరిట ఐరాసలోని 'ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం' శుక్రవారం నివేదిక విడుదల చేసింది. భారత వృద్ధి రేటు 2024లో 6.2 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసినా.. 2023 అంచనా అయిన 6.3శాతంతో పోలిస్తే ఇది తక్కువ. ఈ ఏడాది వృద్ధికి బలమైన దేశీయ గిరాకీ; తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు.. ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయి. అయినప్పటికీ.. స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురుగాలులు వీసున్నాయి. అందుకు భిన్నంగా భారత్‌లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయ వృద్ధి నమోదైంది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియజేసే 'మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ 2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయి. దక్షిణాసియాలో ముఖ్యంగా భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్ బలంగా ఉంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను వైవిధ్యీకరిస్తున్నాయి దీంతో అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయి. ఇది భారత్‌కు కలిసొస్తుంది. 2023లోనూ ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయి. జులై, ఆగస్టులో భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లోని చాలా ప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది.ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ ఉఆఖ వృద్ధి 2023లో 2.7 శాతం నుంచి 2024లో 2.4 శాతానికి తగ్గుతుందని అంచనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 2023లో మాంద్యం ముప్పు తప్పింది. అయితే, దీర్ఘకాలం తక్కువ వృద్ధిరేటుతో సరిపెట్టుకోవాల్సి రావచ్చు. 2025లో వృద్ధిరేటు 2.7 శాతానికి మెరుగుపడుతుందని అంచనా.

# ఎర్రసముద్రంలో ఆగని హౌతీల దాడులు

### అగ్రరాజ్య హెచ్చరికలు బేఖాతరు..

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా సహా 12 దేశాలు చేసిన హెచ్చరికలను హౌతీ రెబల్స్ బేఖాతరు చేశారు. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలను మరింత పెంచే దుందుడుకు చర్యలకు పాల్పడ్డారు. పేలుడు పదార్థాలతో కూడిన ఓ డ్రోన్ బోట్‌ను పేల్చివేశారు. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదు. ఎర్రసముద్రంలో సరకు రవాణా నౌకలపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హౌతీ రెబల్స్‌కు అమెరికా సహా 12 దేశాలు బుధవారమే హెచ్చరికలు జారీ చేశాయి. ఈ అక్రమ దాడులకు వెంటనే ముగింపు పలకాలని సూచించాయి. చట్ట విరుద్ధంగా నౌకలను ఆదుపులోకి తీసుకోవడాన్నీ ఆపాలని పేర్కొన్నాయి. ఈ మేరకు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటనపై బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్ తదితర దేశాలు సంతకాలు చేశాయి. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే హౌతీలు మరో దాడికి పాల్పడటం గమనార్హం.సముద్రంలో దాదాపు 80 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకెళ్లి.. నౌకల రవాణాతో రద్దీగా ఉండే ప్రాంతంలో గురువారం డ్రోన్ బోట్



పేలిపోయిందని పశ్చిమాసియాలో అమెరికా నావికాదళాలకు నేతృత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. ఆ సమయంలో కొన్ని మైళ్ల దూరంలో వాణిజ్య, అమెరికా నేవీకి చెందిన నౌకలు ఉన్నట్లు వెల్లడించారు.ఇప్పటి వరకు హౌతీలు ఎర్రసముద్రంలో 25 దాడులకు పాల్పడ్డట్లు కూపర్ వెల్లడించారు. దీంతో నౌకలకు రక్షణగా గత నెల అమెరికా సహా మరికొన్ని దేశాలు కలిసి ఆపరేషన్ 'ప్రాస్పెరిటీ గార్డియన్' చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీంట్లో 22 దేశాలు భాగస్వామ్యమైనట్లు తెలిపారు. రెండు క్రూజ్ క్షిపణులు, ఆరు 'యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణులు', 11 డ్రోన్లను కూల్చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికైతే యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై దాడి చేసే ఉద్దేశం లేదని చెప్పారు. ఆపరేషన్ ప్రాస్పెరిటీ కేవలం రక్షణాత్మక చర్యల కోసమే ఏర్పాటైందని వివరించారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ.. ఎర్రసముద్రంలో హౌతీల దాడులు తీవ్ర దశకు చేరుకున్నట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. యెమెన్‌లో అత్యధిక భూభాగంపై పట్టున్న హౌతీలు 2023 నవంబర్ 19 నుంచి ఎర్ర సముద్రంలో దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యను నిరసిస్తూ వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీంతో పలు నౌకలు తమ మార్గాలను మార్చుకున్నాయి. ఫలితంగా రవాణా ఖర్చులు భారమవుతున్నాయి.

## సీబీఎస్ఈ 10, 12 తరగతి పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు..

**జనంసాక్షి:**సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షల డేట్ షీట్‌ను బోర్డు ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే.. ఈ టైం టేబుల్‌లో కొన్ని మార్పులు చేశారు. కొన్ని సబ్జెక్టులను రీషెడ్యూల్ చేసినట్లు బోర్డు వెల్లడించింది. ఈ మేరకు రివైజ్ చేసిన పరీక్షల తేదీలను తాజాగా విడుదల చేసింది. విద్యార్థులు సీబీఎస్ఈ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపింది.10వ తరగతి షెడ్యూల్‌లో ఫిబ్రవరి 16న జరగాల్సిన రిటైల్ పేపర్‌ను ఫిబ్రవరి 28వ తేదీకి మార్చారు.ఫిబ్రవరి 20న ఫ్రెంచ్, ఫిబ్రవరి 23న టిబెటన్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇక, 12వ తరగతిలో కేవలం ఫ్యాషన్ స్టడీస్ సబ్జెక్టు పరీక్ష తేదీ మాత్రమే మారింది. మార్చి 11న జరగాల్సిన ఈ పరీక్షను మార్చి 21వ తేదీకి మార్చారు.పదో తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వరకు; 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 10.30గంటలకు మొదలవుతాయని సీబీఎస్ఈ బోర్డు తెలిపింది. రెండు సబ్జెక్టుల మధ్య తగినంత గ్యాప్ ఇవ్వడంతో పాటు జేఈఈ మెయిన్ వంటి పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఈ డేట్ షీట్‌లను రూపొందించినట్లు పరీక్షల కంట్రోలర్ డా.సన్యం భరద్వాజ్ గతంలో వెల్లడించారు.

కళ్యాణ మహోత్సవము మరియు బ్రహ్మోత్సవములు (జాతర) 2024 సం॥ ఆహ్వాన పత్రిక
శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము
కొమురవెల్లి గ్రా॥ & మం॥, సిద్దిపేట జిల్లా. సెల్: 9491000652
తేది. 07-01-2024 నుండి
తేది. 08-04-2024 వరకు



తేది 07-01-2024 ఆదివారం
దృష్టికుంభము, శ్రీస్వామివారి కళ్యాణము,
ఏకాదశ రుద్రాభిషేకము,
శకటోత్సవము (బండ్లు తిరుగుట)
రథోత్సవము
తేది 08-01-2024 సోమవారం
లక్షబిల్వార్చన
తేది 08-03-2024 శుక్రవారం
మహాశివరాత్రి, లింగోద్భవము,
శ్రీ స్వామివారి సేవ, పెద్దపట్నం
తేది 07-04-2024 ఆదివారం
అగ్నిగుండము ప్రజ్వలన
తేది 08-04-2024 సోమవారం
అగ్నిగుండములో ప్రవేశము
శ్రీశ్రీశ్రీ స్వామివారి అన్నదాన పథకంలో చేరి అన్నదాతలు కండి, శాశ్వత నిత్యకళ్యాణంలో పాల్గొనండి - తరించండి.
జారీ చేసిన వారు: ప్రత్యేక కమిషనర్, సమాచార పౌర సంబంధ శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# శాంతి భద్రత పరిరక్షణలో కీలకపాత్ర పోషించిన సీఐ జలంధర్ రెడ్డి

- జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్
- బదిలీ సందర్భంగా సిఐకు జాగృతి ఘన సన్మానం



**ఎల్బీనగర్, జనవరి 5 (జనంసాక్షి) :** శాంతి భద్రత పరిరక్షణలో సీఐ జలంధర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. వనస్థలిపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేప జలంధర్ రెడ్డి బదిలీ ని పురస్కరించుకుని కేవలం 9 నెలల వారి విశిష్ట సేవలను గుర్తించి జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్ఛంద సంస్థ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వారి సిబ్బంది సమక్షంలో ఘనంగా సత్కరించడమైనది. ఈ సందర్భంగా జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్ మాట్లాడుతూ సీఐ వనస్థలిపురంలో అతి కొద్ది కాలమే విధులు నిర్వర్తించినప్పటికీ శాంతి భద్రతల పరిరక్షణలో అనుక్షణం తనదైన శైలిలో వ్యవహరిస్తూ సర్కిల్ లోని ప్రజలందరి మనసుల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు, కేవలం చట్ట పరమైన విషయాల్లోనే కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో అతిథిగా పాల్గొని పలు అంశాల గురించి ఎంతో పరిపక్వతతో ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్గించడం అభినందనీయమని అన్నారు., వారు బదిలీపై వెళ్ళడం వనస్థలిపురం వాసులకు తీరని కొరత అని భావోద్వేగంతో వారికి వనస్థలిపురం వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు. తాను ఇంకా మరిన్ని పోలీస్ ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుని ప్రార్థించారు. సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు సిహెచ్ విఆర్‌కె మూర్తి మాట్లాడుతూ... సిఐ కేవలం 'ఉపాధి కోసం ఉద్యోగం' అన్నట్లు కాకుండా చట్టం,న్యాయం,ధర్మం లను కాపాడటం తన వ్యక్తిగత బాధ్యతగా భావించి విధులను నిర్వర్తించడం అభిలషణీయం అని మార్పుని స్వాగతిస్తూ ప్రశంసించారు, ఈ విషయంలో వారిని ఆదర్శంగా తీసుకుని అనుసరించాలని సభలో ఉన్న పోలీస్ అధికారులను, సిబ్బందిని కోరారు. తాము చేపట్టిన అతి ముఖ్యమైన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తన విలువైన సమయాన్ని కేటాయించి జాగృతి సంఘం లక్ష్యాలను సాధించేందుకు సిఐ అందించిన ప్రోత్సాహం అమోఘం అంటూ సభ్యుడు గోపాల్ దాస్ రాము అన్నారు. తనకు జరిగిన సన్మానం సందర్భంగా సీఐ స్పందిస్తూ నేను ఎక్కడున్నా మీ వాడినేనని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఫోన్ కాల్ దూరంలోనే ఉంటానని, 2007 బ్యాచ్ ఐన తాను గతంలో 2018-19లో కూడా ఎల్.బి.నగర్ సైబర్ క్రైమ్ సెల్ లో పని చేశానని, విధి నిర్వహణలో నాకు ఇంతగా సహకరించిన, ఆదరించిన ఈ ప్రాంతం ప్రజల పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటానని వారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో... శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, వెంకటేశ్వరా కాలనీ నాయకులు నరసింహ, జైపాల్ రెడ్డి, గుద్దేటి నర్సింహులు, ఖి.టి ప్రసాద్, మోహన్ రావు, పోలీస్ శాఖ ఎస్సై లు, ఏఎస్ఐ లు, పీసీ లు, హెచ్‌సీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీకి రాజైన తల్లికి బిడ్డనే..





- నేను పుట్టిన గ్రామం రుణం తీర్చుకుంటా...
- స్వగృహంలో తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్న మంత్రి వర్యులు సీతక్క
- మంత్రిగా తొలిసారి స్వగ్రామానికి వచ్చిన మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

**ములుగు ప్రతినిధి, జనవరి05 (జనం సాక్షి):** మంత్రి హోదాలో శుక్రవారం ములుగు మండలం లోని మంత్రి స్వగ్రామం జగ్గన్నపేట గ్రామానికి వచ్చిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క కి ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను మీ ఆడ బిడ్డను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన బిడ్డను నేను పుట్టిన గ్రామం అభివృద్ధి చేసే బాధ్యత నాపైన ఉందని ప్రజలు నాపైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ములుగు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీ లను అమలు చేస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని వాళ్ళు చేసుకోవాలని అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. అనంతరం గ్రామ ప్రజలు శాలువా తో సత్కరించిన గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాం రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కల్యాణి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నునేటి శ్యామ్,ఉప సర్పంచ్ సదానందం,అర్రెం వెంకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల,గ్రామ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభకు అధికారుల చొరవతో పాముసూర్ ఆదివాసీ బిడ్డలు





**నూగూర్ వెంకటాపురం జనవరి 05(జనం సాక్షి):** మండలకేంద్రంలోని బర్ల గూడెం గ్రామపంచాయతి లోప్రజా పాలనా గ్రామ సభ జనవరి మూడున జరిగింది. అయితే జనవరి ఆరవ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండటం తో దట్టమైన అడవులు, కొండల మధ్యన ఉన్న పాముసూరు లో ఉన్న ఆదివాసీలు ఎస్సై అశోక్ సహాయం తో శుక్రవారం బర్లగూడెం గ్రామ పంచాయతీ కి చేరుకొని ప్రజా పాలనా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఛత్తిష్ ఘడ్ రాష్ట్రం నుండి వలస వచ్చిన ఆదివాసీలకు ప్రజా పాలనా భాగస్వామ్యం చేయాలని నిర్ణయించినట్టు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క జిల్లా అధికారులను ఆదేశించడం తో ములుగు జిల్లా లో ఉన్న వలస ఆదివాసీలకు అవకాశం కల్పించారు. పాముసూరు నుండి సుమారు 20మంది ఆదివాసీలు పిల్లా పాపలతో కాలినడకన గుట్టలు దాటుకుంటూ ఇరవై కిలోమీటర్లు నడిచి రావడం విశేషం. ఇందిరమ్మ ఇల్లు, రోడ్డు సౌకర్యం, వృద్ధాప్య పెన్షన్స్, తమ పిల్లలు చదువుకోవడానికి ఒక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామసభ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల ఆరవ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే దరఖాస్తు చేసుకో వలసిందిగా కార్యదర్శి మౌనిక ప్రజలకు తెలియజేశారు.

# ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.శబరీష్

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తా..



**ములుగు ప్రతినిధి,జనవరి05(జనం సాక్షి):** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మేడ్చల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్.శబరిష్.పి బదిలీలో ములుగు జిల్లాకు కేటాయించబడగా శుక్రవారం రోజునములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి గా బాధ్యతలు స్వీకరించారు. కాగా ఎస్పీ 2017 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన వారు. స్వస్థలం చిత్రదుర్గ జిల్లా,కర్ణాటక రాష్ట్రం. తండ్రి విశ్రాంత(రేటెడ్) ప్రభుత్వ ఉద్యోగి. ఎస్పి విద్యార్హత ఎంబిబిఎస్ డాక్టర్ పూర్తి చేశారు. ఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏఎస్పీగా,హైదరాబాద్ సిటీ డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ గా,మేడ్చల్(సైబరాబాద్ )డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ గా విధులు నిర్వహించారు. ఆర్థిక నేరాల మీద పట్టుదలతో పనిచేసి పలు కేసులను ఛేదించారు. ఇటీవల సంచలనం సృష్టించిన టీఎస్పిఎస్సి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో దర్యాప్తు అధికారిగా కీలకంగా వ్యవహరించారు. ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి యొక్క పోలీస్ అధికారి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ శాంతి భద్రతల ను కాపాడాలని,ప్రాథమిక పోలీసింగ్ పై దృష్టి సారించాలని, బాధితులకు అండగా నిలబడి వారి ఫిర్యాదులను స్వీకరించాలని పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ప్రజలకు అందుబాటులో లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. శాంతి భద్రతలు రక్షించడమే ధ్యేయంగా ఎల్లప్పుడూ పనిచేస్తు ములుగు ప్రజలకు అందుబాటులో ఉంటానని క్రింది స్థాయిలో అధికారులు స్పందించకపోతే తనని సంప్రదించవలసిందిగా ఎస్పీ తెలియజేశారు.

# హామీలిచ్చాం.. అమలు చేసి తీరుతాం

- ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు జనవరి 5(జనంసాక్షి) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరు స్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 31,32,33వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరణ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు..ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నేరవేరుస్తా మన్నారు. అధికారంలోకి వచ్చిన నవేంటనే ఇచ్చిన హామీలపైన తోలి సంతకం చేశామన్నారు. అదేవిధంగా 48 గంటలలో రెండు పథకాలు అమలు చేశామన్నారు. ప్రజాపాలనలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్యరిస్తామన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అదిస్తామన్నారు. చేప్పిన మాటప్రకారం అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. 31,32,33వ వార్డ్ లో నేల కోన్న సమస్యలను పరిష్యరిస్తామన్నారు. తాండూరు నియోజకవర్గ అబివృద్దిని అన్నిరంగాల్లో అబివృద్ది చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు నేల కోన్న సమస్యలు తమదృష్టికి తీసుకోస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్ రావు, జడ్పీటీసీ దారాసింగ్,కౌన్సిలర్ లు రత్నమాళ ప్రభాకర్ గౌడ్, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, వడ్డే శ్రీనివాస్,సాయిపూర్ బాల్ రెడ్డి, పట్లోళ్ల నర్సింలు, లింగదలి రవికుమార్,సౌజన్య, ప్రత్యేకాధికారి వినయ్ కుమార్, కమీషనర్ షఫీవుల్లా, మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ ఖాజా, సిబ్బంది. నాయకులు పాల్గొన్నారు.

# విద్య సంస్కారం ఇవ్వడమే కాదు గౌరవాన్నీ పెంచుతుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి) :** విద్య సంస్కారం ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు సెట్విన్ సంస్థ మరియు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా కోర్సులు చేయడం వేరు ఉపాధి అవకాశాలు పొందడం వేరని ఆయన అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆఫ్ లైన్ ద్వారానే శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి విజన్ విద్య, వైద్యం, ఉపాధి మీదనే ఉందన్నారు . రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ గొప్ప విద్యా కేంద్రం గా మారుతుందన్నారు . అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ నిర్వాహకులు సాధిక్ , మాధురి, సూరిబాబు, నాగేశ్వరరావు, బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంత చారి, లెక్చరర్ నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# సిబ్బందితో మమేకం కావడం కోసమే వనభోజనాలు





- టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

**రాజేంద్రనగర్, జనవరి 5 (జనంసాక్షి) :** తమ సిబ్బందితో మమేకం కావడం కోసమే డిపోల్లో వన భోజనాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్, తెలిపారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే డిపోలో పనిచేసే ఉద్యోగులందరినీ ఒక చోటుకి చేర్చి.. ఉల్లాసంగా గడిపేందుకే వన భోజనాలకు సంస్థ శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని రాజేంద్ర నగర్ డిపో ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిమందికి ఆయనే స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం సిబ్బందితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఆనందం, ఆహ్లాదకరంగా సాగే ఈ వన భోజనాలు మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెబుతాయన్నారు. ముఖ్యంగా వన భోజనాలతో ఐక్యత, స్నేహాభావం పెంపొందుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేయడం వెనక టీఎస్ఆర్టీసీ సిబ్బంది కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ పథకం ద్వారా దాదాపు 7 కోట్ల మంది మహిళలను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చామని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రశాంతంగా అమలుచేస్తున్నారంటూ తమను రాష్ట్ర ప్రభుత్వం మెచ్చుకుంటుందని చెప్పారు. సంస్థకు ప్రయాణికులు, సిబ్బంది రెండు కండ్ల లాంటి వారని గుర్తు చేశారు. సిబ్బంది పెండింగ్ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. "టీఎస్ఆర్టీసీని మీ కుటుంబంలో ఒకరిలాగా భావించి.. కష్టపడుతున్నారు. సంస్థ ఏ కార్యక్రమం తీసుకువచ్చిన విజయవంతం చేస్తున్నారు. గత రెండేన్నరేళ్లలో ఎన్నో మార్పులు వచ్చాయి. దేశంలోనే రోల్ మోడల్ గా టీఎస్ఆర్టీసీ నిలిచింది. దీని వెనక సిబ్బంది కృషి, పట్టుదల ఎంతో ఉంది. నిబద్ధత, క్రమ శిక్షణతో పనిచేస్తుండటం వల్లే ఇది సాధ్యమైంది." అని సిబ్బందిని ప్రశంసించారు. ఈ వనభోజనాల కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్(అడ్మిన్) కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, డిప్యూటీ ఆర్ఎంలు విజయభాను, జగన్, రాజేంద్ర నగర్ డిపో మేనేజర్ శ్రీనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తా

- కార్పొరేటర్ సుజాత నాయక్



**ఎల్బీనగర్, జనవరి 5 (జనంసాక్షి) :** హస్తినాపురం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని కార్పొరేటర్ బాలోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్ లో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో మంజూరైన సిసి రోడ్ పనులకు కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పనులు చేయాలని కోరడం జరిగింది ఎక్కడైతే మౌలిక వసతులు లేక ఇబ్బందులు గురవుతున్న కాలనీలకు వెంటనే మౌలిక వసతులు కల్పన కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయి ప్రకాష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్ ప్రవీణ్ రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డి మోహన్ పటేల్ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రామచంద్రనాయక్ మమత మల్లేష్ గౌడ్ రేణుక గౌడ్ రేణుక గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలోనే నెం.1 పోలీస్‌స్టేషన్‌గా రాజేంద్రనగర్

- రాష్ట్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతులమీదుగా ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డు అందుకున్న ఇన్స్‌పెక్టర్ బి. నాగేంద్రబాబు




**రాజేంద్రనగర్, జనవరి5( జనం సాక్షి) :** కేంద్ర హోం శాఖ నిర్వహించిన సర్వేలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నెంబర్ వన్‌గా నిలిచి అరుదైన గౌరవం దక్కింది. ఈ పోలీస్ స్టేషన్లో ఎక్కువ కేసులు నమోదు కావడం తో పాటు అంతే వేగంగా కేసులను చేదించడంలో ప్రథమ స్థానంలో నిలిచిందని హెూంశాఖ సర్వేలో తేలింది. దీంతో దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ స్టేషన్గ రాజేంద్రనగర్ అత్యుత్తమైన పోలీస్ స్టేషన్ గా శుక్రవారం జైపూర్లో నిర్వహించిన డిజిపి సన్మాన సభలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చేతులమీదుగా రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ బి. నాగేంద్రబాబు నెంబర్ వన్ పోలీస్ స్టేషన్గా ట్రోఫీని అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నెంబర్ వన్ గా నిలవడానికి సమిష్టి కృషితో సాధ్యమైందని అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్కు అరుదైన గౌరవం దక్కడం విశేషమని , ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు కు అభినందనలు తెలిపారు.

# ప్రకృతి ధర్మం..? సృష్టిమర్మం..?

"అనుకున్నామని
జరగవు అన్నీ...
అనుకోలేదని ఆగవు కొన్ని...
జరిగే వన్నీ మంచికని...
అనుకోవడమే మనిషి పని"...
అని ఓ తెలుగు కవి
జీవితసందేశాన్ని అందించినట్టు...
విధి వ్రాసిన ఆ
తలరాతను చెరిపేదెవరు..?
కనిపించని...ఆ తలరాతను
కనిపించే...ఈ చేతిగీతను
చదువ ఎవరితరం..?
జరిగేవన్ని జరగక మానవు...
కాచే ఎండ కాయక మానదు...
కురిసే వాన కురియక మానదు...
పొడిచే పొద్దును...
మెరిసే మెరుపును...
ఉరిమే ఉరుమును...
విరిచే కుసుమాన్ని ఆపేదెవరు..?
జన్మజన్మల కర్మఫలం
మనం అనుభవించక తప్పదు...
తమకిష్టమైన బిడ్డనే కనాలని...
కొత్తజంట ఎంతగా కోరుకున్నా...
గుళ్ళు గోపురాలెన్ని దర్శించినా...
ఎందరు దేవుళ్ళకు మ్రొక్కినా...
ఎన్ని కలలుగన్నా ఏమి లాభం ?
ఎంతగా తపించినా నవమాసాలు
పూజలు వ్రతాలెన్ని చేసినా కడకు
ఆ దైవం ఇచ్చిన బిడ్డనే పుచ్చుకోక
తప్పదే...ఇష్టమున్నాలేకున్నా...
ఔను మనిషికి అర్థం కానివి
రెండే...
ఈ ప్రకృతి ధర్మం...ఆ
సృష్టిమర్మం...



పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

# నల్లసూర్యుల తిరుగుబాటుకు 45 ఏండ్లు!

భూస్వాముల గుండాయిజానికి నల్ల సూర్యుల తిరుగు బాటుకు 45 ఏండ్లు కావస్తున్నది. ఇదొక చారిత్రాత్మక సంఘటన!అన్యాయం ను నిలదీసే, బొగ్గులా మండే గుణం,అన్యాయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు బావుట ఎత్తిన రోజు అది!మా మౌనం మూగది కాదని,గోడకు వేలాడేసిన తుపాకీ అందుకుని పేలిస్తే,ఎలా ఉంటుందో అలాంటి రుద్ర రూపం కార్మికుల్లో కనిపించిన,తాము తిరగబడితే, పరిస్థితి ఎలా ఉంటుందో,నిరూపించిన రోజు అది!నల్ల సూర్యులు మడిమ తిప్పని తిరుగుబాటు అది,తమ వారి పై గూండాల దాడి పై తల్లడిల్లి పోయి,ఉక్రోషం తో స్పందించిన తీరు చారిత్రాత్మకం,ఆరోజును నల్ల నేల ఎన్నటికీ మర్చి పోదు!పుట్టెడు బండ కిందకు పోయి దేశంకు వెలుగు ప్రసాదించడానికి అవసరమైన రాక్షసి బొగ్గును తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉత్పత్తి చేసే రాక్షసి బొగ్గు పెల్లా, పెల్లా,త్యాగాల, పోరాటాల చరిత్ర ఇది!...ఇక్కడ ప్రతి బొగ్గు పెల్లా, మనసు పెట్టి తడిమితే ఒక ఉద్యమ, ఒక త్యాగాల, ఒక అలాయ్, భలాయ్, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి లు కుల మతాలకు అతీతంగా బతికిన, బతుకుతున్న, కథ చెబుతుంది. ఇక్కడ బొగ్గు పెల్ల లు మాట్లాడుతాయి!ముఖ్యంగా నేను కార్మికుల ఆ చారిత్రాత్మక, త్యాగాల చరిత్ర ను చెబుతూనే ఉంటాను. నాలో ఊపిరి ఉన్నంత వరకు రాస్తూనే ఉంటాను.ఒక ఉద్యమ కారుడిగా, జర్నలిస్ట్ గా నేను నా కుటుంబం ( గని కార్మిక కుటుంబాలు )భాధ్యతను మర్చి పోలేను, కొంత నల్ల నేల చరిత్రకు ప్రత్యక్ష సాక్షిని నేను!..నల్ల సూర్యులు రక్తం చిందిన ఆరోజును ఎలా మర్చి పోగలను! అది 1979 జనవరి 6 ప్రస్తుత మంచిర్యాల జిల్లా అప్పటి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా లోని మందమర్రి పట్టణం లోని నాగపూర్ - హైదరాబాద్ జాతీయ రహదారి పై స్థానిక భూస్వాముల కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వేలాది మంది కార్మికుల మీద పోలీసులు లాఠీ ఛార్జి,కాల్పులు జరిపిన సంఘటనలో ఆరుగురు బొగ్గు గని కార్మికులు మరణించగా,18 మంది తీవ్రంగా,50 మంది స్వల్పంగా గాయపడ్డారు.ఇందులో మాజీ సిపిఐ శాసన సభా పక్ష నేత,దివంగత గుండా మల్లేష్ తృటి లో బుల్లెట్ నుంచి తప్పించికున్నారు.ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి.వందల సిపిఐ,ఏఐటీయూసీ,ఏఐవైఎఫ్,ఎస్ఎఫ్ నాయకులు,కార్యకర్తలు,కార్మికుల మీద కేసులు పెట్టి నెలల తరబడి జైళ్లలో పెట్టారు.తీవ్ర నిర్భంధం ను ఎదుర్కోవడం జరిగింది.మంది మీద ఆ తర్వాత కేసులు అయ్యాయి.అసెంబ్లీ లో పెద్ద రగడ జరిగింది.అదే షరా మాములుగా విచారణ అన్నారు.అన్నీ బుట్టదా ఖలు అయ్యాయి.కాల్పులకు నిరసనగా కార్మికులు సింగరేణి వ్యాపితంగా నాలుగు జిల్లాల్లో కార్మికులు విధులు బహిష్కరించగా,ఉమ్మడి ఏపీ లో సిపిఐ పిలుపు మేరకు బంద్ జరిగింది.అసలు విషయం కు వద్దాం,మందమర్రి భూస్వాముల దవుర్జన్యం కు,దాష్టికాలకు అసలు లెక్కే ఉండేది కాదు,నిరుపేదల భూముల ఆక్రమణలు,వారి ఇంటి ముందు నుంచి చెప్పులు విడిచి చేతిలో పెట్టుకున్ని నడవడం,నిరుపేదల మీద దాడులు కొనసాగేవి.వీరి గుండాలు కాలరీ ప్రాంతంలో కార్మికుల మీద దాడులు చేయడం,వారి జీతాలు కూడా గుంజుకునే వారు.వారి సినిమా హాలు లో తప్పి దారి ఎక్కువ నవ్వినా,విజిల్ కొట్టినా గేట్ కీపర్లు వచ్చి గదిలో వేసి కొట్టేవారు.సినిమా హాల్ పక్కన ఒక నీటి బావి ఉండేది అందులో వారానికి ఒకటికి రెండు సార్లు దాతు,పిర్యాదు లేని ఒక మహిళ శవం కనిపించేది,ఇది దొర మనుషుల పనే అని జనం గుస గుసలు పెట్టేవారు.ఓపెన్ గా మాట్లాడడానికి ఎవ్వరు కూడ ధైర్యం చేసే వారు కాదు.దసరా అయినా,అది మొహర్రం,దీపావళి అయినా గూండాలు పట్టణం లో హల్చల్ చేసే వారు టార్గెట్ దాడులు చేసే వారు.ఎప్పుడు ఎక్కడ గూండాలు దాడి చేస్తారో అని ఎవరూ బయటకు వెళ్లే వారు కాదు.దసరా నాడు ఒకసారి పాటిల్ అనే సింగరేణి కార్మికుడిని గూండాలు కొట్టి పడేస్తే రక్తపు మడుగులో ఉన్న అతన్ని నేను నా మిత్రులు ఆసుపత్రికి చేర్చాము,పోలీస్ లు పిర్యాదు తీసుకోలేదు.ఇదీ అప్పటి పరిస్థితి.సినిమాహాల్లో ఒకసారి ఇద్దరు యువకులను గేట్ కీపర్లు కొడితే మేమే వెళ్లి వాళ్ళను కొట్టాము.సిపిఐ నేత,ఏఐటీయూసీ నాయకుడు విటి అబ్రహం మాకు సపోర్టుగా పోలీస్ లు నన్ను తీసుకెళ్లి లాకప్ లో పెడితే



వచ్చారు.మహిళలు,సిపిఐ కార్యకర్తలు,ప్రజలు దొరల గూండాలకు వ్యతిరేకంగా అబ్రహం నాయకత్వం లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ లు లాకప్ లో కొడితే నా నుదిటి నుంచి రక్తం కారుతుంటే పోలీస్ స్టేషన్ కు నాకోసం వచ్చి ధర్నా చేస్తున్న జనం నుంచి ఒక అమ్మ వచ్చి తన కొంగు చింపి నా నెత్తిన బట్ట కట్టడం జరిగింది.ఇలా దొరకు వ్యతిరేకంగా పోరాటం మొదలైంది.గూండాల ఇండ్ల మీదికి వెళ్లి ప్రజలు,మేము దాడి చేసాం,వార్నింగ్ లు ఇచ్చాము.మహిళల మీద కూడ వీళ్ళ దాష్టికాలు పెరిగాయి.ఈ నేపథ్యంలో దొర సారా దుకాణం ను ఎత్తి వేయాలని మహిళలు సిపిఐ నేతలు మహాలక్ష్మి అమ్మ,ఎస్ఎస్ మనమ్మ ల నాయకత్వం లు వంద రోజులు నిరాహార దీక్ష చేసారు.కార్మికులను సారా తాగొద్దని అడ్డుకున్నారు.ఇక్కడ ఒక విషయం చెప్పాలి,దూబగుంటలో ఇంకా అప్పటికి సారా వ్యతిరేక ఉద్యమం ప్రారంభం కాలేదు.మధ్యం వ్యతిరేక పోరు ముందు ప్రారంభం అయిందే నల్ల నేలలో అంటే అతిషయోక్తి కాదు.పీపుల్స్ వార్ భయానికి సారా కాంట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ల ముందు సారా పెట్టి అమ్మారు.ఈ నేపథ్యంలో ఇలా ఉండగానే అది జనవరి - 5,1979 ఊరు దొర మనుషులు మందమర్రి లోని కేకే ఒకటి సీఎస్పి వద్ద గల వే బ్రిడ్జి ( కాంట ) వద్ద బొగ్గు లారీ నింపే లోడింగ్,అన్లోడింగ్ కార్మికుల వద్ద సగం పేమెంట్ కమిషన్ కింద తీసుకోవడం మళ్ళీ ప్రారంభించి బెదిరిస్తున్నారు అని ఓ నలుగురు కూలీలు మా ఇంటికి వచ్చారు.నేను అప్పుడే డ్యూటీ నుంచి ఇంటికి వచ్చాను.కేకే 5 గనిలో సర్వే డిపార్ట్మెంట్ లో పని చేసే వాడిని,నేను వచ్చే సరికే వారు అమ్మ తో మాట్లాడుతున్నారు.నేను వెంటనే ఛలో అని వెళుతుంటే కొంత తిని పో బిడ్డా అంది అమ్మ,అయినా వినకుండా ముందు అబ్రహం సార్ దగ్గరికి వెళ్లి చెప్పాను.అందుబాటులో ఉన్న మిత్రులు స్వామి, మల్లేష్, కనకయ్య, తమ్ముడు సందాని కలిసి కాంట వద్దకు చేరుకున్నాం.ప్రీ ప్లాన్ గా ఉన్న ఓ 50 మంది కి పైగా ఉన్న గూండాలు మా మీద కత్తులు,గొడ్డండ్ల తో దాడి చేసారు. ఆకస్మిక దాడిని ఊహించని కారణంగా కొంత తేరుకునే లోపే వారి దాడిలో ఎక్కువ గాయపడ్డాము.అక్కడి శంటింగ్ కార్మికులు మాకు సబ్బళ్ళు అందించారు.మేము అంతా సైకిల్ల మీద వచ్చాము,అవే సైకిళ్ళు ఎత్తి ఎదురు దాడి చేసాము.గొడ్డలి కామ నా తలలో ఇరికి రక్తం కారుతున్నది.దాదాపు అరగంట ఈ దాడి ఒక యుద్ధం లా సాగింది.నేను అబ్రహం సార్ తప్ప అందరూ వెళ్లి పోయారు. దాడిని తట్టుకో లేక పోయారు.అబ్రహం సార్ను కాపాడాలని అయన మీద పడుకున్నాను.మేమిద్దరం చనిపోయామని భావించిన గుండాలు కార్మికులు ఎదురు దాడికి సిద్ధం కావడం తో ఫరార్ అయ్యారు.ఆ వే బ్రిడ్జి మీద రక్తం మడుగులో ఉన్న మా ఇద్దరిని కార్మికులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు.అబ్రహం సార్ సీరియస్ గా ఉండడంతో ఆయనను వరంగల్ ఎంజీఎం కు పంపారు.నిజానికి ఇదే కాంట వద్ద నేను క్లర్క్ గా పనిచేసే వాడిని అప్పటినుంచి మోకాద్దాలు గా మారి గూండాలు చేస్తున్న వసూళ్ల మీద పిర్యాదులు చేయడం,అడ్డుకోవడం చేసే వాడిని,అబ్రహం సార్ సలహాతో యువకులం వచ్చి అడ్డుకునే వాళ్ళం.ఈలోపు అక్కడి నుంచి నన్ను కేకే 5 గనికి బదిలీ చేసారు. మా పై దాడి ని కార్మికులు తీవ్రంగా తీసుకున్నారు.మొత్తం నేను పనిచేసే గని సహా అన్నీ గనుల,డిపార్ట్మెంట్ కు చెందిన సుమారు 10 వేలమంది ర్యాలీ గా బయలు దేరారు.గుండాల ఆస్తులు, దొరల సినిమా హాల్ సహా పట్టణంలోని మధ్యం షాపులు ధ్వంసం,దగ్ధం చేసారు.ర్యాలీ భూస్వామి ఇంటికి వెళు తుందనే అనుమానంతో పోలీసులు పాత బస్టాండ్ లోని నాగపూర్ - హైదరాబాద్ రహదారి మీద లాఠీ ఛార్జ్ చేసి,కాల్పులు జరిపారు.ఈ సంఘటన ఉమ్మడి రాష్ట్రంలో సంచలనం కలిగించింది.ర్యాలీ లో మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ సహా చిప్ప నర్సయ్య,ఉండేటి స్వామి,దస్తగిరి,దొంతుల రాజం,శ్యామ్ రావ్, చలపతి, బండి బొజాలు,అయ్యోర్ కిష్టయ్య,సందాని,వజీర్ సుల్తాన్, సిరాజ్, గరిగే స్వామి,భానుదాస్,గోపు సారయ్య, ధర్మయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్ రావ్,బొడ్డు బొంద్యాలు,బొడ్డు నర్సయ్య,ఓవర్ మెన్ నర్సింహులు, యాదగిరి, అబ్బాస్, విజయ్, ఎస్.రాజయ్య,నామిని శంకర్,చుక్కల రాజమ్,లింగాల ఓదెలు,అడవయ్య,పొట్నూరి స్వామి,బాబు,వెంకన్న,సారయ్య,అశోక్,వెంకట్ రాజమ్, యాదిరెడ్డి,అఫ్జూద్ అలీ,ఉస్మాన్,రాజ్ మొహమ్మద్, ఇబ్రహీం, షఫీ, సారంగ్ యాదవ్ లాంటి ఎందరో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సిపిఎం, విప్లవ సంఘాల కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు.దాదాపు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పలు పోరాటాల్లో,ఉద్యమాల్లో పాల్గొని వీరంతా భారీగా కేసులలో ఇరుక్కుపోయారు.మేమంతా నాతో సహా సుదీర్ఘ కాలం జైళ్లలో ఉన్నాము.తీవ్ర నిర్బంధాలను ఎదురుకున్నాము,జనవరి -6 న జరిగిన ఫైరింగ్ లో శీలం శెట్టి నారాయణ,పానుగంటి పోశం,కాటం చంద్రయ్య,దుర్గయ్య,కొమురయ్య ,మరో చంద్రయ్య అనే కార్మికులు అసువులు బాసిన వారిలో ఉన్నారు.తీవ్రంగా గాయపడిన వారికీ ఒకరికి భుజం,ఒకరికి కాలు,ఒకరు చెయ్యి,ఇలా అవయవాలు దెబ్బ తిన్నాయి.నాగపూర్ - హైదరాబాద్ జాతీయ రహ దారి అరకిలోమీటర్ పొడవునా రక్తసిక్తం అయింది. అటు ఆసుపత్రికి వీరిని తరలించగా అక్కడ ఆసుపత్రి నేల మీద పారిన కార్మికుల రక్తం నాకు గుర్తుంది.ఆ దృశ్యాలు గుర్తుకు వస్తే నా కండ్లు నీళ్లు తీసుకుంటాయి...ఆ కార్మికుల త్యాగాలను నల్ల నేల ఎన్నటికీ మర్చి పోలేదు.వారి త్యాగాలను గుర్తు చేసుకుంటుంది.పోరు వీరులకు శిరస్సు వంచి స్మరించుకుందాం. కాలరీ ప్రాంతంలో విప్లవ పార్టీ లు,వామపక్ష పార్టీల ప్రభావం కారణంగా గుండాయిజం తగ్గింది.ముఖ్యంగా మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి వచ్చింది.కార్మికులు ప్రశాంతంగా విధులు నిర్వహించుకునే అవకాశం కలిగింది అంటే అతిషయోక్తి కాదు!పది ఏండ్ల తెలంగాణలో నియంత ప్రభుత్వం కూలి ఇప్పుడిప్పుడే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది!కూల్చిన అమరుల స్తూపాలను మళ్ళీ పునర్నిర్మించాలని విజ్ఞప్తి!అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల, ఇతర ఉద్యమ కారుల ప్రధాన ఆశయం అయిన ఉపాధి అవకాశాలను మెరుగు పర్చాలి!

**(జనవరి 6 మందమర్రి బొగ్గుగని కార్మికుల మీద కాల్పులు జరిగిన రోజు)**



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# రాజ్యాంగాన్ని ఎవరు రక్షించాలి?

**ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ 2022 నవంబర్లో అత్యున్నత న్యాయస్థాన అధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రజలందరూ న్యాయవ్యవస్థ ప్రజల పక్షాన నిలబడుతుంది అని భావించారు. ఆయన రాజ్యాంగ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు అన్న ఆశ కలిగింది. కానీ ఇప్పుడు ఆ నమ్మకాలు, విశ్వాసాలు, ఆశలు క్రమంగా సన్నగిల్లుతున్నాయి. అందుకు కారణం.. ఇటీవల వరుసగా జరుగుతున్న పరిణామాలే తార్కాణం. ముఖ్యంగా ఆదాని కేసు విషయంలో ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పు,"దొంగకు తాళం చెవి ఇచ్చినట్లు" గా కనపడుతుంది. గత ఏడాదికి పైగా ప్రధాన న్యాయమూర్తి వ్యవహార సరళి,వైఖరిలో స్పష్టమైన మార్పు కనపడుతుంది.ఏదో టెన్షన్ ఆయన మొఖంలో స్పష్టంగా కనపడుతుంది. గతంలో వివిధ కేసుల విచారణ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, ప్రజల్లో ఎన్నో ఆశలు రేకెత్తించాయి.కానీ,అదాన్ని గ్రూపు మీద సెబీ దర్యాప్తు అస్తవ్యస్తంగా ఉన్న సందర్భంలో సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ప్రజాస్వామిక వాదులకు తీవ్ర నిరాశ కలిగించింది.అదానీ వ్యవహారంలో దర్యాప్తునకు మూడోసారి చంద్ర చూడు తో కూడిన బెంచ్ మరో మూడు నెలలు గడువు ఇవ్వటం ఆశ్చర్యాన్ని కలిగించింది.**



సెబీ చేసిన జిమ్మిక్కులకు ఆమోదం ముద్ర వేసినట్లయింది.అదానీ వ్యవహారంలో ప్రభుత్వ ప్రయోజనాలు, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయోజనాలు, ఆశ్రిత పక్షపాత ధోరణితో ఉన్న సందర్భంలో ఇలాంటి తీర్పులు వెలువడటం ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. అదాని వ్యవహారంలో సెబీని 2023ఆగస్టు14 కల్లా నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.ఆ తర్వాత ఈ గడువును 2023 నవంబర్ 8 దాకా పొడిగించారు.తిరిగి బుధవారం ఈ కేసులో మరోసారి కూడా 3 నెలలు పొడిగించి దర్యాప్తును పూర్తి చేయాలని సుప్రీం కోర్టు కోరింది.ఇన్నాళ్ల నుంచి నిజం నిగ్గు తేల్చ లేని సెబీ మరో మూడు నెలల్లో ఆ పని చేయగలుగుతుందా? అంటే నమ్మటం కష్టమే.బహుశా సుప్రీంకోర్టుకు ఆ నమ్మకం ఉంటే ఉండవచ్చునేమో గానీ,కోర్టు ప్రొసీడింగ్ లను పరిశీలించి చూస్తున్న ప్రజలకు మాత్రం ఆ నమ్మకం కలగటం లేదు.

అమెరికాలోని హిండెన్ బర్గ్ పరిశోధనా సంస్థ, గత సంవత్సరం జనవరిలో అదాన్ని అవకతవకలను బయటపెట్టిన తర్వాత, అనేకమంది రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు అతని వ్యవహారంపై సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్తే న్యాయమూర్తుల పర్యవేక్షణలో విచారణ జరిగితే అసలు నిజాలు బయటకు వస్తాయి, దోషులకు శిక్షపడుతుంది అని ప్రజలంతా న్యాయస్థానంపై ఆశతో నిబ్బరంగా భరోసాతో ఉన్నారు. కానీ, దానికి భిన్నంగా దర్యాప్తు బాధ్యతను తిరిగి ఆదానితో కుమ్మక్కైన సెబీకే అప్పగించినప్పుడే సుప్రీంకోర్టు ఉద్దేశం పై ప్రజలకు అనేక అనుమానాలు చూచాయిగా తలెత్తాయి. దానికితోడు బుధవారం నాడు సుప్రీంకోర్టు సెబీకి మరో మూడు నెలలు గడువిచ్చిన తర్వాత ఆ అనుమానం మరింతగా బలపడింది. పైగా "నిజం నిగ్గు తేలింది" అని అదాని గ్రూప్ నిర్భయంగా బోరవిడుచుకుని ధీమాగా ప్రకటించటం కూడా మరో సారి ఆ అనుమానం తిరిగి బలపడింది. పైగా అదానీ గ్రూపు ఆర్థిక అవకతవక విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ గానీ సీబీఐ విచారణ గానీ ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నాయకత్వంలోని బెంచీ తీర్పు చెప్పడం ఇంకా విస్మయానికి గురిచేసింది.ఈ విషయంలో న్యాయం జరగదేమో అనే గుబులు ప్రజలకు కలిగింది.

2023 జనవరి 24న హిండెన్ బర్గ్ అనే సంస్థ,అదానీ చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేసిన తర్వాత కూడా అనేక పరిణామాలు జరిగాయి. వీటిని సుప్రీంకోర్టు ఎంతమాత్రం పరిగణలోకి తీసుకులేదు. సుప్రీంకోర్టు చేసిందల్లా 2023 మార్చి 2న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఏ.ఎం. సప్రే నాయకత్వంలో ఐదుగురు సభ్యులు గల నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తుకు ఆదేశించడమే. ఈ బృందం మే19న నివేదిక సమర్పించింది. అందులో అదానీ గ్రూపు విషయంలో విదేశాల్లో ఏర్పాటు చేసిన కంపెనీలలో ఎవరు ప్రయోజనం పొందారు అన్నది ఇప్పటికీ తేల్చకుండా వివరాలు గుప్తంగా దాచి ఉంచింది. పైగా అదానీ నిర్దోషి అని సెబీ తేల్చి చెప్పడాన్ని సుప్రీంకోర్టు బలపరిచింది. బహు కోటీశ్వరుడు జార్జ్ సోరేస్ ఏర్పాటు చేసిన ఓ.ఆర్.సీ.పీ. వెల్లడించిన నివేదిక ఆధారంగా సెబీని అనుమానించ వలసిన పని లేదు అని కూడా చంద్రచూడ్ బేంచి తీర్పు చెప్పడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.పైగా పత్రికలలో, మీడియాలో వచ్చిన వార్తలను,వార్తా కథతనాలను నమ్మవలసిన అవసరం లేదు అని కూడా వ్యాఖ్యానించింది. అంటే దాని అర్థం ఏమిటి? ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అనేక కుంభకోణాలను వెలికి తీసింది ఎవరు?ఈ పత్రికలు, మీడియాలే కదా? అవన్నీ బూటకమా? ఒకవేళ "పత్రికలలో వచ్చిన వార్తలను" నమ్మవలసిన అవసరం లేదనుకున్నట్లైతే నిజం ఏమిటో తెలుసుకోవాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు కాక మరెవరో ఏలా నిర్ధారిస్తారు? ఈ సుప్రీంకోర్ట్ తీర్పును సంపూర్ణంగా అర్థం చేసుకోవాలంటే గత సోమవారం సుప్రసిద్ధ వార్తా సంస్థ పీ.టీ.ఐ.కి ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో జెస్టిస్ చంద్రచూడ్ చెప్పిన మాటల్లో అంతర్థాన్ని మనం గమనించాలి."న్యాయమూర్తులు రాజ్యాంగం, చట్టం ఆధారంగా తీర్పులు చెప్తారు". అని చెప్పారు.కానీ,ఆచరణలో నిజంగా అలా జరుగుతుందా!? జమ్మూ-కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే 370 అధికరణాన్ని2019 ఆగస్టు 5న బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది.ఆ విషయం సుప్రీంకోర్టు పరిశీలనకు వెళ్ళింది.రాజ్యాంగ విలువలను కాపాడవలసిన బాధ్యత సుప్రీంకోర్టు మీద ఉంది.న్యాయస్థానం 370 అధికరణాన్ని రద్దు చేయడానికి సమర్థించింది.ఈ తీర్పు చెప్పటానికి న్యాయస్థానం ?అనుసరించిన విధానం సరిగ్గా ఉందా?

370 అధికరణానికి చెప్పిన వక్ర భాష్యాన్ని సుప్రీం కోర్టు ఆమోదించలేదు. కానీ ,అంతిమ నిర్ణయానికి మాత్రం ఆమోదం ముద్ర వేసింది."ఈ తీర్పు మీద అనేక విమర్శలు వచ్చాయి.అయినా మేము వాటిని పట్టించుకోదలచుకోలేదు" అని చంద్రచూడ్ చెప్పటం ఆయన వ్యక్తిత్వ నిబద్ధత మీద గురి ఉన్న వారిని నిర్ఘాంత పోయేటట్టు చేసింది. జమ్మూ -కాశ్మీర్ కు ఆ స్వయం ప్రతిపత్తి లేకుండా చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందో, లేదో,అని మాత్రం సుప్రీంకోర్టు తేల్చి చెప్పలేదు. గత పదేళ్ళకాలంలో చంద్రచూడ్ కంటే ముందు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన బోబ్డే,ఎన్.వీ.రమణ,రంజన్ గొగోయ్,దీపక్ మిశ్రా లాంటి వారి వ్యవహార సరళి మీద అనేక అనుమానాలు రేకెత్తాయి. ఈ న్యాయమూర్తులు రాజ్యాంగం,చట్టం ఆధారంగా కాకుండా మోడీ ప్రభుత్వాన్ని కనుకూలంగా తీర్పులు చెబుతున్నారు అన్న విమర్శలు గతంలో వచ్చాయి. ఈ నేపథ్యంలో చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తి కావడం ఓ కాంతిరేఖగా ప్రజలు భావించారు. అదానీ విషయంలో ఆయనతో కుమ్మక్కైన సెబీని సమర్థించడం వల్ల చంద్రచూడ్ చెప్పే ఆదర్శలకు, ఆచరణకు మధ్య పొంతన కనపడటం లేదు. సాధారణంగా సుప్రీంకోర్టు కొన్ని ప్రజా ప్రయోజన కేసుల్లో ఎవరి నుండీ ఫిర్యాదులు రాకపోయినా, స్వయంగా విచక్షణతో చేపట్టే కేసులు చాలానే ఉంటాయి.కానీ ఆ విషయాన్నీ చంద్రచూడ్ పట్టించుకోలేదు. ఎన్నికల కమిషనర్ గా ఎవరిని నియమించాలన్న విషయంలో చాలా కాలంగా అనుసరిస్తూ వస్తున్న విధానం అంటూ ఒకటుంది.ఆఎంపిక కమిటీలో ప్రధాన న్యాయమూర్తి ఉండడం అనేది ఒక సాంప్రదాయం.చంద్రచూడ్ హయాంలోనే ఈ అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు కూడా .కానీ మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేసి, ఎన్నికల కమిషన్ నియామకంలో ప్రధాన న్యాయమూర్తి పాత్ర లేకుండా బిల్లును రూపొందిస్తే దానిని పార్లమెంట్ ఆమోదించింది.ఈ విషయంలో కూడా జస్టిస్ చంద్రచూడ్ పెదవి విప్పలేదు. ఇదే విషయంలో గత మార్చి నెలలో ప్రధాన న్యాయమూర్తి ఉండవలసిందే నని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది కూడా.అయినా ఈఅభిప్రాయాన్ని మోదీ ప్రభుత్వంఎంతమాత్రం లక్ష్యపెట్ట లేదు.అయినా చంద్రచూడ్ ఈ విషయంలో మౌనం ప్రదర్శించాడు. వాస్తవానికి ఈ విషయంలో సుప్రీంకోర్టే స్వయంగా ఈకేసును చేపట్టాల్సిన బాధ్యతను నిర్వర్తించలేదు. అలాగే, ఢిల్లీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి పై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా కేంద్ర ప్రభుత్వం లక్ష్యపెట్టకుండా గత డిసెంబర్ లో ముఖ్యమంత్రి అధికారాలకు నష్టం కలిగేలా లెఫ్టినెంట్ గవర్నర్ కు అధికారాలను పెంచేలా చట్టం చేసినా సుప్రీంకోర్టు అసలు పట్టించుకోలేదు. మోదీ ప్రభుత్వ హయాంలో ఇలా రాజ్యాంగ ఉల్లంఘనలు వరుసపెట్టి జరుగుతూ ఉన్నా సుప్రీంకోర్టు మౌనంగా ఉండటం సరైనదేనా!? న్యాయమూర్తుల నియామకంవిషయంలో కొలీజియం విషయంలో తలెత్తిన వివాదాలు అందరికీ తెలిసిందే. పార్లమెంట్లో బలం ఉంటే ఎలాంటి చట్టాలు చేసినా? ప్రతిపక్షాలను సభనుండి గెంటి వేసి చర్చలు జరపకుండా రాజ్యాంగ చట్టలలో,పేర్లనను మార్చటంలో ఏకపక్షంగా నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోవడం ఎంత వరకు రాజ్యాంగ సమ్మతమో ఎవరు తేల్చాలి? రాజ్యంగ స్ఫూర్తిని పరిరక్షించే బాధ్యత నుండి సుప్రీంకోర్టు తనకుతాను తప్పుకోవడం తాను కూరిచున్న కొమ్మను తానే నర్కోవడంకాదా? ఏమో సుప్రీంకోర్టు ఉనికిని, స్వయం ప్రతిపత్తిని కాలమే నిర్ణయించాలి?



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
వరంగల్, 9849328496

## రక్తపాతం ఆగిపోవాలి, యుద్ధం ముగియాలి

ఐక్యరాజ్య సమితి వార్తా కథనం ప్రకారం రష్యాలోని బెల్గోరోడ్లో జరిగిన దాడులపై భద్రతా మండలి డిసెంబర్ 7 న అత్యవసర సమావేశం నిర్వహించింది. ఉక్రెయిన్ పట్టణాలు మరియు నగరాలపై రష్యా పెద్ద ఎత్తున దాడులకు పాల్పడిన తరువాత కౌన్సిల్ ఉక్రెయిన్పై సమావేశాన్ని ఏర్పాటు చేసిన 24 గంటలలోపే ఈ అత్యవసర సమావేశం జరపడం గమనించదగ్గ విషయం . శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భద్రతా మండలి అత్యవసర సమావేశంలో యు.యన్ రాజకీయ వ్యవహారాల సీనియర్ అధికారి ఉక్రేనియన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న రష్యన్ నగరం బెల్గోరోడ్పై దాడులను ఖండించారు. ఉక్రేనియన్ సరిహద్దుకు ఉత్తరాన 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెల్గోరోడ్ 3,00,000 కంటే ఎక్కువ మంది నివసించే ప్రదేశం. బెలోగోరోడ్పై దాడులు జరగడంతో రష్యా అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. తాజా పరిణామాలపై యు.యన్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ అండ్ పీస్ బిల్డింగ్ అఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఖలీద్ ఖియారీ కౌన్సిల్కు వివరిస్తూ బెల్గోరోడ్పై జరిగిన దాడిలో కనీసం 18 మంది పౌరులు మరణించారని మరియు 100 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. బెల్గోరోడ్ సిటీ సెంటర్లోని ప్రదేశాలపై జరిగిన దాడులలో ప్రాంతీయ ప్రభుత్వ కార్యాలయం మరియు బెల్గోరోడ్ స్టేట్ యూనివర్శిటీకి చెందిన మెడికల్ కాలేజీతో సహా పౌర మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించాయని, ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్లో నగరాలు, పట్టణాలు మరియు గ్రామాలపై జరిగిన అన్ని దాడులను నిస్సందేహంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడులు రష్యన్ ఫెడరేషన్పై జరిగిన అత్యంత ఘోరమైన సరిహద్దు దాడుల్లో ఒకటిగా నివేదించబడ్డాయని, పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలపై దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లలేనని ఇవి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని మరియు ఇప్పుడే ముగియాలని ఆకాంక్షించారు. రష్యాలోని బ్రయాన్స్క్, ఓరియోల్, కుర్స్క మరియు మాస్కో ప్రాంతాల్లో రాత్రిపూట ఉక్రేనియన్ డ్రోన్ దాడులను రష్యా సైనిక అధికారులు మండలికి నివేదించారు. అదే విధంగా ఉక్రేనియన్లోని ఖర్సన్ ప్రాంతం లక్ష్యంగా రష్యన్ డ్రోన్ దాడులు జరిపాయని ఉక్రెయిన్ అధికారులు కూడా నివేదించారు. యుద్ధం కొనసాగుతున్నందున మరింత మంది ఉక్రేనియన్ మరియు రష్యన్ పౌరులు చంపబడటం మరియు గాయపడటం చూస్తాము అని ఖియారీ చెప్పాడు. పౌరుల రక్షణ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలి. రష్యా రాయబారి వాసిలీ నెబెంజియా మాట్లాడుతూ బెల్గోరోడ్ నగర కేంద్రం క్షిపణులు మరియు నిషేధిత క్లస్టర్ ఆయుధాలతో పాటు చెక్-ఉత్పత్తి చేసిన వాంపైర్ క్షిపణులను ఉపయోగించి దాడులు చేసిందని ,లక్ష్యాలలో క్రీడా కేంద్రం, ఐస్ స్కేటింగ్ రింక్, విశ్వవిద్యాలయం ఉన్నాయని, ఇది ఉద్దేశ్యపూర్వక చర్య అని చెప్పారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులను కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పాఠశాలలు పిల్లలకు సురక్షిత స్థావరాలుగా ఉండాలని, పౌరులు రక్షించబడాలి. పౌర వస్తువులు దాడులకు లక్ష్యంగా ఉండకూడదని యూఏఈ డిప్యూటీ అంబాసిడర్ మహమ్మద్ ఇస్సా అబుషాహబ్ అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధి థామస్ పాట్రిక్ ఫిప్స్ మాట్లాడుతూ , ఉక్రేనియన్ నగరాలు మరియు పట్టణాలపై రష్యా దాడులపై శుక్రవారం నాటి కౌన్సిల్ సమావేశానికి సమానత్వం పొందడానికి రష్యా ప్రయత్నిస్తోందని చెప్పారు. అయితే, రష్యా ఈ యుద్ధాన్ని ప్రారంభించింది మరియు దానిని ముగించగలదు అని అతను చెప్పాడు. దీనిని మండలిలో చాలా మంది వక్తలు అంగీకరిస్తూ ఉక్రేనియన్ భూభాగం నుండి వైదొలగాలని మరియు శత్రుత్వాలను ముగించాలని రష్యాకు పిలుపునిచ్చారు.యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి జాన్ కెల్లీ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి చార్టర్ను ఉల్లంఘించి, ఈ యుద్ధాన్ని ప్రారంభించడంలో రష్యా మాత్రమే బాధ్యత వహిస్తుందని అన్నారు.రష్యా పట్టుదలతో ఉన్నంత కాలం, యుక్రెయిన్కు తమను తాము రక్షించుకునే హక్కులో అమెరికా మద్దతు ఇస్తుంది, మరియు ప్రతి సంఘర్షణలో అన్ని వైపులా ఉన్న పౌరులందరి రక్షణ కోసం యుద్ధాన్ని వెంటనే ముగించాలని రష్యాను కోరారు.ఉక్రెయిన్లో సుదీర్ఘమైన సంక్షోభం గురించి చైనా ప్రతినిధి గెంగ్ షువాంగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.వివాదంలో విజేతలు ఎవరూ లేరు," అని ఆయన అన్నారు, శాంతియుత పరిష్కారం కోసం పని చేయడానికి చైనా సుముఖతను పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ ప్రతినిధి సెర్హీ డ్వోర్నిక్ మాట్లాడుతూ, తమ దేశం శుక్రవారం నాటి భయంకరమైన దాడుల నుండి ఇంకా కోలుకుంటోందని, కేవలం గంటల క్రితం, రష్యా మళ్లీ ఖార్కివ్ను యస్ 300 క్షిపణులతో భయపెట్టిందని, వాటిలో డ్నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలోని డ్నిప్రో, నికోపోల్ మరియు వైషెతరసివ్కా, ఖార్కివ్ ప్రాంతంలోని ఖార్కివ్, వోవ్చాన్స్క్, కుప్యాన్స్క్ మరియు వెలికా షుకివ్కా మరియు ఖేర్సన్ ప్రాంతంలో అంటోనివ్కా మరియు టోమినా బాల్కా ఉన్నాయని అన్నారు. భద్రతా మండలి నిన్న సమావేశమైంది, ఈ రోజు మళ్లీ సమావేశమవుతోంది, మరియు మీరు రేపు, రేపు మరుసటి రోజు సమావేశానికి సిద్ధంగా ఉండాలి, ఎందుకంటే ఈ యుద్ధం ఉన్నంత కాలం, మరణం మరియు బాధల సంఖ్య పెరుగుతూనే ఉంటుందని ఇలా ....ఉక్రెయిన్పై రష్యా యుద్ధం కొనసాగే ప్రతి రోజు సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇంకా రష్యా రక్తపాత యుద్ధం ముగిసిన తర్వాత, ఐరోపాలో ఇకపై మానవ బాధలు ఉండవు, పౌర మరణాలు ఉండవు మరియు ఈ అంశంపై తదుపరి భద్రతా మండలి సమావేశాలకు ఎటువంటి కారణం ఉండదని అతను చెప్పాడు. పోరాటం మరియు రక్తపాతం ఆగిపోవాలి, యుద్ధం ముగియాలి.

- జనక మోహన రావు దుంగ, శ్రీకాకుళం 8247045230



## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో జరిగిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతోనే అభయ హస్తం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ అనంతుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు బొడ్డు సాయి, అనంతుల మల్లయ్య, ఎల్గూరి రవి, నర్సింగ్ మహేష్, రాచకొండ నవీన్, అనంతుల నాగరాజు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీ పథకాలు ఖచ్చితంగా అమలు
### ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ, జనవరి 5(జనంసాక్షి):**
శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు శ్రీకారం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండా, దామరచర్ల మండలంలోని కేషవపురం, వాచ్యతండా గ్రామాల్లో లో పాల్గొని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందని ప్రజలు అందరూ సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త కరోనా కేసులు కూడా వస్తుండడంతో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు. దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట కొనరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎవరు నిరుత్సాహ పడకూడదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 10 సవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదన్నారు. అప్లికేషన్ తో పాటు ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చన్నారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ లు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల ఎంపిడిఓలు, తహశీల్దార్లు గార్లపాటి జ్యోతిలక్ష్మి, కృష్ణమూర్తి, ఎన్. హరిబాబు, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎఇ ఆదినారాయణ, ఎంపిపి ది.నందిని రవితేజ, అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు
# ఈ రెండు రోజులే కీలకం
### ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ, జనవరి 5(జనంసాక్షి)
ప్రజాపాలనకు ఇంకా రెండురోజులే కీలకమని అర్హులందరికీ దరఖాస్తు ఫారాలు అందించే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం ఉదయం మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జనవరి 5, 6న నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ చివరి రెండు రోజుల ప్రజాపాలన కార్యక్రమం చాలా కీలకమని, కౌంటర్స్ సంఖ్య పెంచైనా సరే ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్స్ తీసుకునేలా అధికారులు అంతా బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు ఫార్మ్స్ అందక చాలా మంది జిరాక్స్ లు తీసుకుంటున్నారని ప్రతి ఒక్కరికి ఫార్మ్స్ అందజేయాలన్నారు. జనవరి 6 వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామనే విషయాన్ని ప్రతిఒక్కరికీ తెలియజేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ బి.చెన్నయ్య, మిర్యాలగూడ, మాడ్గులపల్లి, దామరచర్ల, అడివిదేవులపల్లి, వేములపల్లి తహసిల్దార్లు ఎన్.హరిబాబు, ఎండి . జమీరుద్దీన్, సురేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జితేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, మసూద్ షరీఫ్, జానయ్య, మునిసిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రతి ఒకరికి సంక్షేమం

**ఈరోజు జిల్లాలోని 70 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం అర్బ్, జనవరి 5(జనంసాక్షి):**
ప్రజాపాలన ఎనిమిదవ రోజు (06-01-2024) శుక్రవారం జిల్లాలోని 21 మండలాలు, 4 మున్సిపాలిటీల పరిధిలోని 70 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/ గ్రామ/ మున్సిపాలిటీ లలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు కల్లూరు మండలం గోకవరం, కల్లూరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా, కాచిరాజుగూడెం, కొణిజర్ల మండలం తణికెళ్ల, కూసుమంచి మండలం కోక్యాతండా, జుజ్జులరావుపేట, మధిర మండలం నిధానపురం, మధిర మున్సిపాలిటీ 11వ వార్డు, నేలకొండపల్లి మండలం అజయ్‌తండా, నేలకొండపల్లి, పెనుబల్లి మండలం లింగగూడెం, గంగదేవి పాడు రఘునాథపాలెం మండలం పాపటపల్లి, వేపకుంట్ల, సత్తుపల్లి మున్సిపాలిటీ 21 వ వార్డు, 22 వ వార్డు, సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం, సింగరేణి మండలం పేరుపల్లి, మోట్లగూడెం, తల్లాడ మండలం తెలగారం, గొల్లగూడెం, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు, బీరోలు, వైరా మున్సిపాలిటీ 19 వ వార్డు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం, మీనవోలు గ్రామాల్లో, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కల్లూరు మండలం రఘునాథగూడెం, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, ముత్తగూడెం, కూసుమంచి మండలం లోక్యాతండా, మల్లాయిగూడెం, మధిర మండలం దెందుకూరు, సిరిపురం, మధిర మున్సిపాలిటీ 7 వ వార్డు, నేలకొండపల్లి మండలం బైరవునిపాలెం, రాజారాంపేట, పెనుబల్లి మండలం ఏరుగట్ల, తాళ్ళపెంట, రఘునాథపాలెం మండలం పుటానితండా, రాజబ్‌అలీనగర్, సత్తుపల్లి మున్సిపాలిటీ 23 వ వార్డు, సత్తుపల్లి మండలం బేతుపల్లి, సింగరేణి మండలం విశ్వనాథపల్లి, రేలకాయలపల్లి, తల్లాడ మండలం గోపాలపేట, తిరుమలాయపాలెం మండలం బచ్చోడుతండా, బీరోలు, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు, 16 వ వార్డు, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు, వేంసూరు మండలం పల్లెవాడ గ్రామాల్లో, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 4 వ డివిజన్ రాజీవ్‌నగర్‌గుట్ట, పాండురంగాపురం, 12 వ డివిజన్ నేతాజినగర్, పోలీసు హౌజింగ్ కాలనీ, 30 వ డివిజన్ పంపింగ్ వెల్‌రోడ్, 31 వ డివిజన్ జహీర్‌పుర, 45 వ డివిజన్ మామిళ్లగూడెం, 50 డివిజన్ బురహాన్‌పురం/మామిళ్ళగూడెం, 60 వ డివిజన్ రామన్నపేట, మధ్యాహ్నం 4 వ డివిజన్ రాజీవ్‌నగర్‌గుట్ట, పాండురంగాపురం, 12వ డివిజన్ నేతాజీనగర్, పోలీసు హౌసింగ్‌కాలనీ, 30 వ డివిజన్ పంపింగ్‌వెల్‌రోడ్, 31 వ డివిజన్ జహీర్‌పుర, 45 వ డివిజన్ మామిళ్ళగూడెం, 50 వ డివిజన్ బురహాన్‌పురం/మామిళ్ళగూడెం, 60 వ డివిజన్ రామన్నపేట ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రజాపాలన దరఖాస్తులను పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :**
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం



చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువు ఉన్నప్పటికీ, మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయి లో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తు దారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ సూచించిన కేంద్రాలు, ఎంపిడివో, తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయాలు తదితర దగ్గర మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం చేసినట్లు, ప్రక్రియను వారి సమక్షంలో చేపట్టాలని, సందేహాలుంటే వారితో నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో ఉన్న వివరాలు నమోదు చేయాలని, యూజర్ ఐడి, లాగిన్ లు గోప్యంగా ఉంచాలని, ఇతరు లకు ఇవ్వవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యా చందన, డిపిఓ హరికిషన్, ఇడిఎం దుర్గా ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలకు మహిళల క్యూ

**ఈ కేవైసీ కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద పడిగాపులు**



**హైదరాబాదు జనవరి 5 (జనంసాక్షి):**
వంట గ్యాస్ ఈ కేవైసీ కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు. ఏజెన్సీల కార్యాలయం, దుకాణాల ముందు ఉదయం నుంచే వరుసలో వేచి ఉంటున్నారు. ప్రభుత్వ పథకంలో భాగంగా రూ.500 లకే గ్యాస్ రావాలన్నా ఈ కేవైసీ తప్పనిసరి కావడంతో వినియోగదారులు పెద్ద ఎత్తున తరలుతున్నారు. కేవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కొక్కరు పదిపదిహేను నిమిషాలు ఎదురుచూస్తూ ఇబ్బంది పడుతున్నారు.

జనాల ఇబ్బంది దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ కేవైసీ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. గ్యాస్ డెలివరీ సమయంలో కేవైసీ పూర్తిచేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నారు. మీ సేవ కేంద్రాల్లోనూ అవిధంగా చేస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలిక అదనపు సిబ్బందిని నియమించుకొని ప్రక్రియ వేగవంతం చేయాలి. దీని ద్వారా సమయం ఆదా అవుతుంది. కేవైసీ త్వరగా పూర్తయి జనాలకు ఉపశమనం కలుగుతుంది.

తెలంగాణలో గ్యాస్ ఏజెన్సీలకు జనం పోటెత్తుతున్నారు. ఈ కేవైసీ కోసం మహిళలు... గ్యాస్ ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. అయితే వీళ్లంతా కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కోసమా, లేక కేంద్రం ఇచ్చే ఉజ్వల స్కీమ్‌లో భాగంగా ఏజెన్సీలకు పోటెత్తుతు న్నారా అనేదానిపై కన్ఫ్యూజన్ నెలకొంది. ఓవైపు గ్యాస్ ఏజెన్సీల ముందు చాంతాడంత క్యూలు..మరోవైపు ఆధార్ సెంటర్లలో ఈ-కేవైసీ కోసం హడావుడి. అయితే ఉజ్వల పథకంలో భాగంగా ఈ హల్చల్ జరుగుతోందా లేక కాంగ్రెస్ గ్యారంటీల్లో ఒకటైన మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ కోసం జనం పడుతున్న తిప్పలివి. తెలంగాణలో గ్యాస్ ఏజెన్సీలకు జనం పోటెత్తుతున్నారు. ఇ ఐజఅ కోసం మహిళలు?గ్యాస్ ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. అయితే వీళ్లంతా కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కోసమా, లేక కేంద్రం ఇచ్చే ఉజ్వల స్కీమ్‌లో భాగంగా ఏజెన్సీలకు పోటెత్తుతున్నారా అనేదానిపై కన్ఫ్యూజన్ నెలకొంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఇండియన్ గ్యాస్ కంపెనీ ఏజెన్సీలో ఈ కేవైసీ కోసం మహిళలు బారులు తీరారు. ప్రధాన మంత్రి ఉజ్వల్ గ్యాస్ సిలెండర్ కలిగిన ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని చెప్పడంతో వాళ్లంతా ఇలా బారులు తీరారు. మరోవైపు ఆధార్ అప్‌డేట్ కోసం నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా జనం నానా తిప్పలు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో 8 ఆధార్ కేంద్రాలు ఉండగా..వీటిలో ఏడు పనిచేయడం లేదు. మరోవైపు వరంగల్‌లో కూడా ఇవే సీన్లు కనిపిస్తున్నాయి. దీంతో ఆధార్ కష్టాలతో జనం అల్లాడిపోతున్నారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఈ-కేవైసీ అప్‌డేట్ కోసం ఆపసోపాలు పడుతున్నారు. మరోవైపు సచివాలయంలో మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు వంట గ్యాస్ సిలెండర్ ఇచ్చే అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి?అధికారులతో చర్చించారు. పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. అయితే గ్యాస్ ఏజెన్సీలకు పోటెత్తుతున్న మహిళలు..ఉజ్వల స్కీమ్‌లో భాగంగా తమ ఈ-కేవైసీని అప్‌డేట్ చేస్తున్నారు. అయితే కొందరు అవగాహనా లోపంతో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకానికి కూడా ఈ-కేవైసీపీ ఇవ్వాలని భావించడంతో వాళ్లు కూడా దానికోసం అప్లయ్ చేస్తున్నారని సమాచారం.



## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

**అనంతగిరి జనంసాక్షి:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ఆరు గ్యారంటీల పథకాన్ని శుక్రవారం త్రిపురవరం గ్రామంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. దరఖాస్తులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు ఉచితంగా అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ ప్రజాపాలనలో ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందే వరకు పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అధికారులు,నాయకులు పనిచేయాలని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని తెలిపారు. అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తులు తీసుకొని పూర్తి సమగ్ర సమాచారంతో పూరించి గ్రామ కార్యదర్శికి దరఖాస్తు ఫారం ను అందించి రసీదు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, ఎమండల స్పెషల్ ఆఫీసర్ రాంప్రసాద్,ఎంపీడీవో విజయ,ఉప సర్పంచ్ అనంతరెడ్డి,వార్డు సభ్యులు,శ్రీనివాస్ రెడ్డి,మందడి రంగారెడ్డి,గుర్రం వెంకటరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు,ఆయా శాఖల అధికారులు, కార్యదర్శి, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ఆర్ డి ఆర్"

అభయా హస్తం దరఖాస్తు రసీదులు అందజేస్తున్న ఆర్ డి ఆర్



**పెన్ పహాడ్, జనవరి 05 (జనంసాక్షి) :**
పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు పరిశీలించి మాట్లాడారు ఆరు గ్యారెంటీ పథకాల కోసం పేదలు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు, పార్టీలకతీతంగా పథకాలు చేరవేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటితోపాటు మాచారం గాజుల మల్కాపురం మోర్సకుంట గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీ ఓ నరేష్ ,ఏపిఎం అజయ్, ఏవో కృష్ణ సందీప్, ఏపీఓ రవి, ఆర్ ఐ స్వప్న, ఆయా గ్రామాల సర్పంచులు రాయిరాల శోభ రాణి, బొల్లక సైదమ్మ బొబ్బయ్య,బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ రావు ఆయా గ్రామాల స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ప్రాంత చిరునామా చూపి ఉచిత ప్రయాణం చేయవచ్చు
### ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్గొండ బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి):**
మహాలక్ష్మి పథకం ద్వారా అర్.టి.సి. బస్సులలో బాలికల, మహిళలు, ట్రాన్స్ జెండర్ లుఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డ్ కూడా చూపించి ప్రయాణం చేయ వచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆధార్ కార్డ్ తో పాటు,డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నివాస అడ్రస్ తో జారీ చేసిన గుర్తింపు కార్డ్ లు దివ్యానీగు లు,సీనియర్ శ్రీసిటిజన్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపుకార్డులను చూపించిఏదైనా ఒరిజినల్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) బస్సులలో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని వయసుల బాలికలు, మహిళలు,ట్రాన్స్ జెండర్స్ కుఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ జీ.వో. ఎంఎస్. నెంబర్ 47ను జారీ చేసిందని ఆయన తెలిపారు.. అట్టి ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ఆర్డినరీ (పల్లె వెలుగు, మినీ పల్లె వెలుగు), డిస్ట్రిక్ట్ ఎక్స్ప్రెస్, బస్సులలో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ విధిగా గుర్తింపు కార్డులైన ఆధార్, ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ జారీ చేసిన ఐడి కార్డు, డిజేబుల్, సీనియర్ సిటిజన్స్ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డ్ లు ఒరిజినల్ చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందాలని ప్రజలకు ఆయన ఈ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

## రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలి
### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కమార్



**ఖమ్మంటౌన్, జనవరి 5 (జనంసాక్షి):**
రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న ఖమ్మం పార్లమెంట్ సమాయత్త సమావేశంలో ప్రతి నియోజకవర్గం నుండి 100 మంది ముఖ్యులతో హైదరాబాద్ లో జరిగే సమావేశంలో తప్పక హాజరు కావాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు..పార్లమెంట్ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి పూర్తి స్థాయిలో సమయత్తమవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ముఖ్య నేతలతో సమాయత్త సమావేశం నిర్వహించనున్నారని అన్నారు. ప్రజా స్వామ్యంలో ఎలాంటి పార్టీలైనా గెలుపు ఓటములు చవిచూస్తూనే ఉంటాయి. ఇది ప్రజా స్వామ్యంలో సాధారణమైన విషయం. ప్రజా స్వామ్య ప్రక్రియ లో ఎన్నికలు ఒక భాగం మాత్రమే.. ప్రజల తీర్పును గౌరవించ వలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఆ విధంగానే స్వీకరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం మేరకు పని చేయాలని అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన జరుగనున్న సమావేశంలో తప్పక పాల్గొనాలి అని అన్నారు. వేదిక మీద ఉన్న వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, చైర్మన్ కురాకుల నాగభూషణం, కృష్ణ, భీరెడ్డి నాగ చంద్ర రెడ్డి, మద్దినేని వెంకట రమణ, తాళ్లూరి జీవన్ కుమార్, వైస్ ఎంపిపి గుత్తా రవి, నున్నా మాధవ రావు, తాజ్‌ఉద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఇస్సాక్, షౌకత్ అలీ, మండల అధ్యక్షుడు వీరు నాయక్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి గుదిబండగా మారిన ఎన్నికల హామీలు

**అమలుకు సాధ్యం కాని మేనిఫెస్టో అని ఆనాడే చెప్పాం**

**ఆ హామీలను ప్రజలకు చెప్పే బాధ్యత ప్రతిపక్షంగా తమపై ఉంది**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే బీఆర్ఎస్ పార్టీనీ రద్దు చేయమనడం కాంగ్రెస్ పార్టీకి సబబు కాదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తే తమని ప్రశ్నించేవారు ఉండరనేదే వారి ఉద్దేశంలా ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనపై ప్రజల్లో చర్చ మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. పథకాల అమలుకు ప్రభుత్వంగా సమయం తీసుకుంటే తప్పులేదు కానీ,ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయాలని చూస్తే సాధ్యం కాదన్నారు. తెలిసి తెలియక ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీకి గుదిబండలా మారాయని అన్నారు. ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ పార్టీది అమలుకు సాధ్యం కానీ మేనిఫెస్టో అని చెప్పామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పే బాధ్యత ప్రతిపక్షంగా తమపై ఉందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు పోయిందని ప్రజలు చర్చుకుంటున్నారని అన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న కాంగ్రెస్ ఆ హామీని అటకెక్కించిందని, ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. పైగా బిల్లు చెల్లించకపోతే వచ్చేనెల రెట్టింపు అవుతుందన్న రీతిలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలన్ని అమలు చేసే వరకు ప్రజల తరపున పోరాడుతామన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జనవరి 2024



## ఇంటింటికీ చేరిన శ్రీరామ అక్షింతలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
శ్రీరాముని అక్షింతలు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని15వ వార్డులో ఇంటింటికీ శ్రీ రామ అక్షింతలు పంపిణీ చేశారు. చేరుకున్నాయి.మహిళలు మంగళ హారతులతో తరలి వచ్చి అక్షింతలు స్వీకరించారు. అయోధ్యలో శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట రోజు జనవరి 22న ప్రతి ఇంటిలో 5దీపాలు వెలిగించాలనీ శ్రీరామ జయరామ జయజయ రామ నామస్మరణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ గౌడ్, బండి శివరాం రెడ్డి,నక్క సత్యనారాయణ, ఉమాపతి, ఆర్ ఎస్ ఎస్, వి ఎచ్ పి, బిజెపి, భజరంగ్ దళ్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకే

# ప్రతి గ్రామంలో 'వికసితభారత్' కార్యక్రమం

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేసేందుకు దేశంలో ఉన్న ప్రతి గ్రామంలో వికసిత భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా క్షేమంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏళ్లుగా 18 గంటల పాటు పనిచేస్తున్నారని అన్నారు. మహిళలకు 11 కోట్లతో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు , 2. 33 కోట్ల ఆవాస్ యోజన ఇల్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ మాత్రం డబుల్ బెడ్ రూమ్ ఇండ పేరుతో ప్రజలను మోసం చేశారని,



కేంద్రం వివిధ పథకాల కింద రాష్ట్రానికి ఇచ్చే నిధులను కెసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టుకు దారి మళ్లించాలని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి బిజెపి ప్రభుత్వమే రాబోతుందన్నారు. రాష్ట్రంలో, 17కు 17 స్థానాలు బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని జితేందర్ రెడ్డి జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆచరణకు సాధ్యం కానీ ఆరు గ్యారెంటీ పథకాలు ఇస్తామని హామీలను ఇచ్చిందని, అది నమ్మి ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపించారాన్నరు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందని ఆయన ఆరోపించారు. 60 ఏళ్లలో అధికారంలో ఉన్నపుడు ఏం చేయలేని కాంగ్రెస్ ఇప్పుడు ఏం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 7 లక్షల కోట్లు అప్పులపలు చేసిందని, కెసిఆర్ ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎస్‌ను అధిగమించి అప్పులు చేసిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పులు కూడా పుట్టమన్నారు. దేశంలో రామ రాజ్య స్థాపనే ధ్యేయంగా అయోధ్య రామ మందిర నిర్మాణం, శ్రీరామచంద్రుని విగ్రహ ప్రణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో ఈ మహా ఉత్సవాన్ని ఈ నెల 22 వ తేదీన ఎంతో ఘనంగా దేశ ప్రజలంతా జరుపుకోవాలని ఆయన కోరారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలో 65 మందికి మాత్రమే ఆహ్వానం వచ్చిందని, ఆహ్వానంలో తన పేరు ఉండడం తన స్వయంగా శ్రీరామచంద్రుని సన్నిధిలో పూజా కార్యక్రమంలో పాల్గొనడం తన జన్మ ధన్యంగా భావిస్తున్నాను అన్నారు. పాలమూరు ఎంపీ టికెట్ విషయంలో అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తా.. పాలమూరు ఎంపీ టికెట్ అధిష్టాన వర్గం తనకు కేటాయిస్తే పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు . ఎంపీ టికెట్ల విషయంలో పార్టీ అధిష్టానం నిర్ణయం ఉంటుందని, పార్టీ నిర్ణయానికి నేను కట్టుబడి ఉన్నానని, అధిష్టాన వర్గం నిర్ణయాన్ని శిరసావహిస్తానన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు , జిల్లా ఉపాధ్యక్షులు పి సత్యం, కృష్ణ వర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఎస్ పాండురంగారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ , జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చు గట్ల అంజయ్య, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, వేణు, కే సతీష్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలు పెంచాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రభుత్వం ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం చేయాలనడంతో ప్రజలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతు అవస్థలు పడుతున్నరని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజాపాలనలో గ్యారెంటీల లబ్ది పొందేందుకు ఆధార్ కార్డు లింక్,రేషన్ కార్డు తప్పని సరి చేయడంతో ప్రజలు ఆధార్ సెంటర్ల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తున్నరని అన్నారు.పట్టణంలో కేవలం నాలుగు కేంద్రాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. దాంతో పట్టణ ప్రజలు, మండల వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారునీ అన్నారు. ప్రజాపాలన కేవలం ఒక్క రోజే ఉండడంతో తమకు ఆరు గ్యారెంటీలు అందుతాయో లేదోనని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో ఆధార్ కేంద్రాలు పెంచాలనీ కోరారు.



## నేడు కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ జనవరి 5 జనం సాక్షి**
మండల కేంద్రంలోనీ లక్ష్మీ గార్డెన్‌లో నేడు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు అవుతున్నారని ఆయన అన్నారు. మండలం లోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఎన్ ఎస్‌యూఐ, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, సోషల్ మీడియా, పార్టీ కార్యకర్తలు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయగలరని పార్టీ మండల అధ్యక్షులు కోరారు.




## పేదలందరికీ 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు

**నర్సాపూర్ జనవరి 5 (జనం సాక్షి) :**
నర్సాపూర్ మండలంలోమాదాపూర్, మూసాపేట్, మొహమ్మదాబాద్, యెల్లారెడ్డిగూడ తాండ కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో నిర్వహించిన అరులైన నిరుపేదలందరికీ ప్రజాపాలన పథకం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. అనంతరం తునికి నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం 6గ్యారంటీల పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు లబ్దిదారుల వివరాలను గ్రామసభల ద్వారా దరఖాస్తు రూపంలో స్వీకరించి లబ్ది చేకూర్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్, నాయక్, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, తునికి ఎంపీటీసీ పాషా, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, హరీశ్, కౌడిపల్లి యుత్ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్త్వులు అమలు చేయాలి

### బికేఎస్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణ సముదాయంలో షాపుల కేటాయింపులో అధికారులు హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ బి కే ఎస్ నాయకులు మార్కెట్ కార్యదర్శికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నారాయణపేట ఏరియా ఆసుపత్రి ఎదురుగా రైతు బజార్ కి సంబంధించినటువంటి నూతనంగా దుకాణాల సముదాయం ఓపెన్ టెండర్ వెయ్యకుండా ఇతరులకు ఇచ్చినందుకుగాను కొంతమంది రైతులుహైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. హైకోర్టు స్టేటస్కో స్టేటస్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు.మరల ఆర్డర్ ను సర్దుబాటు చేసి మళ్లీ ఆర్డర్ మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 42 దుకాణాల సముదాయంలో 21



దుఖ్నాలు ఓపెన్ టెండర్ చేయమని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వెంటనే హైకోర్టు ఆదేశాలను గౌరవించి టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బికే ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ రంగారెడ్డి, జిల్లా కార్యదర్శిఅనంత రెడ్డి, ప్రభు మిస్కిన్, నారాయణపేట పట్టణ ఉప అధ్యక్షులుగొడుగు లక్ష్మీనారాయణ, బుగ్గప్ప రైతులు పాల్గొన్నారు.



## జిల్లా నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్ జనవరి 5(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్ బదిలీలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బదిలీపై వెళ్లారు. నూతన కలెక్టర్‌గా బిఎం సంతోష్ టీఎస్‌పిఎస్‌సి నుండి బదిలీపై జిల్లాకు వచ్చారు. శుక్రవారం అలంపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ యాదవ్, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, జింకలపల్లె సర్పంచ్ ఈదన్న, కొండేరు సోమనాద్రి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభయహస్తం దరఖాస్తులను డిజిటలైజేషన్ పకడ్బందీగా చేయాలి




### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో జనవరి05( జనంసాక్షి)**
ప్రజల నుండి స్వీకరించిన అభయహస్తం దరఖాస్తు ఫారాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీల అమలుకు గాను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా డిసెంబర్, 28 నుండి జనవరి 6వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుంది. ఈ అభయహస్తం దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్ లో డిజిటలైజేషన్ చేసేందుకు వనపర్తి జిల్లాలో దాదాపు 500 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి శుక్రవారం ఉదయం ఐ డి. ఓ.సి ప్రజావాణి హాల్లో మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు స్పష్టమైన అవగాహన, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్ లో ఏవిధంగా నమోదు చేయాలి, నమోదు చేసేటప్పుడు ఎటువంటి సాంకేతిక సమస్యలు వస్తాయి అనే విషయాలు ఒకటికి రెండుసార్లు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. అణువంత అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవాలి తప్ప ఎట్టి పరిస్థితిలో తప్పులు చేయవద్దని తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ శంకర్ ఫారాలను ఏవిధంగా డిజిటలైజేశన్ చేయాలో ఎల్. ఈ డి. ప్రొజెక్టర్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, జిల్లా అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు శంకర్, విజయ్ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ జనవరి 5 (జనం సాక్షి)**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. అనంతరం తపస్ 2024 క్యాలండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడుల పటిష్టత



కోసం కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర నాయకులు నాయకులు గుంపు బాలరాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి, నరసింహ 317 జీవో గురించి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, నరసింహ, రాకేష్, రామ్మోహన్ జిల్లా నాయకులు నాగార్జున, ప్రహల్లధ్, యు.వెంకట్ రాములు, నర్సిరెడ్డి, దత్తు రావు, డి.రవీందర్ రెడ్డి, జగదీష్, గోపాల్, శ్రీనివాస్ రావు, శిరీష, శ్వేత, రమామహేశ్వరి, వనిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో విద్యార్థుల ముచ్చట

**వనపర్తి బ్యూరో జనవరి05 (జనంసాక్షి)**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్న క్రమములో స్కూల్ కు వెళుతున్న విద్యార్థినిలు నమస్కారం చేసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి క్షేమ సమాచారం తెలుసుకొని మధ్యాహ్న భోజనం ఎలా వుంది బాగా చదువుకుంటున్నారా,అని కుశల ప్రశ్నలు అడిగారు.కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అన్నారు. ఆప్యాయంగా పలకరించిన నిరంజన్ రెడ్డికి విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి

### కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
బాల్యవివాహాలు అరికట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నీవరించాలి తెలిపారు.ఫోక్సో క్రింద ఎన్ని కేసులు నమోదయాలని అడిగారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు కేసులు దృష్టికి వస్తే నమోదు చేయాలన్నారు. జనవరి నుండి డిసెంబర్ వరకు 101 కేసులు నమోదు కాగా రీ కౌన్సిలింగ్ 90, డి ఐ ఆర్ 4, ప్రాసెస్ లో ఏడు ఉన్నాయని తెలిపారు. పోలీసులు సహకరిస్తున్నారా లేదా అని అడిగారు. వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.ఏవైనా కేసులు ఉంటే నోటీసులు ఇచ్చి కేసు ఎఫ్ఐఆర్ చేయాల న్నారు. చైల్డ్ హెూమ్ లో 60 మంది విద్యార్థులు ఉన్నారని ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగారు.సఖి వారు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కేసులు ఉంటే ఫాలో చేయాలని ఆదేశించారు. డొమెస్టిక్



వయోలెన్స్ కేసులు ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ వేణుగోపాల్ షీ టీం ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు లేని ఊరు ఉండొద్దు..!

### ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి.

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట నియోజకవర్గంలో రోడ్డు లేని ఊరు అంటూ ఉండ కూడదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో శుక్రవారం ఆమె పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రహదారి సౌకర్యం లేని గ్రామాలు, గిరిజన తండాల జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఇప్పటివరకు జరిగిన పనులు, జరుగుతున్న పనుల వివరాలను సిద్ధం చేయాలన్నారు. టెండర్లు పూర్తయినా ఇంకా పనులు ప్రారంభించని వాటిని రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాలని సూచించారు. కోయిల కొండ మండలంలో సాగుతున్న రోడ్ల పనుల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు.దామర గిద్ద మండలంలోని నర్సపూర్ నుంచి ఉలిగుండం కి వెళ్ళే రహదారి పరిస్థితి దారుణంగా ఉందని, ఆ రహదారికి సంబంధించి టెండర్లు పూర్తి అయితే వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు. నియోజకవర్గంలో శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్స్ పొందిన రోడ్ల టెండర్ల జాబితా తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. పదేళ్ల నుంచి ఏం జరిగిందో పక్కన పెట్టీ ఇక నుంచి జరిగే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు. కోయిలకొండ మండలంలో ప్రారంభం కాని రోడ్ల పనులన్నీ రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం ఉండాలని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు కొడంగల్ ,నారాయణపేట రెండు కళ్ళు అని చెప్పారని, అది గుర్తు పెట్టుకుని అధికారులు నియోజక వర్గంలో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాల న్నారు. నిధులు తెచ్చే బాధ్యత నాది.పనులు చేయించే కర్తవ్యం మీది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికార్లకు సూచించారు. రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి ప్రగతి పనులను పరుగెత్తి ంచాలన్నారు. పదేళ్లు ఏం జరిగిందో తనకు అవసరం లేదని, ఇప్పుడు మాత్రం అధికారులకు పని రెట్టింపు అవుతుందని చెప్పారు.20 సంవ త్సరాల భవిష్యత్తు కార్యచరణతో ముందుకు సాగాలన్నారు. నారాయణపేట మండలంలోని తిర్మన్ దేవునిపల్లి గుడి వరకు రహదారిని ఏర్పాటు చేయాలన్నారు. మరికల్, పల్లె గడ్డ , మాధ్వార్‌లో పూర్తి అయిన పంచాయతీల భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. అలాగే దామర గిద్ద మండలంలో మూడు గ్రామపంచాయతీ బిల్డింగుల శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 28 వరకు నియోజ కవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అవసరమైన రోడ్ల నిర్మాణాల పనుల ప్రతిపా దనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పి అర్ ఈ ఈ హిర్యా, డిప్యూటీ ఈ ఈ, లు నరేందర్, బాబురావు, కోయిలకొండ డిప్యూటీ ఈ ఈ సురేందర్ రెడ్డి, అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు.



# కామన్ మ్యాన్.. ఈ మినిస్టర్..

## ఓ సామాన్య పౌర్ణమి లాగనే ఈ మినిస్టర్ పొన్నం
## ముల్కనూర్‌లో ప్రజలతో మంత్రి పొన్నం వాకింగ్





**భీమదేవరపల్లి జనవరి 05 (జనంసాక్షి) :** మంత్రులు అంటే భారీ కాన్వాయ్ కుయ్ కుయ్ మంటూ పెట్రోలింగ్ వెహికల్స్.. గన్ మెన్ ల హడావుడి లీడర్ల ఆర్భాటం ఇవన్నీ ఉంటాయి కానీ ఆయన దగ్గర ఇవేమీ కనిపించవు నూతన ప్రభుత్వం లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎంపికై మంత్రిగా బాధ్యతలు చేపట్టారు అయినా ఎక్కడ హంగు ఆర్భాటాలు చేయడం లేదు ఎప్పుడు నియోజవర్గానికి వచ్చిన ఓ సామాన్య పౌరుని లాగానే వివరిస్తున్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లో ఉదయాన్నే ప్రజలతో వాకింగ్ చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఈ భాగంగా మోడల్ స్కూల్ హాస్టల్ సందర్శించి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు హాస్టల్ సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేవా అని దానిపై మంత్రి పోన్నం కు వినతిపత్రం అందించారు. ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఓ సామాన్య పౌరుని లాగానే బస్టాండ్ లోని ఓ టిఫిన్ సెంటర్ లో కార్యకర్తలు నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి వొడితల ప్రవన్ లతో కలిసి టిఫిన్ చేశాడు ఈ పదవులు ఈ అధికారం ఇచ్చింది ప్రజలే వాళ్లలో ఒకడిగా ఉంటా అంటున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ సాధారణ గౌడ సామాజిక వర్గం కుటుంబం నుంచి వచ్చిన పొన్నం మొదటి నుంచి ఇదే విధంగా ప్రజలతో మమైకమై ఒక ఉంటారు. కరీంనగర్ లో ఆయన రాజకీయ ప్రస్థానం స్టూడెంట్ లీడర్ గా ప్రారంభమైంది అ తర్వాత వైయస్సార్ ప్రభుత్వంలో మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి కరీంనగర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు కరీంనగర్ లో సామాన్యు లు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో రైలు సేవలు.. పాస్ పోర్టు కేంద్రం శాతవాహన విశ్వవిద్యాలయం లోకల్ బస్సులు ఇలా ఎన్నో సర్వీసులను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. తెలంగాణ బిల్లు పార్ల మెంట్ లో తెలంగాణ బిల్లు కోసం లొల్లి పెట్టి పార్లమెంటును గడగడ లాడించిన చరిత్ర పొన్నం ప్రభాకర్ ఉంది. తెలంగాణ రాష్ట్రం తెచ్చిన నేతగా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి సునాయసంగా గెలిచాడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సక్సెస్ ఫుల్ గా ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ సామాన్యుడిలా. ముందుకు కదులుతున్నాడు..

# ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రజా పాలన

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- తూర్పు నియోజకవర్గంలోని 12,19,34,36,40 వ డివిజన్లలో ప్రజా ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి



**వరంగల్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం జిడబ్ల్యు ఎం సి కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని12 వ డివిజన్ దేశాయిపేట లోని షాది ఖానా లో, 19వ డివిజన్ వివర్స్ సెక్షన్ కాలనీ, కాశీబుగ్గలో, 36వ డివిజన్ చింతల్ లోని జమాతే ఇస్లామీ హింద్ భవనంలో, 34 వ శివనగర్ భూపేష్ నగర్, 40 వ డివిజన్ ఉరుసు చమన్ , శివనగర్ ప్రాంతాలలో నిర్వహించబడుతున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను మంత్రి సురేఖ సందర్శించి, అధికారులు, సిబ్బంది స్వీకరిస్తున్న దరకాస్తులను తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదని, ఇప్పటివరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో దాదాపు 90% దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. క్రమ పద్ధతిలో ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తులు అందుతున్నాయని, ప్రభుత్వ అధికారులు తోడ్పడు అభినందనీయ మని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు పాలకుల లాగా కాకుండా సేవకులు వలే పని చేస్తున్నామని అన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నిరుపేదలకు మధ్యతరగతి వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రగతి భవన్లో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమం మన జిల్లాలో పగడ్బందీగా కొనసాగుతుందన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి కృష్ణా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఇతనాల్ ఫ్యాక్టరీ పై రైతులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ బ్యూరో, జనవరి 05,జనంసాక్షి:** శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో సంబంధిత అధికారులు, దిలావర్పూర్ మండల గ్రామస్తులతో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలసి ఇదనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబందించి కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మేసర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా లోని దిలావర్పూర్ మండలం గుండం పల్లి లో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం పై గ్రామస్తులు తమ సమస్యలను, సందేహాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి సానుకూలంగా స్పందిస్తూ నిర్మాణం పై ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని, చట్టాన్ని అతిక్రమించి ఎలాంటి సంఘటనలకు పాల్పడవద్దని ఆన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దిలవర్పూర్ మండల గ్రామస్థులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా సమాచారాన్ని నమోదు చేయాలి

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే



**వరంగల్ బ్యూరో, జనవరి 05 (జనంసాక్షి):** ప్రజా పాలన కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత సమాచారాన్ని ఏలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అశ్విని తానాజీ వాఖడే అన్నారు. శనివారం డి ఆర్ డి ఓ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా పాలన సమాచారం నమోదు చేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వ హించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన సమాచారం ఆధారంగానే ప్రభుత్వం వివిధ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయనుందని ప్రజలు ఇచ్చిన వాస్తవ సమాచారాన్ని ఖచ్చితం గా నమోదు చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జడ్ పి. సిఈఓ. రామ్ రెడ్డి,డి ఆర్ డి ఓ సంపత్ రావు,వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ జోనా , డి సి ఓ సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసిన నలమాస రమేష్



**పాలకుర్తి జనవరి 05 (జనంసాక్షి):** రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ ను శుక్రవారం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు ముందుండాలని సూచించారు.



# నమ్మకాన్ని నిలబెట్టేలా నమోదులుండాలి

## ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..



**ములుగు ప్రతినిధి, జనవరి 05 (జనంసాక్షి):** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపోందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువులోగా మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసిల్దార్ కు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించ డానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 93 వేల దరఖాస్తులు వచ్చాయని కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఒక లక్ష 30వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్స్ దరఖాస్తు దారుని వివరాలను ఆన్లైన్లో ఎంటర్ చేసిన అనంతరం దరఖాస్తుదారుల ఫారాలను తిరిగి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పాలని సూచించారు. దరఖాస్తు విషయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుగా నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లు హాజరయ్యారు వీరికి ఆన్లైన్ విధానంలో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో ములుగు జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్ పూర్తి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు డిఆర్డిఓ పిడి నాగ పద్మజ, జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి,తహసిల్దార్ విజయ భాస్కర్, వివిధ మండలాల డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**గుడిహత్నూర్. జనవరి 5 (జనంసాక్షి):** యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద మాన్కపూర్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కుమ్రం భీం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విచ్చేసి టాస్ వేసి బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మేనేజ్మెంట్ సభ్యులు శాలువాతో సన్మానించారు. మాట్లాడుతు క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుంది క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి టోర్నమెంట్ లు దోహద పడతాయని అన్నారు యువకులు క్రీడల్లో రాణిస్తూనే సమాజాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల గౌడ్, శైలేందర్ ,మాధవ్, సిద్ధార్థ, గౌస్ ప్రతాప్ సలీం ఖాన్ ప్రజాప్రతి నిధులు,బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

## కలెక్టర్ ప్రావిణ్య

**నల్లబెల్లి జనవరి 05 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నందిగామ, నారక్కపేట, కన్నారావుపేట గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు జరిగాయి. నందిగామ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ అభయ హస్తం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,ఎం పి ఓ కూచన ప్రకాష్, సర్పంచులు నాగులగని సలేంద్ర నాగేశ్వరరావు, తంగెళ్ల నిర్మల రవీందర్, వక్కల మల్లక్క, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బోథ్ నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

## బోథ్ ఎమ్మెల్యే.అనిల్ జాదవ్



**నేరడిగొండ జనవరి 5 (జనంసాక్షి):** అధికారులు ప్రజాప్రతి నిధులందరు ప్రజలకు అందుబాటు లో ఉండి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని తేజాపుర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు ఫారాలను అధికారులతో కలిసి ప్రజా పాలన దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై దృష్టి సారించింది ప్రజల వద్దకే పాలన సాగించాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేసి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి బాటలు వేద్దామని అన్నారు. అలాగే తేజాపూర్ నుండి నేరడిగొండ వెళ్ళే రోడ్డు 43 లక్షల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ రాథోడ్ సజన్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ భర్తను తరిమేసిన ప్రజలు





**వరంగల్ ఈస్ట్, జనవరి 05 (జనంసాక్షి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ కిలా వరంగల్ తూర్పు కోట ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ భోగి సువర్ణ భర్త సురేషును స్థానిక ప్రజలు తరిమేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకులు సంఘరబోయిన చందర్, బెడిదే వీరన్నతోపాటు పలువురు తెలిపిన వివరాల ప్రకారం. ప్రభుత్వం ద్వారా కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం తూర్పుకోటలోని పోచమ్మ గుడి వద్ద శుక్రవారం కొనసాగుతుంది. ఈ క్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత అధికారులు స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ ను ఆహ్వానించడంతోపాటు ఆమె ద్వారా ప్రజలకు ఒక సందేశాన్ని ఇప్పించారు. ఈ క్రమంలో కార్పొరేటర్ సువర్ణ ప్రభుత్వం తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడడం జరిగింది. ఇంతలో ఆమె భర్త సురేష్ అక్కడికి చేరుకొని ప్రోటోకాల్ గురించి అక్కడి ప్రజలతో పాటు నాయకులతో వాగ్వివాదానికి దిగడంతో గందరగోళం జరిగింది. అయితే అక్కడ ఉన్న సంబంధిత అధికారులు కార్పొరేటర్ సువర్ణ ప్రోటోకాల్ ప్రకారం వచ్చి మాట్లాడిందని ఇక్కడ కార్యక్రమం ప్రోటోకాల్ ప్రకారం జరుగుతుందని ఎంత చెప్పినా కూడా కార్పొరేట్ భర్త సురేష్ వినకుండా తీవ్రంగా వాగ్వాదం చేయడంతో అక్కడున్న ప్రజలకి కోపం రావడం జరిగింది. అంతేకాకుండా అదే ప్రాంతంలో విధుల్లో ఉన్నటువంటి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి కూడా భోగి సురేష్ ను సముదాయించే ప్రయత్నం చేసినా కూడా అతనితో కూడా సురేష్ వాగ్వాదానికి దిగడంతో అక్కడే ఉన్న ప్రజలు సురేష్ ను అక్కడి నుంచి తరిమేయాలని ముందుకు రావడం జరిగింది. ఈ క్రమంలో సదర్ కానిస్టేబుల్ కూడా భోగి సురేష్ ను అక్కడి నుంచి బలవంతంగా పంపించడం జరిగింది. దీంతో సమస్య సద్దుమనిగింది. కావాల నే కార్పొరేటర్ సువర్ణ భర్త భోగి సురేష్ సమస్యను సృష్టించి అయోమయానికి గురి చేశారని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

# మంత్రి సీతక్క ను కలిసిన జర్నలిస్టులు



**ములుగు ప్రతినిధి, జనవరి 05 (జనంసాక్షి):** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం ములుగు క్యాంపు కార్యాలయంలో ములుగు,వెంకటాపూర్‌జర్నలి స్టు లు మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా జర్నలి స్టులు సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. అందుకు స్పందించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని జర్నలిస్టులకు సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు ఎండి షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, జాలిగం శ్రీనివాస్, పిట్టల మధు, దూడబోయిన రాకేష్, గుర్రం శ్రీధర్, సుంకరి సంపత్,భూక్య సునీల్, ఒద్దుల మురళి, సృజన్, సుమన్, వెంకన్న, హరీష్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జనవరి 2024

# డ్రాగన్ ఫ్రూట్ తోటల పెంపకం ఎంతో లాభదాయకం

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**రఘునాథపాలెం, జనవరి 5 (జనంసాక్షి):** డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయడం, మన వాతావరణానికి అనుకూలంగా మొక్కలను మలచడం స్ఫూర్తినిచ్చే అంశమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం శివాయి గూడెంలో రైతు బానోతు భీమ్లా నాయక్ డ్రాగన్ ఫ్రూట్స్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వియత్నాం, థాయిలాండ్, అమెరికా దేశాలలో పండే డ్రాగన్ ఫ్రూట్ ను తెలంగాణ లో వివిధ రకాల వెరైటీలలో పండించడం అభినందనీయమని అన్నారు. బ్లడ్ షుగర్ తగ్గించడం, మలబద్ధకం సమస్యను నివారించడం, ఎముకలను గట్టిపరచడం, గుండె సంబంధ వ్యాధులను రాకుండా చూడడం ఈ పండు చేస్తోందన్నారు. ఒకసారి నాటితే డ్రాగన్ ఫ్రూట్ 20 ఏళ్ల పాటు దిగుబడి ఇస్తుందన్నారు. మంచి డిమాండ్ ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తోటల పెంపకం ఎంతో లాభదాయక మని, ఈ దిశగా రైతులను ప్రోత్సహిం చాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, సహకార సంఘం అధ్యక్షులు తాతా రఘురామ్, సాదు రమేష్ రెడ్డి, మలీదు జగన్, ప్రజాప్రతి నిధులు, రైతులు తదితరులు ఉన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశం



**ఖమ్మంజిల్లా బ్యూరో,జనవరి 5 (జనంసాక్షి):** రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, 4 మున్సిపాలిటీ ల్లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో సమర్ధవంతంగా నీటి సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ సమావేశపు మందిరంలో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఇర్రిగేషన్, విద్యుత్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4 మునిసిపాలిటీలు, 589 గ్రామాల నివాస ప్రాంతాలలోని జనాభా ఎంత, జనాభాకు సరిపోయేంత నీరు లభ్యతపై సమీక్షించారు. జిల్లాలో ఉన్న త్రాగునీటి వనరులు, వాటిలో నీటి లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అమృత్ పథకం క్రింద 18 ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం చేపట్టి 16 నిర్మాణాలు పూర్తిచేసుకుని, వాడకంలోకి తెచ్చామన్నారు. మిగతా 2 నిర్మాణాలు వారం లోపు పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. 685 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీలో ఒక ఇఎల్ఎస్ఆర్, 27.42 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు మంజూరు చేసుకొని, 93 శాతం మేర పూర్తి కాగా, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర పట్టణంలో 104.01 కిలోమీటర్ల పైప్ లైన్, 5 నిర్మాణాలు మంజూరు చేసుకొని, 91 శాతం పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గత అనుభవాల దృష్టిలో పెట్టుకొని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన పనుల మంజూరుకు ప్రతిపాదనలు ఉన్నచోట వెంటనే సమర్పించాలన్నారు. కార్యాలయాలు, డే, రెసిడెన్షియల్ విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు తదితర అన్ని ప్రభుత్వ సంస్థల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చి, నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మిషన్ భగీరథ ఎస్ఇ సదా శివకుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, మునిసిపల్, విద్యుత్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పాలన తేవాలనే సత్సకల్పంతో ప్రజాపాలన కార్యక్రమం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి):** ప్రజల వద్దకు పాలన తేవాలనే సత్సల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి, గ్యారంటీల అమలుకు కార్యాచరణ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని 54వ డివిజన్, రఘునాథపాలెం మండలం సూర్య తాండ, రాంక్యా తాండ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు. 28 డిసెంబర్ నుండి జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు, ప్రజాపాలన సభ రోజున వీలుకాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమ దరఖాస్తును శనివారం లోపు తమ తమ గ్రామపంచాయితి కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో అధికారులకు అందజేయాలని మంత్రి అన్నారు. ఆరు గ్యారెంటీలకు మంత్రుల ప్రమాణస్వీకారం జరిగిన రెండు గంటల్లోనే కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి, చట్టబద్ధత కల్పించినట్లు ఆయన తెలిపారు. రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో, గుర్తించబడిన కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షల పరిమితిని, పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటింటికి వస్తాయని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు సమర్పణకు వచ్చిన ప్రజలతో, ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 54వ డివిజన్ కార్పొరేటర్ మంజుల నరేందర్, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో భద్రాద్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి



**కోదాడ రూరల్, జనవరి 5 (జనంసాక్షి):** ఖాతాదారులు సంతృప్తి చెందినప్పుడే బ్యాంకు పురోగతి సాధిస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, బ్యాంక్ చైర్మన్ చెరుకూరి. కృష్ణమూర్తి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఒక్క శాఖతో మొదలుపెట్టి అంచలంచలుగా కృషి పట్టుదలతో, ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 17 బ్రాంచులను విస్తరించడం వెనుక వారి కృషి, పట్టుదల, శ్రమ ఎంతో ఉంది అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా చేయూత నందించేందుకు రుణాలు అందించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నందుకు బ్యాంకు యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకు 930 కోట్ల లాభాలతో నడుస్తుందని గృహ,వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా కోపరేటివ్ అధికారి నామ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ లంకల రమాదేవి నిరంజన్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాసినిడి. జయప్రకాష్, గాదంశెట్టి, శ్రీనివాసరావు,వైస్ చైర్మన్లుసన్నే. ఉదయ ప్రతాప్, వేములపల్లి. వెంకటేశ్వరరావు, సీఈఓ దాసరి వేణుగోపాల్,బ్రాంచ్ మేనేజర్. వీరవల్లి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజక వర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజ లెవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ మని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామన్నారు. అర్హులంద రికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇంది రమ్మ ఇండ్లు, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా వంటి పథకా లను అమలు చేస్తామని చెప్పారు. ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసిన అనంతరం అధికారులు ఇచ్చే రశీదును జాగ్రత్త పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఈఈ జీకెడీ ప్రసాద్, అక్కిరెడ్డి ఉపేంద్ర, పంతంగి దశరథ, ఉపేందర్ రెడ్డి, ఫయాజ్, డాక్టర్ బాయి, లక్ష్మయ్య, సృజన్, ఫరిద్, మొయినుద్దీన్, రిజ్వాన్, నాగరాజు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనను ప్రతి ఒక్కరు సభ్యులను చేసుకోవాలి

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**నిడమనూరు జనవరి 5 జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అందరూ దరఖాస్తులు అందించి సద్వినియోగించుకోవాలని ఆయన అన్నారు. శుక్రవారం తుమ్మడం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ కుంకుట్ల కోటమ్మ అధ్యక్షత నిర్వహించిన ప్రజా పాలన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోస, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,చేయూత పథకాల కోసం అర్హులైన పేదల నుంచి ఒకే దరఖాస్తు ఫారం ను అధికారులు స్వీకరిస్తున్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, జడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, సూపర్డెంట్ రమేష్, గిర్దవారి కల్పన, శశి, ఏపీవో శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివమారయ్య ,అంకతి కృష్ణయ్య, బుర్రి వెంకన్న గంగుల శ్రీనివాస్, పరెడ్డి సంగమేశ్వర్, కొయ్యల సైదులు కందుకూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

## పక్కాగా డేటా నమోదు చేయాలి

## ఈ నెల 12 నాటికి డేటా ఎంట్రీ పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి, (జనంసాక్షి):** అభయ హస్తం ఆరు గ్యారెంటీల అమలుకు స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీని ఈ నెల 12 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారుల పూర్తి సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరూ డేటా ఎంట్రీ ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజాపాలన దరఖాస్తులను 12 నాటికి ప్రజాపాలన వెబ్ సైట్ లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరిచి వాటిని డేటా ఎంట్రీ అయిన తరువాత దరఖాస్తులు వేరొక రూములో జాగ్రత్తపరచాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం డేటా ఎంట్రీ కొరకు 489 మంది బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్ లైన్ లో ఒక్క దరఖాస్తు అప్లోడ్ చేసినందుకు ఐదు రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందని, పనిచేసే వారందరికీ అక్కడే భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనిట్ నెంబర్ నిబీ రెడ్ పెన్నుతో దరఖాస్తుపై భాగాన రాయాలన్నారు. దరఖాస్తు కుడి పక్కన డేటా ఎంట్రీ ఆపరేటర్ సంతకం చేయాలన్నారు. డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. ఈ డేటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు జరిగినా లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని, జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. అనంతరం డేటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, వెంకట్ రెడ్డి, ఈడిఎం గఫార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి):** ఖమ్మం పోలీస్ కమిషనర్గా సునీల్ దత్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ . సీపీ విష్ణు యస్. వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాద పూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2014 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా, జాగిత్యాల ఏస్పీగా భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జులై నెలలో హైద్రాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్ళారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలి

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**చంద్రుగొండ, జనవరి 5 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవ చేసే భావాన్ని కలిగి ఉండాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండల పర్యటనలో భాగంగా మద్దుకూరు లో జాయ్ స్మైల్ పేరుతో స్వచ్ఛంద సేవా సంస్థను ఆయన ప్రారంభించారు. తొలుత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. పాఠశాలలోని పిల్లలకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్ కుంజా రామకృష్ణ తన కూతురి పేరిట సేవ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కిరణ్ పాల్, యేసు రత్నం, ఆర్ఆర్ రాజు, లాజరస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్య నాయక్,నల్లమోతు వెంకటరమణ,అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి సురేష్ సర్పంచ్ పద్దం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు సమష్టిగా ముందుకెళ్దాం..

**● ఇకపై రోజుకు 2.24 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలి ● నూతన సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి**




**ఇల్లందు జనవరి 5, (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజూ విలువైనదేనని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. దేశ ఇంధన అవసరాలు, రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని ఆదేశించారు. సింగరేణి కాలరీస్ ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలతోపాటు వివిధ విభాగాల జీఎంలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఉత్పత్తిపై సమీక్ష చేయడంతోపాటు సంస్థ పురోభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలన్నారు. సింగరేణిలో అనుభవజ్ఞులైన జీఎంలు ఒకేసారిగా పెద్ద సంఖ్యలో రిటైర్ అవుతున్నారని, ఈ నేపథ్యంలో యువ అధికారులను ప్రోత్సహించి సంస్థ భవిష్యత్కు బలమైన పునాదులు వేయాలన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణరావు( ఈ అండ్ ఎం), శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస (ఆపరేషన్స్), శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) శ్రీ జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎం.సురేశ్, జీఎం(సీపీపీ) శ్రీ జక్కం రమేశ్, జీఎం(ఎంపీ) శ్రీ మల్లెల సుబ్బారావు, జీఎం (మార్కెటింగ్) శ్రీ జి.దేవేందర్, జీఎం(సివిల్) శ్రీ సూర్యనారాయణ, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# రక్తంతో బొమ్మ గీసి మంత్రి పొంగులేటికి బహుకరించిన వీరాభిమాని మహేష్



**ఖమ్మంటౌన్, జనవరి 05 (జనం సాక్షి)** ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్పకు చెందిన యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని ఏనుగు మహేష్ తన రక్తంతో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బహుకరించారు. ఇటీవలే మహేష్ తన రక్తంతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను గీసి బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఏనుగు మహేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఇంట సంక్షేమ కాంతులు విరబూయాలని, ఆనందోత్సాహాలతో ప్రతి కుటుంబం సంతోషాల నడుమ జీవించాలని ఆకాక్షించారు. రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న ప్రతి మంచి పనికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తారని , పేదలకు ఆరు గ్యారెంటీలు అమలు చేసి ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా అని అన్నారు.

# బ్రూక్‌ఫీల్డ్ చేతికి అమెరికన్ టవర్స్

**దిల్లీ జనం సాక్షి:**




భారత టెలికాం రంగంలో మరో భారీ ఒప్పందం ఖరారైంది. 'అమెరికన్ టవర్ కార్పొరేషన్ భారత వ్యాపారాన్ని కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ సొంతం చేసుకోనుంది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ రెండు బిలియన్ డాలర్లని (దాదాపు రూ.16,500 కోట్లు) పేర్కొంటూ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటన విడుదలైంది. దీనికి నియంత్రణాపరమైన అనుమతులు రావాల్సి ఉంది. ఏటీసీ ఇండియా పోర్ట్‌ఫోలియోలో దేశవ్యాప్తంగా 78 వేల సైట్లు ఉన్నాయి. భారత టెలికాం రంగంలో బ్రూక్‌ఫీల్డ్‌కు ఇది మూడో కొనుగోలు. 2022లో ఈ కంపెనీ దేశంలో 5,000 ఇండోర్ బిజినెస్ సొల్యూషన్ సైట్లు, స్మాల్ సెల్ సైట్లను సొంతం చేసుకుంది. తద్వారా టెలికాం ఆపరేటర్లు 5జీ నెట్‌వర్క్‌ను మారుమూల ప్రాంతాలకూ విస్తరించేందుకు తోడ్పాటునందించింది. 2020లో 'రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ హోల్డింగ్స్ లిమిటెడ్' నుంచి 1,75,000 టవర్లను కొనుగోలు చేసింది. "భారతదేశంలో మా టెలికాం టవర్ పోర్ట్‌ఫోలియోను విస్తరిం చాలనుకుంటున్నాం. తద్వారా మా కస్టమర్లు, భాగస్వాముల కోసం విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాం. ఏటీసీ ఇండియా వంటి వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా డిజిటల్ కనెక్టివిటీని విస్తృతం చేస్తాం. టెలికాం మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కట్టుబడి ఉన్నాం" అని బ్రూక్‌ఫీల్డ్ ఇండియా ఎండీ అర్పిత్ అగర్వాల్ అన్నారు. భారత్‌లో ఈ కంపెనీ నిర్వహణలో 25 బిలియన్ డాలర్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. మౌలిక, స్థిరాస్తి, పునరుత్పాదక ఇంధనం, ప్రైవేట్ ఈక్విటీ రంగాల్లో ఇవి విస్తరించాయి.

## సరికొత్తగా..
# బజాజ్ విద్యుత్ చేతక్

**ధర రూ.1.15- 1.35 లక్షలు**

**పుణె జనం సాక్షి:**



బజాజ్ ఆటో తన విద్యుత్ స్కూటర్ చేతక్ మోడల్‌లో 2024 వెర్షన్‌ను విపణిలోకి విడుదల చేసింది. చేతక్ ప్రీమియం 2024, చేతక్ అర్బన్ 2024 వేరియంట్లలో ఇది లభించనుంది. చేతక్ అర్బన్ ధర రూ.1,15,001, చేతక్ ప్రీమియం ధర రూ.1,35,463 (ఎక్స్-షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు. ఇందులో అమర్చిన 3.2 కిలో వాట్ బ్యాటరీ ఒకసారి ఛార్జి ఒంగుతో 127 కి.మీ మైలేజీ ఇస్తుందని కంపెనీ తెలిపిం ది. బజాజ్ కొత్త చేతక్ గరిష్ఠ వేగం గంటకు 73 కి.మీ. బ్లూటూత్, యాప్ అనుసంధానత, నోటిఫికేషన్ అలర్ట్‌బీ వివిడ్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే, టీబీటీ నేవిగేషన్ సపోర్ట్, మ్యూజిక్ కంట్రోల్, కాల్ మేనేజ్‌మెంట్ వంటి సదుపాయాలు ఈ స్కూటర్లలో ఉన్నాయి. హ్యాజిల్‌నట్, ఇండిగో మెటాలిక్ బ్లూ, బ్రూక్లిన్ బ్లాక్ రంగుల్లో కొత్త స్కూటర్లు లభిస్తాయి. మరిన్ని అధునాతన ఫీచర్లను జోడించి చేతక్ ప్రీమియం, అర్బన్ 2024 స్కూటర్లను తీసుకొచ్చినట్లు బజాజ్ అధ్యక్షుడు (అర్బనైట్) ఎరిక్ వాస్ వెల్లడించారు. బజాజ్ విక్రయశాలలు, వెబ్‌సైట్‌పై కొత్త స్కూటర్లను బుక్ చేసుకునే సౌలభ్యం ఉంది.

# పన్ను మదింపును పునఃప్రారంభించలేం

## సత్యం కంప్యూటర్స్ కేసులో హైకోర్టుకు నివేదించిన సీబీడీటీ

**హైదరాబాద్ జనం సాక్షి:**

2002- 08 సంవత్సరాలకు సంబంధించి, సత్యం కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ ఆదాయపు పన్ను మదింపు ప్రక్రియను పునఃప్రారంభించలేమని కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) గురువారం హైకోర్టుకు నివేదించింది. సత్యం కంప్యూటర్స్‌ను స్వాధీనం చేసుకున్న టెక్‌మహీంద్రా కోరిన విధంగా, తిరిగి పన్ను మదింపు చేసే అధికారం తమకు లేదని సీబీడీటీ తెలిపింది. 2002-08 సంవత్సరాల మధ్య సత్యం కంప్యూటర్స్‌కు లేని ఆదాయం ఆధారంగా పన్ను విధించారని, దీన్ని పునఃసమీక్షించి వాస్తవ ఆదాయంపై పన్ను విధించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ టెక్ మహీంద్రా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ శ్యాంకోశీ, జస్టిస్ ఎన్.తుకారాంజీలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఆదాయపు పన్ను విభాగం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. సత్యం కుంభకోణం కేసులో దర్యాప్తు సంస్థలు, కింది కోర్టులు వెలువరించిన తీర్పులు మాత్రమే తమ నిర్ణయాలకు ఆధారం కావని తెలిపారు. సత్యం కుంభకోణానికి సంబంధించి అన్ని అంశాలు బహిర్గతం కాలేదని, అందువల్ల ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా టెక్‌మహీంద్రాకు అనుకూలంగా నిర్ణయం తీసుకోలేమంది. కుంభకోణంలో కూరుకుపోయిన సత్యం కంప్యూటర్స్‌ను కేంద్రప్రభుత్వ ఆదేశాలతో టెక్ మహీంద్రా స్వాధీనం చేసుకుంది. కుంభకోణం జరిగిన సమయంలో పుస్తకాల్లో చూపిన ఆదాయానికి విధించిన పన్నును తిరిగి మదింపు చేయాలంటూ టెక్ మహీంద్రా 12 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తోంది. దీనిపై తదుపరి విచారణ ఈనెల 23వ తేదీకి వాయిదా పడింది.

## ఆరోగ్య బీమా..
# నిబంధనలు తెలుసుకోండి




వైద్య ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థికంగా చిక్కులు ఎదురవ్వకుండా ఆరోగ్య బీమా పాలసీ ఒక తప్పనిసరి అవసరంగా మారింది. ఈ పాలసీలో కొన్నిసార్లు నిబంధనలను తప్పుగా అర్థం చేసుకోవడం వల్ల క్లెయిం సమయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా సహ చెల్లింపు (కో-పే), తగ్గింపు (డిడక్టబుల్) విషయాల్లో పాలసీదారులకు కాస్త గందరగోళం ఉంటుంది. వీటిని అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. ఆరోగ్య బీమా పాలసీలో సహ చెల్లింపు అంటే.. పాలసీ తీసుకునేటప్పుడు క్లెయిం మొత్తంలో పాలసీదారుడు చెల్లించాల్సిన నిర్ణీత శాతం అన్న మాట. బీమా పాలసీలో సహ చెల్లింపు మొత్తం లేదా నిర్ణీత శాతాన్ని స్పష్టంగా పేర్కొంటారు. సాధారణంగా ప్రీమియం అధికంగా చెల్లించాల్సి వస్తుందన్న కారణంతో చాలామంది సహ చెల్లింపు నిబంధనను ఎంచుకుంటారు. సహ చెల్లింపు శాతం ఎక్కువగా ఉంటే, ప్రీమియంలో ఆ మేరకు రాయితీ లభిస్తుంది. ఉదాహరణకు 10 శాతం సహ చెల్లింపు ఉన్న పాలసీతో పోలిస్తే, 15 శాతం సహ చెల్లింపు ఉన్న పాలసీకి ప్రీమియం తక్కువగా ఉంటుంది. మిగిలిన అంశాల్లో ఎలాంటి తేడా ఉండదు. మంచిదేనా?: సహ చెల్లింపు అధికంగా ఉంటే ప్రీమియం భారం తగ్గుతుంది కదా అనే ఆలోచన రావచ్చు. కానీ, ఇది ఎంత మాత్రం సరికాదు. ఉదాహరణకు మీరు 10 శాతం సహ చెల్లింపుతో పాలసీ తీసుకున్నారనుకుందాం. ఆసుపత్రి బిల్లు రూ.20,000 అయ్యిందనుకుందాం. అప్పుడు రూ.2వేలు మీరు చేతి నుంచి చెల్లించాలి. ఇది పెద్దగా ఇబ్బంది కలిగించదు. కానీ, బిల్లు రూ.2లక్షలు తేలితే.. అప్పుడు రూ.20వేలు జేబు నుంచి ఖర్చు చేయాలి. ఇది భారమే కదా.. ఒక్క మాటలో చెప్పాలంటే.. కాస్త ప్రీమియం తక్కువగా ఉంటుందని చెప్పి, కో-పేను ఎంచుకోవడం ఏమాత్రం ఆచరణీయం కాదు. కొన్ని సందర్భాల్లోనే ఆరోగ్య బీమా పాలసీలకు సహ చెల్లింపు నిబంధన ఉంటాయి. నిర్ణీత చికిత్సలకు సహ చెల్లింపును వర్తింపజేస్తాయి. కాబట్టి, పాలసీని తీసుకునేటప్పుడు ఈ నిబంధనల గురించి ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలి.

**తగ్గింపు విషయానికి వస్తే..**

ఆసుపత్రిలో చేరినప్పుడు బిల్లు మొత్తంలో కొంత పాలసీదారుడు భరించాలి. నిర్ణీత మొత్తం తర్వాతే బీమా పాలసీ అమల్లోకి వస్తుంది. ఎంత మేరకు ఈ పరిమితి ఉంటుందన్న సంగతి పాలసీ తీసుకున్నప్పుడే నిర్ణయిస్తారు. ఇందులోనూ రకాలున్నాయి. ఒకటి పాలసీదారుడు సొంతంగా తీసుకోవచ్చు. మరోటి బీమా కంపెనీ కచ్చితంగా డిడక్టబుల్‌ను పేర్కొంటుంది. ఈ డిడక్టబుల్ ఎంత అనే ఆధారంగా ప్రీమియంలోనూ రాయితీ లభిస్తుంది. తక్కువ ప్రీమియం చెల్లించాలనుకునే వారు స్వచ్ఛంద తగ్గింపును ఎంచుకోవచ్చు. కానీ, ఇది సరైన నిర్ణయం కాదు. ఉదాహరణకు మీరు రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకున్నారనుకుందాం. ఆసుపత్రిలో చేరినప్పుడు రూ.50వేల వరకూ పాలసీని వినియోగించను అని చెప్పొచ్చు. దీనివల్ల ప్రీమియం తగ్గుతుంది. కానీ, ఆసుపత్రిలో చికిత్సకు వెళ్లినప్పుడు భారంగా మారుతుంది.

**తేడా ఏమిటంటే..**

సహ చెల్లింపును ఎంచుకున్నప్పుడు బిల్లు మొత్తంలో నిర్ణీత శాతాన్ని సొంతంగా భరించాల్సి ఉంటుంది. అదే తగ్గింపు లేదా మినహాయింపు ఎంచుకున్నప్పుడు ముందుగానే ఆ మేరకు కచ్చితంగా చేతి నుంచి చెల్లించాల్సిందే. ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకునేటప్పుడు పూర్తి అవగాహన ఉండాలి. ప్రతి అంశాన్నీ జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. మీ ఆరోగ్య చరిత్ర, అలవాట్లు, ఇప్పటికే ఉన్న వ్యాధుల వివరాలన్నీ అందించాలి. తక్కువ ప్రీమియం ఉంటుందనే ఆలోచనతో పాలసీని తీసుకుంటే.. తర్వాత నష్టం మనకే. స్వల్పకాలిక ప్రయోజనాలను చూడొద్దు. క్లిష్ట సమయంలో ఆ పాలసీ మనకు ఎంత వరకూ ఉపయోగపడుతుం దన్నదే ఎంపికలో కీలకం కావాలి.

## 25 దేశీయ దిగ్గజ ఔషధ కంపెనీల
# ఆదాయ వృద్ధి 9-11 శాతం..!

### 2023-24పై ఇక్రా అంచనా

**ఢిల్లీ జనం సాక్షి:**

దేశీయంగా 25 దిగ్గజ ఔషధ కంపెనీల ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 9-11% వృద్ధి చెందే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రధానంగా అమెరికా విపణి నుంచి 11-13%, దేశీయంగా 7-9% వృద్ధి నమోదు చేయొచ్చని పేర్కొంది. ఐరోపా విపణి, వర్ధమాన మార్కెట్ల నుంచి వరుసగా 11-13%, 13-15% వృద్ధి సాధించొచ్చని వెల్లడించింది. 2022-23లో 10% వార్షిక వృద్ధి నమోదు చేసిన దేశీయ ఔషధ పరిశ్రమ, ఈ ఆర్థిక సంవత్సరంలో 9-11% ఆదాయ వృద్ధి నమోదు చేయొచ్చని ఇక్రా వివరించింది. 25 దిగ్గజ భారతీయ ఔషధ కంపెనీల (భారతీయ ఔషధ పరిశ్రమ మొత్తం ఆదాయాల్లో 60% వాటా కలిగినవి) ఆదాయాల్ని పరిగణనలోకి తీసుకుని ఇక్రా ఈ నివేదికను విడుదల చేసింది. ఆయా కంపెనీలు తమ పరిశోధన-అభివృద్ధి వ్యయాలను, ఆర్జించిన ఆదాయంలో 6.5-7% మధ్య స్థిరీకరించుకుంటాయని తెలిపింది. కాంప్లెక్స్ మాలిక్యూల్స్, స్పెషాల్టీ ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాయని పేర్కొంది. అధిక శాతం భారతీయ ఔషధ సంస్థలకు అమెరికా ప్రధాన మార్కెట్‌గా ఉన్న సంగతి తెలిసిందే. అక్కడి నుంచే అధికాదాయాలు వస్తున్నాయి. 2019-20లో అమెరికా విపణి నుంచి 40% ఆదాయం రాగా, 2021-22లో ఇది 35 శాతానికి పడిపోయింది. ధరల ఒత్తిడి, ఇటీవలి కాలంలో నియంత్రణ తనిఖీలు పెరగడం, బ్లాక్‌బస్టర్ ఉత్పత్తులు లేకపోవడం వంటివి ప్రభావం చూపాయని ఇక్రా తెలిపింది. 2022-23లో ధరల ఒత్తిడి తగ్గడం, కొన్ని ఉత్పత్తుల కొరత, కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ద్వారా ఆదాయం 37 శాతానికి చేరింది. 2023-24 ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబరు)లో ఇది 38 శాతానికి చేరడం విశేషం.

# అంతరిక్షంలో ఇస్రో ఫ్యుయల్ సెల్ పరీక్ష విజయవంతం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో ముందడుగు వేసింది. జనవరి 1వ తేదీన పీఎస్ఎల్వీ-సీ58తోపాటు గగనతలంలోకి పంపిన ఫ్యుయల్ సెల్‌ను విజయవంతంగా పరీక్షించింది. అంతరిక్షంలో దాని పని తీరును విశ్లేషించడంతోపాటు డేటాను సేకరించింది. ఈ విషయాన్ని ఇస్రో 'ఎక్స్'లో ప్రకటించింది. భారత అంతరిక్ష కార్యకలాపాల భవిష్యత్తు మిషన్ల కోసం దీనిని అభివృద్ధి చేశారు. పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెంబ్రేన్ ఫ్యుయల్ సెల్‌గా దీనిని వ్యవహరిస్తున్నారు. ఇది రసాయన చర్య జరిపి విద్యుత్తును ఉత్పత్తి చేసి.. కేవలం నీటిని మాత్రమే వదులుతుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ వాయువుల నుంచి రసాయన చర్య జరిపి 180 వాట్ల శక్తిని విడుదల చేసింది. పీఎస్ఎల్వీ-సీ58 విజయంతో ఈ సంవత్సరాన్ని దూకుడుగా ప్రారంభించింది. ఈ వాహకనౌకతో 'ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్రహం'ను కూడా పంపారు. ఇదే వాహకనౌక.. చివరి దశలో మరో పది పరికరాలను అంతరిక్షానికి మోసుకెళ్లి నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. వీటిలో ఫ్యుయల్ సెల్ పవర్ సిస్టమ్ కూడా ఒకటి. ఎక్స్‌పోశాట్ భారతదేశం అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి సారించిన మునుపటి మిషన్ల మాదిరిగా కాకుండా.. ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎక్స్-రే మూలాలను అన్వేషించడం ఎక్స్‌పోశాట్ లక్ష్యమని వివరించారు. ఇలాంటి ప్రయోగం చేయడం అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తర్వాత మనమేనని వెల్లడించారు. అగ్రరాజ్యం 2021లో ఐఎక్స్‌పీఈ పేరిట ఈ తరహా ప్రయోగం నిర్వహించినట్లు తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు.. తుపాకులు..!

**చండీగఢ్ జనం సాక్షి:**

అక్రమ మైనింగ్ కేసులో హరియాణా నేత దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాల్లో కోట్ల రూపాయల నగదు బయటపడింది. విదేశాల్లో తయారైన తుపాకులు, 100 మద్యం బాటిళ్ల, కేజీల కొద్ది బంగారం, వెండిని అధికారులు గుర్తించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దిల్‌బాగ్ సింగ్, ఆయన అనుచరులకు చెందిన ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. గురువారం ఉదయం మొదలైన ఈ తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగుతున్నాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ) నేత దిల్‌బాగ్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్‌పై కూడా ఈడీ దృష్టి సారించింది. మనీలాండరింగ్ చట్టం కింద సోనిపత్, మొహాలీ, ఫరీదాబాద్, చండీగఢ్, కర్నాల్, యమునా నగర్‌లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. యమునానగర్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మైనింగ్‌పై జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా ఆ తరహా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వీరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలు కేసులు నమోదు కాగా.. ఈడీ మనీలాండరింగ్ కింద దర్యాప్తు ప్రారంభించింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన దస్త్రాలను ఈడీ పరిశీలిస్తోంది. ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. వాటిపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. సింగ్.. యమునానగర్ మాజీ ఎమ్మెల్యే కాగా.. పన్వార్ సోనిపత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# జాతీయం అంతర్జాతీయం




# అమెరికాను మన కోణంలో చూడాల్సింది

## అప్పుడు చైనాతో బంధంపై ఆశలు పెట్టుకునేవాళ్లం కాదు

### నెహ్రూ విదేశాంగ విధానంపై జైశంకర్ వ్యాఖ్యలు

**ఢిల్లీ జనం సాక్షి:**

దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అమెరికాను మన ప్రయోజనాల కోణంలో చూసి ఉండాల్సిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆయన అమెరికాను చైనా ఎలా చూస్తోందనేదే పరిగణనలో తీసుకున్నారని, అగ్రరాజ్యంతో సంబంధాలకు భారతీయతను జోడించలేదని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనదేశ విదేశాంగ విధానం ఎలా ఉందనే అంశంపై 'వై భారత్ మ్యాటర్స్' అనే పుస్తకాన్ని జైశంకర్ రచించారు. దీని ఆవిష్కరణ సందర్భంగా 'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఓఆర్ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నెహ్రూ విదేశాంగ విధానంపై విమర్శనాత్మకంగా స్పందించారు. 'మన దేశ ప్రయోజనాలకే నెహ్రూ తొలి ప్రాధాన్యం ఇచ్చి ఉంటే.. చైనాతో బంధంపై ఆశలు పెంచుకొనే వాళ్లం కాదు. ఈ మాటలను బలపర్చే ఆధారాలున్నాయి. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్-నెహ్రూ రాసుకున్న లేఖల్ని పరిశీలిస్తే వారి మధ్య భిన్నాభిప్రాయాలున్నట్లు కనిపిస్తుంది. 1962లో చైనాతో యుద్ధం తర్వాత అమెరికా నుంచి మద్దతు తీసుకోవడానికి నెహ్రూ సంకోచించారు. అమెరికా పట్ల ఎందుకంత అపనమ్మకంగా ఉండాలి? చైనా-అమెరికా సంబంధాల కోణం నుంచి కాకుండా మన ప్రయోజనాల దృష్టితో అమెరికాను చూడాలనేది పటేల్ అభిప్రాయంగా ఉండేది' అని తెలిపారు. సంస్కరణలు మొదలైన తొలి రెండు దశాబ్దాల్లో మనం తగినంత దూకుడు కనపరచలేదన్నారు. రామాయణం గురించి ప్రస్తావిస్తూ.. ప్రతి రాముడికీ ఒక లక్ష్మణుడి అవసరం ఉంటుందన్నారు. అవసరమైనప్పుడు మన దూకుడుకు కళ్లెంవేసి, కూలబడినప్పుడు బలాన్ని అందించే నమ్మకమైన మిత్రదేశాలు ఉండాలని చెప్పారు.

# కెనడాలో భారత కమ్యూనిటీకి బెదిరింపు కాల్స్.. స్పందించిన భారత్

**ఢిల్లీ జనం సాక్షి:**



కెనడాలోని భారత జాతీయులకు కొన్ని వారాలుగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ దుండగులు ఈ కాల్స్ చేయడంపై భారత్ స్పందించింది. 'కెనడాలోని పౌరులు.. మరీ ముఖ్యంగా భారత జాతీయులకు దోపిడీ కాల్స్ రావడం ఆందోళన కలిగించే అంశం. భారత్-కెనడా చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఇదివరకు ఒక ఆలయంపై దాడి జరిగిన విషయం తెలిసిందే. దీనిపై కెనడా పోలీసులు విచారణ జరిపి, మతిస్థిమితం లేని వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు ప్రకటన విడుదల చేశారు. కానీ ఈ తరహా ఘటనలు జరుగుతూనే ఉన్నాయి' అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. ఈ దోపిడీ కాల్స్ కథనాల వేళ అక్కడి అధికారులు విచారణ నిమిత్తం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఇండో-కెనడియన్ కమ్యూనిటీ నిర్వహిస్తోన్న వ్యాపార సంస్థలకు ఈ కాల్స్ వస్తున్నట్లు సమాచారం. ఈ తరహా తొమ్మిది ఘటనలపై దర్యాప్తు జరుగుతోంది. గత ఏడాది జూన్‌లో కెనడాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య వివాదం రాజుకుంది. ట్రూడో వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. నిజ్జర్ హత్య కేసులో ఇద్దరు అనుమానితులను కెనడా పోలీసులు అతి త్వరలోనే అరెస్టు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# లోక్‌సభ ఎన్నికల్లో 'ఫ్యామిలీమ్యాన్'.. నటుడి స్పందన ఇదే..!



ప్రముఖ బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయీ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారంటూ నెట్టింట ప్రచారం మొదలైంది. ఈ ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పోటీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బిహార్‌లోని పశ్చిమ చంపారణ్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన విపక్ష కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఇవి కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో మనోజ్ బాయ్‌పేయీ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఈ వదంతులను కొట్టిపారేశారు. ఓ వార్తా సంస్థ రాసిన పోస్ట్‌ను షేర్ చేస్తూ.. "మీకు ఈ విషయం ఎవరు చెప్పారు..? రాత్రి ఏమైనా కల గన్నారా? చెప్పండి" అంటూ సదరు కథనాలపై అసహనం వ్యక్తం చేశారు. తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని పరోక్షంగా వెల్లడించారు. కాగా.. మనోజ్ బాజ్‌పేయీ రాజకీయాల్లోకి రానున్నారంటూ గతంలోనూ వార్తలు వచ్చాయి. గత డిసెంబరులో ఈ కథనాలపై నటుడు స్పందిస్తూ.. "25 ఏళ్లుగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నాపై ఈ వదంతులు వస్తాయి. బిహార్‌లో నేను పోటీ చేయబోతున్నానంటూ కథనాలు వెలువడుతూనే ఉంటాయి. కానీ నేను రాజకీయాల్లో చేరను. నటనలోనే నా ప్రయాణాన్ని కొనసాగించాలనుకుంటున్నా. ఈ జన్మ నటనకే అంకితం" అని స్పష్టం చేశారు. 'సత్య', 'ప్రేమకథ', 'హ్యాపీ', 'వేదం', 'కొమరం పులి' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మనోజ్.. 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్‌సిరీస్‌తో మరింత క్రేజ్ దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన 'ఫ్యామిలీ మ్యాన్ 3' కోసం సిద్ధమవుతున్నారు.



## కొత్తపల్లిలో ప్రజాపాలన

### కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనంసాక్షి) :** శుక్రవారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పరిశీలించారు. కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు సాదరంగా ఆహ్వానించారు.ప్రజాపాలన కార్యక్రమం ను కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు 10, 11 వార్డ్ లలో స్థానిక కౌన్సిలర్లు గండు రాంబాబు, చింతల సత్యనారాయణ ల తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, స్పెషల్ ఆఫీసర్ రాజ వీరు, ఆర్ ఐ నరసయ్య, ఎఇ అసిఫ్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా

## గట్టు తిరుపతి గౌడ్ నియామకం



**కరీంనగర్‌బ్యూరో, జనవరి05 (జనంసాక్షి)**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకరపట్నం మండలానికి చెందిన గట్టు తిరుపతి గౌడ్ ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని గట్టు తిరుపతి గౌడ్ కి కవంపల్లి సత్యనారాయణ వారి కార్యాలయంలో అందజేయడం జరిగింది. తిరుపతి గౌడ్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులకు, మానకొండూర్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, డిసిసి అధ్యక్షుల నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు.

# లక్ష్యసాధనకై సమష్టిగా ముందుకు

● ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం.. రోజుకు 2.24 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా
● రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించాలి జీఎంల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్

**గోదావరిఖని(జనంసాక్షి) :**సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజూ విలువైనదేన ని.. ఇందుకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు.దేశ ఇంధన అవసరాలు, రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని ఆదేశించారు.సింగరేణి కాలరీస్ ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలతోపాటు వివిధ విభాగాల జీఎంలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఉత్పత్తిపై సమీక్ష చేయడంతోపాటు సంస్థ పురోభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు.అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8 శాతం వృద్ధి తో 51 మిలియన్ టన్నులు, ఓవర్ బర్డెన్ తొలగింపులో 6 శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఒక జట్టుగా ముందుకు సాగాలని, ప్రతీ ఒక్కరి పనితీరును పరిశీలిస్తా నన్నారు. అలాగే నూతన ప్రాజెక్టులను ప్రారంభించ డంలో ఎదురవుతున్న అవాంతరాలను అడిగి తెలుసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూ సేకరణ, ఇతర అనుమతులపై ప్రత్యేక చొరవ తీసుకుం టానన్నారు. సింగరేణి సంస్థ ఒడిశాలోని నైనీలో చేపట్టిన బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా ప్రారం భించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధి, కారులతో మాట్లా డతానని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారని, త్వరలో ఆయన నేతృత్వంలో సింగరేణి ఉన్నతాధి కారుల బృందం ఆ రాష్ట్రంలో పర్యటి స్తుందని వెల్లడించారు.పని సంస్కృతిని మరింత మెరుగు పరచాలి..సింగరేణిని దేశంలోనే అగ్రస్థాయి కంపెనీగా నిలపడంలో ప్రతీ ఒక్క ఉద్యోగి, అధికారి తమవంతు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.సింగరేణి పని సంస్కృతిని మరింత పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. సృజనాత్మకంగా పనిచేసే ప్రతీ ఒక్కరి ప్రతిభను గుర్తిస్తామని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలన్నారు.సింగరేణిలో అనుభవజ్ఞులైన జీఎంలు ఒకేసారిగా పెద్ద సంఖ్యలో రిటైర్ అవుతున్నారని,ఈ నేపథ్యంలో యువ అధికారులను ప్రోత్సహించి సంస్థ భవిష్యత్కు బలమైన పునాదులు వేయాలన్నారు.డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈఅం డ్ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీం(సీపీపీ) జక్కం రమేశ్, జీఎం(ఎంపీ) మల్లెల సుబ్బారావు, జీఎం (మార్కె టింగ్) జి.దేవేందర్, జీఎం(సివిల్) సూర్యనారాయ ణ, ఆర్జీ-1 ఏరియా నుండి జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-రీజియన్ రక్షణ జీఎం యస్.సాంబయ్య, అన్ని ఏరియాల ఏజంట్లు చిలుక శ్రీనివాస్, సైదులు, ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.




## 'ఖని'లో ఎర్రకోట ముఖద్వారంతో తాజ్‌మహల్ ఎగ్జిబిషన్

### ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, జనవరి5, (జనంసాక్షి) :**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన దేశంలో ప్రముఖ చిహ్నాలైన ఎర్రకోట ముఖద్వారంప్రేమకు చిహ్నం తాజ్‌మహల్ ఎగ్జిబిషన్ ప్రారంభమయ్యింది.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎగ్జిబిషన్ మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు మానసిక ప్రశాంతత, మనోఉల్లాసం కోసం సకుటుంబ సమేతంగా సందర్శించాలని కోరారు.ఈసారి ఏర్పాటు చేసిన ప్రదర్శన పిల్లలకు పెద్దలకు, యువతను బాగా ఆకట్టుకొనే విధంగా ఉందని తెలియజేసారు.నిర్వాహకులు ఎండి అస్లాం మాట్లాడుతూ ఇప్పుడు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు రామగుండం పారిశ్రామిక ప్రాంతములో మొట్టమొదటి సారిగా సందర్శకులు, యువత మనసు దోచుకునే విధంగా ఏర్పాటు చేసామని,ఇందులో ప్రేమకు గుర్తు తాజ్ మహల్ యువతకు, సందర్శకులకు అద్భుతమైన మధురానుభూతి కల్గుతుందన్నారు.పిల్లలకు, పెద్దల ఉల్లాసంతో పాటు కుటుంబ సభ్యులు అందరికి సరదానుభూతి కల్గిస్తుందన్నారు .మహిళల కోసం



వివిధ రాష్ట్రాల నుండి గృహోపకరణవస్తువులు, కళంకారి బెడ్ షీట్స్, హ్యాండి క్రాఫ్ట్, జ్యూవలరి ఐటమ్స్, హ్యాండ్ బాగ్స్ మొదలైన ఎన్నోరకాల వెరైటీలు ఇంకా కోలంబస్, జాయింట్ వీల్, క్రాస్ వీల్, బ్రెక్ డాన్స్, జంబోజెట్ మరియు చిన్న పిల్లల పార్క్ ఏర్పాటు చేసామన్నారు.ఈ ప్రదర్శన 60రోజుల పాటు ఉంటుందని అస్లాం పేర్కొన్నారు. కార్పొరేటర్లు కల్వల శిరీష-సంజీవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజశ్వి-ప్రకాష్, ముస్తఫా, నడిపెల్లి రామ్‌మోహన్‌రావు, నాయకులు ఫకృద్దీన్, తిప్పారపు శ్రీనివాస్, యుగందర్, మారేల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, బోమ్మక రాజేష్, నిర్వాహకులు ఎండి అస్లాం, మే నేజర్లు ఆంబుల శ్రీనివాస, అంకితగుప్తా, వి. సాగర్ పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**కరీంనగర్ (జనంసాక్షి):**శుక్రవారం జి.ప.ఉ.పా పచ్చునూర్ పాటశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్టడీ మెటీరియల్స్ ఆంగ్ల ఉపాధ్యాయుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి స్వయంగా మెటీరియల్స్ కొనుగోలు చేసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్ర.ఉ కె. మధుకర్ మాట్లాడుతూ... ఆంగ్ల ఉపాధ్యాయులు పోరెడ్డి దామోదర్ రెడ్డి గత 23 సం.రాలుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్టడీ మెటీరియల్స్ స్వయంగా కొనుగోలు చేసి ఈ విందంగా విద్యార్థులకు అండజేయడం అబినందనియమని వారు ఇస్తున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్టడీ మెటీరియల్స్ ను విద్యార్థులు చక్కగా ప్రాక్టీస్ చేసి పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలని దాని ద్వారా అటు తల్లి దండ్రులకు ఇటు స్కూల్ కి పేరు తీసుకరావాలని కోరారు. పదవ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్స్ ప్ర. ఉ. కె. మధుకర్, ఇతర ఉపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ప్ర.ఉ.కె.మధుకర్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి, ఎ.సుజాత, వికాత్యాయని, ఎన్. దేవ లక్ష్మి, లిల్లీ, సరోజన, కె.రవీందర్, విజయ కుమారి, రామచంద్రం, డి. శ్రీనివాస్ రెడ్డి, వెంకట లక్ష్మి, లక్ష్మి నారాయణ, సత్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఎమ్మెల్సీలూ కాంగ్రెస్ ఖాతాలోకే..

తనకు అవకాశం వస్తుందని అంజన్ కుమార్ యాదవ్ భావిస్తున్నారు. మైనార్టీ కోటాలో తనకు దక్కుతుందని షబ్బీర్ అలీ అనుకుంటున్నారు. సీఎంకు సన్నిహితుడిగా పేరున్న రోహిన్ రెడ్డి రేసులో ఉన్నారు. ఆయనకు దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. సీనియర్ల కోటాలో జానారెడ్డి, మధుయాష్కీ, చిన్నారెడ్డి, సంపత్ కుమార్, జగ్గారెడ్డి అవకాశం కోసం వేచి చూస్తున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఏఐసీసీ నేత సంపత్ కుమార్ రేసులో ఉన్నట్టు సమాచారం. వీరితో పాటు పారిజాత నర్సింహారెడ్డి, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో అధిష్టానం ఎవరి పేరు ఖరారు చేస్తుందో త్వరలోనే తేలనుంది. ఎన్నికలు జరగనున్న రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఈ సీటు కోసం ఏడుగురు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ లలో ఎవరికో ఒకరికి టికెట్ దక్కవచ్చని తెలుస్తోంది. వీరితోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ), తాటికొండ రాజయ్య( స్టేషన్ ఘన్ పూర్) ప్రయత్నాల్లో ఉన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీగా చేస్తామని హామీ ఇచ్చారని, తమకే దక్కుతుందనే భావనతో వారున్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం ప్రయత్నించి రిజెక్ట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సైతం ఆశిస్తున్నారు. అధినేత ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది హాట్ టాపిక్ గా మారింది.

## జపాన్ భూకంపంలో 242 మంది గల్లంతు!

శిథిలాల కిందే చిక్కుకుపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. వేల కుటుంబాలకు ఇప్పటికీ నీరు, విద్యుత్తు అందటంలేదు. ఈ నగరాలకు వెళ్లే రోడ్లు దెబ్బతినడంతో చాలా మంది నిస్సహాయులుగా ఉండిపోతున్నారు. ఇక్కడ శిథిలాల కింద చిక్కుకుపోయిన ఇద్దరు వృద్ధులను 72 గంటల తర్వాత గురువారం వెలికి తీశారు. శుక్రవారం ఈ విపత్తుపై అధికారులతో కీలక సమావేశం సందర్భంగా ప్రధాని కిషిదా మాట్లాడుతూ.. "చివరి వరకు ప్రయత్నాలు కొనసాగించాలి" అని సూచించారు. బాధితులను చేరుకోవడంలో ఎలాంటి అవకాశాలను వదిలేయవద్దని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.వాజిమా నగరంలోని సెన్మడియా పాకెట్ పార్క్‌లో దాదాపు 60 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. వీరిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఇక్కడ ఆహారం కొరత తీవ్రంగా ఉంది. సుజు నగరంలో రూట్ - 52 మార్గంలో మొత్తం చెట్లు కూలిపోయి ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. శుక్రవారం జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ సిబ్బంది ఇక్కడి ఆర్టోమచి అనే ప్రాంతాన్ని చేరుకున్నారు. అక్కడ రెండు షెల్టర్లలో 150 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరికి సహాయ సామగ్రి ఇంకా చేరలేదు. సుజు ప్రాంతంలో చాలా ఇళ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

**కిషిదాకు ప్రధాని మోదీ లేఖ**

భారీ భూకంపంతో ఇటీవల జపాన్ పశ్చిమ తీరం వణికిపోయింది. 7.6 తీవ్రతతో 'నోటో' సమీపంలో సంభవించిన ప్రకృతి విపత్తు ధాటికి అనేక ఇళ్లు, ఇతర భవనాలు నేలమట్టమయ్యాయి.ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి)గ్భ్రాంతి వ్యక్తం చేశారు. భూకంపం వల్ల నష్టపోయిన జపాన్‌తోపాటు అక్కడి ప్రజలకు భారత్ తరఫున సంఘీభావం తెలుపుతూ ఆ దేశ ప్రధాని కిషిదా లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామిగా జపాన్‌తో తన అనుబంధాన్ని భారత్ విలువైనదిగా పరిగణిస్తుందని ప్రధాని మోదీ లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర వేదనకు లోనయ్యానని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రస్తుత విపత్కర సమయంలో భారత్ తరఫున సాధ్యమైన మేర సాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఇటీవలి భూకంపానికి జపాన్‌లో ఇప్పటివరకు 92 మంది మృతి చెందారు. 240 మందికిపైగా పౌరుల ఆచూకీ లభించాల్సి ఉంది. సహాయక చర్యల్లో పాల్గొనే సిబ్బంది సంఖ్యను అధికారులు రెట్టింపు చేసి, 4,600కు పెంచారని స్థానిక వార్తాసంస్థలు తెలిపాయి. బాధితులను ఆదుకోవడంలో ఎటువంటి అవకాశాలను వదిలేయవద్దని, చివరి వరకు ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు ప్రధాని కిషిదా ఆదేశించారు.

## 'భవన్'లో భగ్గుమన్న విభేదాలు

సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది. కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. అదే సమయంలో పట్నం, పైలట్ మధ్య మాట మాట పెరిగి బాహాబాహీకి దిగారు.

## భారత నేవీ సాహసం

లేరని నిర్ధారించినట్లు పేర్కొందికాగా లైబీరియా జెండాతో ఉన్న నౌక సోమాలియా తీరంలో(అరేబియన్ సముద్రం) హైజాక్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ హైజాకింగ్ గురించి వెంటనే యూకే మారిటైమ్ ఏజెన్సీకి నౌక సిబ్బంది సందేశం పంపింది. గురువారం సాయంత్రం గుర్తుతెలియని సాయుధులు నౌకలోకి ఆయుధాలతో అక్రమంగా ప్రవేశించి తమ ఆధీనంలోకి తీసుకున్నారని పేర్కొంది. ఇందులో దాదాపు 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు.ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే భారత నౌకాదళం స్పందించింది. అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి ఐఎన్ఎస్ చెన్నైను పంపినట్లు ఇండియన్ నేవీ పేర్కొంది. తాజాగా హైజాక్‌కు గురైన నౌకలోని 21 మందిని రక్షించింది.

# కరాటేతో స్త్రీలకు ఆత్మవిశ్వాసం

### అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాల పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, జనవరి 05 (జనంసాక్షి)**
కరాటే క్రీడ చాలా పురాతనమైనదని ఆత్మరక్షణ క్రీడగా ఖ్యాతి గడించడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న క్రీడాగా చాలా మంది అభివర్ణిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి చెందిన విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరాటే క్రీడలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని కరాటేలో చాలా రకాలుగా విభజన ఉంటుందని వాటికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని గుర్తు చేశారు. స్త్రీలు విధిగా కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగాలని తెలిపారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలలో నిర్వహింపబడిన 2వ దశ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రధానం చేయడం జరిగినదని వారికి త్వరలో 3వ దశ శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. 30 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్స్, 25 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్స్, 15 మంది విద్యార్థులకు గ్రీన్ బెల్ట్స్, 5 మంది విద్యార్థులకు బ్లూ బెల్ట్స్, 5 మంది విద్యార్థులు మెరున్ బెల్ట్స్ గెలుచుకున్నారని అభినందించారు. భవిష్యత్ నిర్వహించబోయే మరిన్ని దశలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని నిరూపించి ఉత్తమంగా ఉండాలని సూచించారు. కరాటే చీఫ్ ఇన్స్ట్రక్టర్ వసంత్ కుమార్, ట్రేనర్, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి.

**జమ్మికుంట, డిసెంబర్ 5 (జనంసాక్షి):**
రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారని వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున జమ్మికుంట పార్టీ జోన్ కమిటీ సమావేశం కామ్రేడ్ కొప్పుల శంకర్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై నిత్యం పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు .మీసేవ కేంద్రాల్లో ప్రజల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అన్నియు అమలు చేయాలని కోరారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ నెల రోజులు గడుస్తున్నా రైతుబంధు డబ్బులు రైతులు అకౌంట్లో పడడం లేదని అన్నారు.జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలో అనేక సమస్యలు పేరుకుపోయినప్పటికీ అవి పరిష్కరించకుండా రాజకీయాలు చేస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించాల్సినటువంటి కౌన్సిలర్లు వారం రోజుల నుండి రిసార్ట్స్ లలో తిరుగుతూ క్యాంపు రాజకీయాల్లో ఉన్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం కాదన్నారు .వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని క్యాంపు రాజకీయాలకు తెరదించాలని డిమాండ్ చేశారు. పాలకులు ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చేయాలని అలా కాకుండా వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేసే ప్రజా ప్రతినిధులను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, సభ్యులు బాషీర సంపత్ రావు, చేల్పూర్ రాములు దండిగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కంటిన్యూస్ మైనర్‌ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్..

**గోదావరిఖని, జనవరి 5, (జనంసాక్షి) :**
సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎన్.బలరామ్ అన్ని ఏరియాల జీఎంలు, ఏజంట్లతో కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి,యంత్రాల పనితీరు, లక్ష్యాల సాధనకు చేపట్టవలసిన ప్రణాళికల గూర్చి వీడియో కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కంటిన్యూస్ మైనర్‌ల ద్వారా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాదనకు చేపట్టవలసిన ప్రణాళికలు, కంటిన్యూస్ మైనర్ యంత్రాల పనితీరు, బొగ్గు కటింగ్ సమయంలో చేపట్ట వలసిన రక్షణ చర్యలు తదితర విషయాల గురించి చర్చించారు.భూగర్భ గనులలో కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి కీలకమని వాటిని సాధ్యమైనంత మేర పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.ఆర్జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ జీడీకే.11వ ఇంక్లయిన్ లో ఎప్పటికప్పుడు కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు కటింగ్ పరిశీలిస్తున్నామన్నారు.అన్ని రకాల రక్షణ సూత్రాలను పాటిస్తూ కంటిన్యూస్ మైనర్‌ల ద్వారా బొగ్గు కటింగ్ చేయటం జరుగుతుందని జీఎం తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఏజెంట్ 11వ గ్రూప్ చిలక శ్రీనివాస్, డీజీఎం (ఐఇడి) ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీల అమలు కోసమే ప్రజాపాలన

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బోయిన్‌పల్లి జనవరి 05 (జనంసాక్షి)**
ప్రజల కళ్ళలో సంతోషాన్ని చూడటానికే ఆరు గ్యారంటీలుమేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెం టీలను అమలు చేసి తీరుతాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం గుండన్నపల్లి గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల కళ్ళలో సంతోషాన్ని చూడటానికి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారు.మిగిలిన నాలుగు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తాము.ప్రజలు ప్రజా పాలనను సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు సమర్పించాలి.అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొప్పుల లక్ష్మి ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ , ఎంపీటీసీ అక్కినపల్లి ఉపేందర్ , ఉపసర్పంచ్ బోరు అంజయ్య, జిల్లా జెడ్ పి సీఈవో గౌతం రెడ్డి, ఆర్డీవో పులి మధుసూదన్, తాసిల్దార్ పుష్పలత , ఎంపీడీవో రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి , ప్రధాన కార్యదర్శి యండి బాబు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కెకె మహేందర్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు పరుస్తామన్న ఆరు గ్యారెంటి పథకాలను ఒక్కక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడతామన్నారు. రైతు బంధు, అభయ హస్తం, విద్యుత్ మాఫీ, సబ్సిడి గ్యాస్ తప్పకుండా మాట ఇచ్చిన ప్రకారంగా వంద రోజులలోనే అమలుపరుస్తామన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కెటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేస్తూ 420 అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ 420గా మారిందని అందుకే ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, లింగం గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ సొసైటి వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూడిది రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ రాజునాయక్, నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, వడ్నాల దేవయ్య, వంగ మల్లారెడ్డి, చెరుకు ఎల్లయ్య, కృష్ణమూర్తి, సుధాకర్‌లు పాల్గొన్నారు.



# ఆట

## తొలి ఆసియా కెప్టెన్‌గా రోహిత్ అరుదైన రికార్డు!

రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా కేప్‌టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సిరీస్‌ను 1-1తో రోహిత్ సేన సమం చేసింది. ఇప్పటివరకు దక్షిణాఫ్రికా గడ్డపై భారత జట్టు టెస్టు సిరీస్ గెలవలేదు. అయితే దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్‌ను డ్రా చేసుకోవడం మాత్రం ఇది రెండోసారి. 2011లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ టెస్టు సిరీస్‌ను డ్రా చేసుకుంది. ఇప్పుడు ఆ ఘనత సాధించడం ద్వారా ధోనీ రికార్డును రోహిత్ శర్మ సమం చేశాడు. దక్షిణాఫ్రికాలో ఇప్పటివరకు ఏడుగురు భారత సారథుల నేతృత్వంలో టీమిండియా టెస్టు సిరీస్‌లు ఆడింది. ఇందులో ఇద్దరు కెప్టెన్లు మాత్రమే సిరీస్‌ను డ్రా చేశారు. మిగతా ఐదుగురు కెప్టెన్లు మాత్రం సిరీస్ ఓటమిని ఎదుర్కొన్నారు. ఇక కేప్‌టౌన్ మైదానంలో ఇరు జట్ల మధ్య మొత్తం 6 టెస్టు మ్యాచ్‌లు జరగ్గా.. అందులో 4 మ్యాచ్‌ల్లో భారత్ ఓడిపోయింది. మరో 2 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని 7వ మ్యాచ్‌లో భారత్ తొలి టెస్టు విజయం సాధించింది. అంతేకాదు ఈ ఘనత ఏ ఆసియా కెప్టెన్‌కు సాధ్యం కాలేదు. భారత్ ఇప్పటివరకు దక్షిణాఫ్రికా గడ్డపై 5 టెస్టులు మాత్రమే గెలుచుకుంది. జోహన్నెస్‌బర్గ్‌లో రెండు గెలవగా.. డర్బన్, సెంచూరియన్, కేప్‌టౌన్‌లో ఒక్కో మ్యాచ్ గెలిచింది. దక్షిణాఫ్రికాలో భారత్ మొత్తం 25 టెస్టులు ఆడగా.. ఐదు టెస్టుల్లో మాత్రమే విజయం సాధించింది. భారత్ 13 టెస్టుల్లో ఓటమి పాలవ్వగా.. ఏడింటిని డ్రా చేసుకుంది.

# టెస్టుల్లో టీమిండియా నం.1

దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌ను డ్రా చేసుకున్న భారత క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో మొదటి స్థానానికి చేరుకుంది. ఇక్కడి నుంచి భారత జట్టు మిషన్ 2025 ఊపందుకుంది. తొలి మ్యాచ్‌లో ఓటమిని చవిచూసిన టీమిండియా రెండో టెస్టులో పుంజుకుని 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జూన్ 2023లో ఫైనల్ తర్వాత, ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం ప్రారంభమైంది. 2023-25 ??సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలో పర్యటించింది. రెండు



దేశాల్లోనూ భారత్ 2-2 టెస్టులు ఆడింది. వెస్టిండీస్‌లో భారత్‌కు ఒక విజయం, ఒక మ్యాచ్ డ్రా అయింది. అదే సమయంలో, దక్షిణాఫ్రికాలో జట్టు 1 విజయం, 1 ఓటమిని పొందింది. ప్రతి జట్టు కనీసం 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. కానీ, ప్రతి జట్టు సిరీస్‌లోని మ్యాచ్‌ల సంఖ్య స్థిరంగా ఉండదు. కొన్ని సిరీస్‌లలో 2 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఉంటే, కొన్ని సిరీస్‌లలో 5 టెస్టు మ్యాచ్‌లు ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో, మొత్తం పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్‌ను రూపొందించినట్లయితే, ఎక్కువ టెస్ట్ మ్యాచ్‌లు ఆడే జట్లకు మరింత ప్రయోజనం చేకూరేది. ఈ పరిస్థితిని నివారించడానికి, %×జజ% ర్యాంకింగ్ కోసం శాతం పాయింట్లకు ప్రాముఖ్యతనిస్తుంది. ఈ విధంగా ర్యాంక్ నిర్ణయించనున్నారు.మూడేళ్ల తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ జట్టు భారత్‌కు రానుంది. ఈసారి సిరీస్‌లో 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి టెస్టు జనవరి 25 నుంచి 29 వరకు, రెండో టెస్టు ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు, మూడో టెస్టు ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు, నాలుగో టెస్టు ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు, ఐదో టెస్టు మార్చి 7 నుంచి 11 వరకు జరుగుతాయి. ఇంగ్లండ్‌పై డబ్ల్యూటీసీ పరంగా భారత్‌కు సవాల్ ఎదురవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఈ మ్యాచ్‌లు పోటాపోటీగా ఉంటాయి. భారత్-ఇంగ్లండ్ మధ్య చివరి టెస్టు సిరీస్ ఆగస్టు 2021లో ఇంగ్లాండ్‌లో జరిగింది. ఐదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. భారతదేశంలో ఇరుజట్ల మధ్య చివరి సిరీస్ ఫిబ్రవరి 2021లో జరిగింది. ఈ 4-టెస్టుల సిరీస్‌ను భారత్ 3-1తో గెలుచుకుంది. నవంబర్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ సిరీస్‌ను గెలవడం జట్టుకు ముఖ్యమైనది. ఎందుకంటే ఇది 5 టెస్టుల సిరీస్. ఆస్ట్రేలియాను స్వదేశంలో ఢీకొట్టేందుకు భారత్ వెళ్లనుంది. సేనా (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో గత 10 ఏళ్లలో భారత్‌పై టెస్టు సిరీస్‌ని గెలవలేకపోయిన ఏకైక జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. 2014లో సొంతగడ్డపైనే జట్టు చివరి విజయం సాధించింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు సిరీస్‌లలో భారత్ 2-1 తేడాతో విజయం సాధించింది. ఇందులో 2 భారత్‌లో ఉండగా, 2 మాత్రమే ఆస్ట్రేలియాలో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో, పరంగా 5 టెస్టుల సిరీస్ భారత దేశంతో పాటు ఆస్ట్రేలియాకు సవాలుగా ఉంటుంది.భారత జట్టు సీజన్‌లు (2019-2021), (2021-23) రెండింటిలోనూ ఫైనల్స్ ఆడింది. తొలి సీజన్‌లో అంటే 2019-21 సీజన్‌లో భారత్ టాప్‌లో నిలిచింది. కాగా, 2021-23 సీజన్‌లో భారత్ రెండో స్థానంలో ఉంది. తొలుత భారత్ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌తో తలపడగా, రెండో సీజన్‌లో ఆస్ట్రేలియాతో తలపడింది. రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓడిపోయింది. భారత జట్టు 17 నుంచి 18 మ్యాచ్‌లు ఆడుతుంది. తొలి సీజన్‌లో భారత్ 17 మ్యాచ్‌లు ఆడగా అందులో 12 గెలిచి, 4 ఓడిపోయి, ఒకటి డ్రా చేసుకుంది. అదే సమయంలో, రెండవ సీజన్‌లో, 18 మ్యాచ్‌లలో, జట్టు 10 గెలిచింది. 5 ఓడిపోయింది. అయితే 3 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి.



## స్నేహితుడే మోసం చేశాడు

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉండవచ్చు కానీ ఆయన ఎప్పుడూ వార్తల్లోనే ఉంటారు. ఆయనకున్న క్రేజ్ అలాంటిది. ఇప్పుడు ధోనీని స్నేహితుడే మోసం చేసినట్లు తెలిసింది. ఆర్కా స్పోర్ట్స్ అండ్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన మిహిర్ దివాకర్, సౌమ్య విశ్వాస్‌లపై క్రికెట్ లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీ రాంచీ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. ప్రపంచ స్థాయిలో క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు దివాకర్ 2017లో ఎంఎస్‌డీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం అయితే అగ్రిమెంట్‌లో పేర్కొన్న నిబంధనలను పాటించడంలో దివాకర్ విఫలమయ్యారు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం, ఆర్కా స్పోర్ట్స్ ఫ్రాంచైజీ రుసుము, షేర్ లాభాలను చెల్లించవలసి ఉంది. కానీ, మిహిర్ దివాకర్, సౌమ్య బిస్వాస్ ఆ షరతును నెరవేర్చలేకపోయారు. దాంతో ఎట్టకేలకు ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ధోని అనేక లీగల్ నోటీసులు పంపినప్పటికీ, ఒప్పందంలో పేర్కొన్న నిబంధనలు, షరతులు విస్మరించబడ్డాయి, దీనితో ధోనీ ఆగస్టు 15, 2021న సంస్థకు ఇచ్చిన అధికార లేఖను రద్దు చేశాడు. ధోనీ అనేక సార్లు లీగల్ నోటీసులు పంపాడు. కానీ ఫలితం లేకుండా పోయింది. ఆర్కా స్పోర్ట్స్ మోసం చేసిందని, దీంతో రూ.15 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని కోర్టులో ధోనీ తరపున వాదించిన దయానంద్ సింగ్ తెలిపాడు. ఆర్కా స్పోర్ట్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకున్న తర్వాత మిహిర్ దివాకర్ తనను బెదిరించాడని, దుర్భాషలాడాడని ఆరోపిస్తూ ధోనీ స్నేహితుడు చిట్టుగా ప్రసిద్ధి చెందిన సిమంత్ లోహానీ కూడా ఫిర్యాదు చేశాడు. ఎంఎస్ ధోని ఇటీవలే తన నూతన సంవత్సరాన్ని దుబాయ్‌లో గడిపిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. ధోనీ తన కుటుంబం, స్నేహితులతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తున్నట్లు కనిపించాడు. ఈ పర్యటనలో ధోనీతో పాటు భారత వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ కూడా కనిపించాడు. ధోనీ తన స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌లో క్రిస్మస్ జరుపుకున్నాడు. మొదటిసారిగా డిసెంబర్ 19న యూఏఈలో జరిగిన ఐపీఎల్ 2024 మినీ వేలం కోసం దుబాయ్ చేరుకున్న తర్వాత రిషబ్ పంత్ ఎంఎస్ ధోనిని కలిశాడు. డిసెంబరు 2022లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిషబ్ పంత్.. ఐపీఎల్ వేలం సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో ఒప్పందం కుర్చున్నాడు.ఎంఎస్ ధోనీ, రిషబ్ పంత్ ఇద్దరూ ఐపీఎల్ 2024 సమయంలో పోటీలోకి దిగనున్నారు.



## క్యాప్‌తో బంతిని ఆపి మరోసారి వార్తల్లో

పాకిస్తాన్ యువ ఓపెనర్ సయీమ్ ఆయుబ్ పేరు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశం అయింది. ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేసి ఇప్పటికే నెట్టింట హాట్‌టాపిక్ అయిన ఆయుబ్.. ఈసారి క్యాప్‌తో బంతిని ఆపి మరోసారి వార్తల్లో నిలిచాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న చివరి టెస్టులో ఆయుబ్ బంతిని ఆపే క్రమంలో జారిపడి.. క్యాప్‌తో బంతిని ఆపాడు. అయినా క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) 5 పరుగుల పెనాల్టీ ఆసీస్ జట్టుకు ఇవ్వలేదు. ఇందుకు కారణంను సీఏ సోషల్ మీడియాలో వెల్లడించింది. మూడో రోజు ఆటలో భాగంగా స్టీవ్ స్మిత్ బాదిన బంతిని బౌండరీకి వెళ్లకుండా ఆపే క్రమంలో సయీమ్ ఆయుబ్ జారిపడ్డాడు. ఆయుబ్ కిందపడిన సమయంలో క్యాప్ మైదానంలో పడగా.. బాల్ అందులోకి వెళ్ళింది. దాంతో బంతి బౌండరీ వెళ్లలేదు. అయితే క్రికెట్ ఆస్ట్రేలియా 5 పెనాల్టీ పరుగులు ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆస్ట్రేలియాకు పెనాల్టీ రూపంలో 5 పరుగులు రావాల్సిందని చాలా మంది సోషల్ మీడియాలో అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై స్పందించిన క్రికెట్ ఆస్ట్రేలియా స్పందించింది. 'పెనాల్టీ పరుగుల గురించి అడిగిన వారి కోసం ఈ సమాధానం. క్యాప్ కారణంగా బంతి బౌండరీ వెళ్లకుండా ఆగిపోయింది. ఇది ప్రమాదవశాత్తు (యాక్సిడెంటల్‌గా) జరిగిన పరిణామం. అంతేకాని ఫీల్డర్ ఉద్దేశపూర్వకంగా చేయలేదు. హెల్మెట్‌ల మాదిరి క్యాప్‌ను ఉద్దేశపూర్వకంగా మైదానంలో వదిలిపెట్టలేదు. అందుకే బ్యాటింగ్ జట్టుకు పెనాల్డీ పరుగులు ఇవ్వలేదు' అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. ఆస్ట్రేలియా మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ సీఏతో ఏకీభవించాడు.

# జనంసాక్షి సినిమా

## యద్దనపూడి కీర్తికిరీటాలకు కాపీ అంటూ ప్రచారం

# మరో వివాదంలో గుంటూరు కారం

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' వివాదంలో పడింది. నిన్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని యూ/ఏ సర్టిఫికెట్ కూడా తెచ్చుకుంది. అయితే ఆ తరువాత బయటకి కథ లీక్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే ఈ సినిమా యద్దనపూడి సులోచనారాణి నవల 'కీర్తి కిరీటాలు' ఆధారంగా నిర్మించిందని ఒక వార్త వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ సినిమా ఆ నవల ఆధారంగా తీసింది అయితే, మరి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆ నవలా రచయిత అయిన యద్దనపూడికి క్రెడిట్ ఇస్తారా అని కూడా వార్త నడుస్తోంది. ఎందుకో ఈ 'గుంటూరు కారం' మొదటినుండీ వివాదాల్లోనే వుంది. సినిమా అనుకున్న విధంగా మొదలవకపోవటం, మధ్యలో షూటింగ్ డిలే అవటం, ఆ తరువాత పాటల వివాదం, ఇప్పుడు మళ్ళీ 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీశారన్న ఈ వివాదం. ఇంతకు ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ 'అ.. ఆ... ' అన్న సినిమా కూడా తీశారు. అందులో నితిన్, సమంత జంటగా నటించారు. ఆ సినిమా కూడా యద్దనపూడి సులోచనారాణి నవల 'మీనా' ఆధారంగా తీసిన సినిమా. అదే నవలని కొన్ని దశాబ్దాల కిందట విజయనిర్మల దర్శకత్వంలో, కృష్ణ, విజయనిర్మల జంటగా 'మీనా' పేరుతో సినిమాగా కూడా వచ్చింది. అయితే త్రివిక్రమ్ 'అ.. ఆ... ' సినిమాగా అదే నవలని తీసినప్పుడు యద్దనపూడికి క్రెడిట్ ఇవ్వలేదు. అందరూ విమర్శించాక విడుదలైన కొన్ని రోజుల తరువాత ఆమె పేరు పెట్టి ఆమెకి క్రెడిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు 'గుంటూరు కారం' నిజంగానే యద్దనపూడి 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీసిన సినిమా అయితే ఆమెకి క్రెడిట్ ఇస్తారా? ఆ నవల, 'గుంటూరు కారం' కథ ఒకటేనా కాదా అన్నది సినిమా విడుదలైన తరువాత కానీ తెలియదు. కానీ ఒక్కటి మాత్రం ఇక్కడ చెప్పుకోవాలి. త్రివిక్రమ్ నిజంగానే 'కీర్తి కిరీటాలు' నవల 'గుంటూరు కారం' సినిమాగా మలిస్తే మాత్రం, మహేష్ బాబుకి పెద్ద విజయం వచ్చినట్టే. ఎందుకంటే ఆ నవల చాలా బాగుంటుంది, అవార్డు కూడా వచ్చింది ఆ నవలకి, అందులో తల్లి సెంటిమెంట్ తో పాటు చాలా భావోద్వేగాలు ఉంటాయి. అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించిన నవల అది. ఇంకో ఆసక్తికరం అంశం ఏంటంటే నవల రచయిత యద్దనపూడి సులోచనారాణి ఇప్పుడు లేరు, ఆమె ఐదు సంవత్సరాల క్రితమే కన్నుమూశారు.



## సంక్రాంతి బరి నుంచి ఈగిల్ ఔట్




పోటీపడడం ఇష్టం లేక తప్పుకున్న నిర్మాతలు తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతి సినిమాల విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొని ఉంది. తెలుగు, తమిళం కలిపి దాదాపు 10 సినిమాలు ఈ సంక్రాంతి పండుగ రోజున విడుదలకు సిద్ధమవడంతో నిర్మాతలతో పాటు ప్రేక్షకుల్లో సైతం ఏం జరుగబోతున్నదనే ఆసక్తి ఏర్పడింది. సినిమాలు ఎవరైనా వాయిదా వేసుకుంటారా అని ప్రతి ఒక్కరూ వేయి కళ్లతో ఎదురు చేశారు. ఈ క్రమంలో ముందుగా దిల్ రాజు ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను వాయిదా వేసుకోగా తాజాగా ఈ రోజు రవితేజ నటించిన ఈగల్ సినిమాను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు.ఇందులో ఎవరో ఒకరు తమ సినిమాను వాయిదా వేసుకోవాలని, లేదంటే అన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం అవుతుందని, ఆ తరువాత ఎవరినీ నిందించ వద్దనీ చెప్పగా ఎవరికీ వారు తాము వెనక్కి అందరమూ సంక్రాంతి తేదీకే ఫిక్స్ అయ్యామని ఆ రోజే విడుదల చేస్తామని భీష్మించుకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ పోటీ నుంచి రవితేజ తప్పుకుంటున్నట్టుగా తెలిసింది. దీంతో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల విషయంలో కాస్త క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం దిల్ రాజు, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సంక్రాంతికి రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నిర్మాతలతో మీటింగ్ పెట్టామని, 2023 సంక్రాంతికి మూడు సినిమాలకే ఇబ్బంది అయిందని, ఇప్పుడు 5 సినిమాలు పోటీలో ఉండడంతో నిర్మాతలందరం చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఒక సినిమా వెనక్కి తగ్గితే ఏదో జరిగినట్టు కాదని అన్నారు. 15 రోజుల క్రితం నిర్మాతలతో మీటింగ్ పెట్టి గ్రౌండ్ రియాలిటీ చెప్పామని, ఈ రోజు మరోసారి రిలీజ్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించుకునేందుకు తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు కలిసి చర్చించామని ఈగల్ సినిమాను పోస్ట్ పోన్ చేసేందుకు హీరో రవితేజ నిర్మాతలు ఒప్పుకున్నారన్నారు.




## లవ్,మౌళిగా వస్తున్న నవదీప్

టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి' గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించ బోతున్నారు. విభిన్న మైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్‌ని మాస్ మహారాజా రవితేజ ట్విట్టర్ ద్వారా విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. సరికొత్త చిత్రంతో రాబోతున్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ పాటల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్రాంతి బరిలో హనుమాన్

## థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్‌తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్‌ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్‌లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతట అవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుం దని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.



జనంసాక్షి www.janamsakshi.org
శనివారం
06 జనవరి 2024

# అక్రమానికి అంతే లేదు..

- తవ్విన కొద్దీ బయటకొస్తున్న ఎమ్మార్వో శైలజా లీలలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్, (కూరాకుల గోపి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా నాడు వరంగల్ తాలూకా లో ఉండేది. 1960 తరువాత వరంగల్ నుంచి విడిపోయి ఖమ్మం జిల్లా గా ఆవిర్భవించింది. నాటి నుండి జిల్లాలో ఏ ఎమ్మార్వో చేయలేని అవినీతి ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో కు పని చేసిన మేదరమెట్ల శైలజ చేసింది. అధికార పార్టీకి అంటకాగుతూ వారికి సేవ చేయడమే లక్ష్యంగా తహసిల్దార్ వృత్తికి కళంకం తెచ్చే విధంగా వ్యవహరించింది..నాటి అధికార పార్టీ నాయకులు ఆదేశిస్తే సాదరంగా వారిని ఆహ్వానించి అడిగిన పని చేసి పెట్టేది. ఎలాంటి విచారణ చేయకుండానే ఏ పని కావాలన్నా క్షణాల్లో చేసేది. ప్రతిపక్ష పార్టీల నాయకులు వెళితే కనీసం పట్టించుకునే అవకాశం కూడా ఇవ్వలేదు.



### ఏడు దశాబ్దాల్లో జరగని అవినీతి గత ఐదేళ్లలో..

స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాల కాలం గడిచిపోయింది. నాటినుండి ఇంతవరకు ఎవరు ఇంత అవినీతికి పాల్పడ్డ దాఖలాలు లేవు. వందల కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని తన సొంత ఆస్తి అన్నట్లు నాటి అధికార పార్టీ నాయకులకు అప్పనంగా రాసి ఇచ్చేసింది. జీవో నెంబర్ 58, 59 లో దరఖాస్తు చేసుకుంటే చాలు ఎలాంటి విచారణ చేయకుండానే గుడ్డిగా సంతకాలు పెట్టి క్రమబద్ధీకరించింది. సామాన్యులు దరఖాస్తు చేసుకుంటే మాత్రం ఒకటికి పది సార్లు అక్కడకు వెళ్లి విచారణ చేసింది. బీఆర్ఎస్ ముఖ్య నేత ఒత్తిడితో ఎలాంటి విచారణ లేకుండానే కార్పొరేటర్లు, వారి అనుచరుల దరఖాస్తులను ఏకపక్షంగా ఆమోదించి ప్రభుత్వ ఆస్తులను ధారదత్తం చేసింది. వీరితోపాటు ముఖ్య నేత, నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో అంట కాగిన సుమారు 11మంది విలేకరులకు కూడా భూమిని క్రమబద్ధీకరించినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. వీటి విలువ వందల కోట్లలో ఉంటాయనేది ఒక ప్రచారం. తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు వ్యక్తులకు చేసిన తహసిల్దార్ శైలజ పై విచారణ పూర్తిస్థాయిలో జరిపి, భవిష్యత్తులో మరే ఉద్యోగి ఇలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా ఉద్యోగం నుంచి తొలగించాలని ఖమ్మం ప్రజలు కోరుతున్నారు.

### సర్టిఫికెట్ కావాలంటే కాళ్లరిగేలా తిరగాల్సిందే..




ఖమ్మం అర్బన్ తహసిల్దార్ గా శైలజా ఉన్న సమయంలో సామాన్యులకు ఎంతో అవసరమైన కుల, ఆదాయ, కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు కావాలంటే వారు కార్యాలయం చుట్టూ తమ కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేది. ఆమెను కలిసి తమ బాధ చెప్పుకుందామని వెళితే ఎప్పుడూ కార్యాలయంలో ఉండేది కాదు. ఆమె ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు వెళుతుందో తెలియక ఎంతోమంది మానసిక వేదనను అనుభవించారు. ధరణి పోర్టల్ లో భూముల రిజిస్ట్రేషన్ కు సంబంధించి స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ తనకు అందాల్సిన మామూళ్ళు అందే వరకు మీటింగులు ఉన్నాయంటూ కాలయాపన చేసేది. ఇదేమని ప్రశ్నించే ధైర్యం సామాన్య ప్రజలకు ఉండేది కాదు. తనకున్న రాజకీయ పలుకుబడితో పై స్థాయి అధికారులను సైతం లెక్కచేసేది కాదని అప్పట్లో ప్రచారం జరిగింది. కార్యాలయం పని వేళలు ముగిసిన అనంతరం రాత్రివేళ మాత్రం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు పనులు చకచక జరిగిపోయేవి. కొంతమంది సిబ్బంది రాత్రివేళ ఉండాలంటే ఇబ్బంది పడినప్పటికీ వారిపై ఒత్తిడి చేసి ఆ సమయంలోనే పనులు చేయించేది. సామాన్యుల సర్టిఫికెట్లకు మాత్రం మోక్షం ఇవ్వడానికి సమయం దొరికేది కాదు. ఎమ్మార్వో అవినీతిపై వస్తున్న కథనాలతో సామాన్యులు నాడు జరిగిన అవమానాలను, కాలయాపనను తలుచుకొని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య

**వరంగల్ బ్యూరో, జనవరి 05 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం కాకతీయ యూనివర్సిటీలో హాస్టల్స్ లో పాలు పెరుగు కాంట్రాక్టును 2020 -, 2021 -22, 2022 -23 సంవత్సరాలకు గాను పెండెం రాజేందర్ అనే వ్యక్తి టెండర్ ద్వారా కాంట్రాక్టు తీసుకున్నారు. ఈ క్రమంలో రాజేందర్ కు సంబంధించిన బిల్లులు చెల్లించడంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య 50 వేల రూపాయల లంచం అడగడంతో పాటు నిరంతరం ఒత్తిడి చేయడంతో రాజేందర్ ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగింది. ఈ క్రమంలో కిష్టయ్యకు రాజేందర్ శుక్రవారం ఉదయం 50 వేల రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. కేసు నమోదు చేసుకొని కృష్ణయను కోర్టుకు తరలించి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు.



## కాశీబుగ్గ వాసులు ఇద్దరికీ డాక్టరేట్ ప్రదానం



**వరంగల్ ఈస్ట్, జనవరి 05 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గుడ్ల పరందామ, వెలిగేటి రాజు కుమార్ ఇద్దరికీ జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. రసాయన శాస్త్ర విభాగంలో అనేక పరిశోధనల అనంతరం పీ. హెచ్. డీ డాక్టరేట్ పట్టాలు ప్రధానం చేసారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సత్యనారాయణ పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు.వారికీ జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ శ్రీధర పానికర్ సోమనాథ్, వి సి కట్టా నర్సింహా రెడ్డి డాక్టరేట్ లు ప్రధానం చేశారు. దీనికిగాను వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాశిబుగ్గ జి బి ఎఫ్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గం,అధ్యాపకులు, అభినందించారు.

## కోర్టు స్టేతో నిలిచిన అవిశ్వాసం



- ఆర్డీవోను అడ్డుకున్న కౌన్సిలర్లు
- మున్సిపల్ ఆవరణలో ఉద్రిక్తత

**ఖానాపూర్, జనవరి 05 (జనంసాక్షి) :** మున్సిపల్ పాలకవర్గం చైర్మన్, వైస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాసం శుక్రవారం నిర్వహించవలసి ఉండగా కోర్టు స్టే తో నిలిచిపోయింది. ఉదయం 11 గంటలకు నిర్వహించవలసిన అవిశ్వాసం కొనసాగించేందుకు ఆర్డీవో రత్న కళ్యాణి ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. కోర్టు స్టే విధించడంతో అవిశ్వాస పరీక్ష వాయిదా పడ్డట్లు ప్రత్యేక అధికారిని రత్న కళ్యాణి ప్రకటించారు. ప్రకటించి ఆఫీసు కార్యాలయం నుండి బయటకు రాగానే అసమ్మతి కౌన్సిలర్లు ఒక్కసారిగా ఆర్డీవో వాహనాన్ని అడ్డుకోవడంతో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎందుకు స్టే విధించారు తప్పు ఎవరిది అంటూ ఆర్డీవోను కౌన్సిలర్లు నిలదీశారు. ఏది ప్రశ్నించాలనుకున్నా కోర్టు ఉత్తర్వులే వాయిదాకు కారణమని మీరు ఏమైనా ఉంటే కోర్టులో సంప్రదించాలని ఆమె సున్నితంగా సమాధానం ఇచ్చి అక్కడి నుండి వెళ్లిపోయారు. అసమ్మతి కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్ లను పదవి స్థితులను చేస్తామని మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని బట్టబయలు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కోర్టు ఉత్తర్వులను గౌరవిస్తామని న్యాయం కోసం కోర్టులోనే సంప్రదిస్తామని పేర్కొన్నారు. కాగా బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ లపై ఆ పార్టీకి చెందిన సభ్యులే అవిశ్వాసం ప్రకటించడం ఖానాపూర్ లో చర్చనీయాంశమైంది.

## అనిల్ కపూర్ చేతులమీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు



**చెన్నూర్, జనవరి, 05 (జనం సాక్షి) :** పట్టణానికి చెందిన కృష్ణమోహన్ వైద్య వృత్తిలో సేవలను గుర్తించి ఉత్తమ డాక్టర్ గా అనిల్ కపూర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. చెన్నూరు పట్టణానికి చెందిన కృష్ణమోహన్ చిన్నతనం నుండి ఎంతో ఇష్టపడి కష్టపడి ఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొని ఎటువంటి సౌకర్యాలు లేని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇంటింటాయ్ వాటింతై అన్న చందంగా ఎదిగి ఉత్తమ డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని చేరుకొని నేడు ప్రజాసేవలో ముందుండి 20 23 సంవత్సరానికి గాను టైమ్స్ గ్రూప్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. నేటి సమాజంలో వైద్య వృత్తిలో చనిపోయిన వ్యక్తులకు ట్రీట్మెంట్ చేస్తూ లక్షల సంపాదిస్తున్న ఎంతోమంది డాక్టర్లకు విరుద్ధంగా సేవలందిస్తూ గత రెండు సంవత్సరాలుగా అవార్డును అందుకోవడం విశేషం, ఈ అవార్డు చెన్నూర్ పట్టణానికి చెందిన కృష్ణ మోహన్ పట్టణ పేరును ఒక స్థానంలో నిలపడానికి వన్నెతెచ్చిన వ్యక్తిగా పట్టణ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అవార్డు గ్రహీత కృష్ణమోహన్ కు అతని బాల్యమిత్రులు, పట్టణ ప్రముఖులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## బాలానగర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి



- ఐదుగురు మృతి , మెరుగైన వైద్యం కోసం ఒకరిని హైదరాబాద్ తరలింపు
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి) :** శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు మహబూబ్ నగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించిన అనంతరం మృతి చెందారు.ఒకరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించగా , మరొకరు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలానగర్ రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఈ ప్రమాదంలో మొత్తం 7 గురు ఆటోలో బాలనగర్ నుండి జడ్చర్ల వైపు వస్తుండగా, డీసీఎం ఆటోను ఢీకొట్టగా అక్కడికక్కడే 3 మరణించినట్లు, మరో ఇద్దరు ఆసుపత్రికి తరలించిన అనంతరం చనిపోయినట్లు తెలిసింది. మహబూబ్ నగర్ ఆర్డీఓ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ , 108 అంబులెన్స్ జిల్లా ఇంచార్జ్ కె.రవి ,తదితరులు ఉన్నారు

## సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు

- 626 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
- ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం
- సంక్రాంతి ఏర్పాట్లపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సమీక్ష



**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 4,484 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 626 సర్వీస్ లకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. ఈ నెల 7 వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. సంక్రాంతికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు, మహాలక్ష్మి పథకం అమలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హైదరాబాద్ బస్ భవన్ లో శుక్రవారం ఉన్నతాధికారులు, ఆర్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ.. మహా లక్ష్మి స్కీం అమలు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పందల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద ఇద్దరూ డీవీఎం ర్యాంక్ అధికారులను ఇంచార్జ్ లుగా నియమించామని, రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను వారు అందుబాటులో ఉంచుతారని వివరించారు. ఈ సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడుపుతోందని, ఏపీకి షెడ్యూల్ సర్వీసులు యథావిధిగా నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి పండుగకు బస్సు చార్జీల్లో ఎలాంటి పెంపు ఉండదని, గతంలో మాదిరిగానే సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సు సర్వీస్‌లను నడుపుతున్నట్లు తెలిపారు. సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకొని ప్రయాణించాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం(ఆపరేషన్స్) జీవన్ ప్రసాద్, సీఎంఈ రఘునాథ్‌రావు, సీపీఎం ఉషాదేవి, సీటీఎం (కమర్షియల్) సుదర్శన్, సీఈఐటీ రాజశేఖర్, ఆర్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజులు కాలేదు.. అప్పడే అవాకులు చవాకులా?

- పదవీ వ్యామోహంలో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు
- మేడ్చల్ జిల్లాలో భూ కబ్జాల బాగోతం బట్టబయలు చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ తీరు దొంగే దొంగదొంగని అన్నట్టుగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టి నెల రోజులు కూడా పూర్తి కాలేదని, అప్పుడే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని అవాకులు, చవాకులు పేలడం సిగ్గుచేటుగా ఉందని తప్పుబట్టారు. శుక్రవారం బోడుప్పల్ ల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణను దోచుకుని దాచుకున్నది మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులేనని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తొమ్మిదన్నర ఏళ్లలో తెలంగాణ ప్రజలకు అమలుగాని హామీలను, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచిందని, అందుకే ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారని చెప్పారు. ప్రజలు బీఆర్ఎస్ ను తిరస్కరించినా పదవి వ్యామోహంతో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల ఆగ్రహానికి గురికాక ముందే బీఆర్ఎస్ నాయకులు తమపద్ధతిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి మల్లారెడ్డితో సహా కొందరు బీఆర్ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలను వెలికి తీసేందుకు తగిన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు సీలింగ్ ల్యాండ్ ను కబ్జా చేసిన ఘన చరిత్ర మాజీ మంత్రితో సహా పలువురి బీఆర్ఎస్ నాయకులకు ఉందని, వారి బండారన్ని త్వరలో బయటపెట్టి, జైలు కూడు తినేలా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముసుగులో చేసిన అక్రమాలను కక్కించి, వారిని ప్రజల్లో ఎండగడతామన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105